ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
29.10.2025
సంపుటి : 22
సంచిక : 37
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupati, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తిరుమలలో మంచు దుప్పటి

### ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు



**తిరుమల, (నినాదం):** మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. 2వ పేజీలో..

## నష్టాన్ని తగ్గించడమే.... ప్రభుత్వ లక్ష్యం




## మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలి

మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబా టులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

- ప్రజలకు సహాయ సహకారాలు అందించాలి
- లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే
- కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం
- మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

2

**అమరావతి, (నినాదం):** రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా

## పత్తిరైతులకు శుభవార్త

- నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు
- పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు




**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ. 8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. 2వ పేజీలో..

## మావోయిస్టులకు భారీ దెబ్బ

- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి



## దూసుకువస్తున్న మొంథా తుఫాన్

- కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు
- గంటకు 90 నుంచి వంద కి.మీ వేగంతో ప్రచండగాలులు

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270 కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. 2వ పేజీలో..

## తుపాన్ ప్రభావంపై మంత్రి లోకేశ్ ఆరా

- ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి వివరాలు సేకరణ
- అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అండగా ఉండాలని సూచన



రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మొంథా తుపాను తీవ్రతపై మంత్రి నారా లోకేష్ ఆరా తీశారు. వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను వాకబు చేశారు. ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో మంత్రి మాట్లాడారు. అలాగే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పామర్రు 2వ పేజీలో..

## తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

- అప్రమత్తం అయిన జిల్లా అధికార యంత్రాంగం
- వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం
- అవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు హెచ్చరిక

మొంథా తుపాను ప్రభావంతో ఏపీవ్యాప్తంగా తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతల ప్రజలను పునరావాస

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

- 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



2

**హైదరాబాద్, (నినాదం):** తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడి హట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు.

## సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

- టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం
- ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు
- ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే
- సినీకార్మిక సంఘం సన్మాన సభలో సిఎం రేవంత్ రెడ్డి

2వ పేజీలో..



## ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

- కంపెనీలకు రూ.37,952 కోట్ల చెల్లింపులు
- కేంద్ర కేబినేట్ నిర్ణయంపై కిషన్ రెడ్డి వివరణ

**న్యూఢిల్లీ, (నినాదం) :** ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కారక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై 2వ పేజీలో..



## హరీష్ రావుకు పితృవియోగం

- తండ్రి సత్యానారాయణ కన్నుమూత
- బావకు నివాళి అర్పించి..అక్కను ఓదార్చిన కెసిఆర్
- కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పోన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్

**హైదరాబాద్, (నినాదం):** సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. 2వ పేజీలో..



## బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

- అధికారంలోకి రాగానే అమలు
- బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర విడుదల
- మహాఘట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి

2




**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు 2వ పేజీలో..

# బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటల న్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే నేతల ప్రసంగా లు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకు వెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్య మంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చేశామని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చన్నారు. తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదల చుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకు వస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్ బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖష్ సహానీ మాట్లాడుతూ, నవీన బీహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజ లకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవే రుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బం ధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### తుమ్మిడిహట్టి నుంచి

## సుందిళ్ల వరకు నీటి తరలింపు

అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారు లకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబం ధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయా లని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడా లని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తి స్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

### హరీష్ రావుకు

## పితృవియోగం

హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్ రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రము ఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళ వారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగు చ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీ శ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణెళిశ్ గుప్తా, మెతుకు ఆనం ద్, హరీశ్ రావును పరామర్శిం చారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విచారం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిన ప్రార్థించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు.

## తిరుమలలో మంచు దుప్పటి

సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు. పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదని ప్రకటనలు చేశారు.

# నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం

ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థ వంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థ వంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**దూసుకువస్తున్న మొంథా తుఫాన్...**

క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతి భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు. తీవ్ర తుపానుగా రూపాంతరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైకలలో అనౌన్స్ చేస్తున్నారు.

**తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు....**

శిబిరాలకు తరలించారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలు మండలాల్లో ఈదురు గాలులు వీస్తున్నాయి. సాయంత్రం నుంచి గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మహేశ్ కుమార్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో కెరటాల ఉధృతి మరింత పెరిగింది. ఈ ప్రభావంతో ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు ధ్వంసమైంది. తుపాను ప్రభావంతో విశాఖ జిల్లాలో రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. పలు చోట్ల చెట్లు నేలకూలాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి మండలం పారాది వద్ద వేగావతి నదిపై కాజ్‌వేపై నుంచి నీరు ప్రవహిస్తోంది. ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారిపై నీటమునిగిన సర్వీసు రోడ్డు బొబ్బిలి మండలం పారాది వద్ద వేగావతి నదిపై కాజ్‌వేపై నుంచి పారుతున్న నీరు విశాఖపట్నంలోని 13వ వార్డులో చెట్టు కూలింది. గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, కాకుమాను, ప్రత్తిపాడు, పెదినందిపాడు, తాడికొండ, తుళ్లూరు, మేడికొండూరు మండలాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 72 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. జీఎంసీ పరిధిలోని మూడు నియోజకవర్గాలను ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు పర్యవేక్షిస్తున్నారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో అధికార, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. నిజాంపట్నం హార్బర్‌లో ఐదో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లద్దని అధికారులు హెచ్చరించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తు న్నాయి. నరసరావుపేట, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, గురజాల సహా పలు చోట్ల వానలు పడుతున్నాయి. తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా రాత్రి నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. తీరప్రాంత గ్రామాలు, పర్యాటక ప్రాంతాల్లో పోలీసులు పహారా కాస్తున్నారు.నెల్లూరు జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల భారీ, కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు పడుతున్నాయి. కృష్ణపట్నం పోర్టులో ఐదో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. నెల్లూరు తీరంలో అలలు ఎగసి పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. తుపాను కారణంగా విశాఖకు వచ్చే 16 రైళ్లు రద్దయ్యాయి. ఇండిగో, ఎయిరిండియా విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. తుపాను సహాయక చర్యల కోసం తూర్పు నౌకాదళం సన్నద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావం కనిపిస్తోంది. ఇప్పటికే కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ జిల్లాల్లోనూ పలుచోట్ల చిరుజల్లులు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 233 మండలాలు, 1,419 గ్రామాలు, 44 మున్సిపాలిటీలపై తుపాను ప్రభావం ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 2,194 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. 3,465 మంది గర్భిణీలు, బాలింతల సంరక్షణకు అధికారులు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపింది. 19 జిల్లాల పరిధిలోని 54 రెవెన్యూ డివిజన్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. జిల్లాల్లో కమ్యూనికేషన్ కోసం 16 శాటిలైట్ ఫోన్లు, 35 డీఎంఆర్ సెట్లు ఏర్పాటు చేశామని తెలిపింది. 11 ఎన్డీఆర్ఎఫ్ 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు పేర్కొంది.

**తుపాన్ ప్రభావంపై మంత్రి లోకేశ్ ఆరా**

ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో ఫోన్లో మాట్లాడి తుపాను పరిస్థితులపై ఆరా తీశారు. మొంథా తీవ్ర తుపానుగా మారిన నేపథ్యంలో ఈరోజు చాలా ముఖ్యమని, మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సాయం కావాలన్నా తమను సంప్రదించాలని శాసనసభ్యులకు సూచించారు. సంక్షోభ సమయంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక, పునరావాస చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. డ్రెయిన్లు పొంగి ప్రవహించకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు లోకేష్‌కు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వివరించారు. అలర్ట్స్ ట్రాకింగ్ మెకానిజం ద్వారా ప్రతి రెండు గంటలకోసారి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

### పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల - మరింతగా తగ్గుతుందన్న అంచనాలు

**హైదరాబాద్:** దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగు తోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రాయాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

**హైదరాబాద్, (నినాదం):** ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిరైతులకు శుభవార్త

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు పక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశిరచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

### ఎరువుల కంపెనీలకు

## న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్ఫేట్ , మోనో అల్యూమినియం ఫాస్ఫేట్ , మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ , పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ , అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.

## మావోయిస్టులకు భారీ దెబ్బ

**హైదరాబాద్, (నినాదం):** మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేత లు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపు నిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో్ర ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మొంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడయ్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ షాదుల్లా మొహమ్మద్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ఖైరొనిసా బేగం మొహమ్మద్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 10-4/1, ప్రజ్ఞాపూర్, గజ్వేల్ మం॥, మెదక్, తెలంగాణ -502278. రుణ ఖాతా నెంబు. AP/HDB/PDBP/A000000002. | 20/06/2025 & రూ. 18,23,793/- | 25-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి షెడ్యూల్-1: తెలంగాణ, మెదక్, గజ్వేల్ మం॥, ప్రజ్ఞాపూర్ వద్ద సర్వే నెం. 178/1 లో 39 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 10-4/1 భాగము కలిగిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎ. శ్రీశైలం ఖాళీ ప్లాటు, దక్షిణం: మొహమ్మద్ నయీమ్ ఖాళీ ప్లాటు, తూర్పు: రాజీవ్ రహదారి, పడమర: పి. లక్ష్మి బాయి ఖాళీ ప్లాటు. ఆస్తి షెడ్యూల్-2: తెలంగాణ, మెదక్, గజ్వేల్ మం॥, ప్రజ్ఞాపూర్ వద్ద సర్వే నెం. 178/1 లో 54.75 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 10-4/1 భాగము కలిగిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎ. శ్రీశైలం ఖాళీ ప్లాటు, దక్షిణం: మొహమ్మద్ నయీమ్ ఖాళీ ప్లాటు, తూర్పు: అమ్మకందారుల ఖాళీ ప్లాటు, పడమర: మొహమ్మద్ బాబా ఖాళీ ప్లాటు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నీ ఇందుమూలంగా ఉపసంహరించబడుతున్నాయి". | | |
| 2 | 1. శ్రీమతి పద్మ తగరపు (రుణగ్రహీత), 2. శ్రీ నందయ్య తగరపు (సహ-రుణగ్రహీత), 3. కుమారి దుర్గాభవాని తగరపు (సహ-రుణగ్రహీత), అందరి నివాసం: ఇంటి నెం. 8-3-1100/బి/101, ఫ్లాట్ నెం. 101, హనుమాన్ మాన్షన్, శ్రీనగర్ కాలనీ, ఖైరతాబాద్, తెలంగాణ, ఇండియా - 500073. రుణ ఖాతా నెంబు. AP/HDB/LBNG/A000000645. | 20/06/2025 & రూ. 19,96,841/- | 25-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి షెడ్యూల్: ఆంధ్రప్రదేశ్-522413, గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ టౌన్ & మున్సిపాలిటీ, బ్రహ్మారెడ్డి కాలనీ, వడ్డెర కాలనీ, వార్డు నెం. 19 వద్ద సర్వే నెం. 259/బి2బి లో 219.31 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 19-367-1 కలిగిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మహంకాళి వీర స్వామి ఇల్లు, దక్షిణం: చిన్న పరలు ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కుంబాల శ్రీను ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నీ ఇందుమూలంగా ఉపసంహరించబడుతున్నాయి". | | |
| 3 | 1. శ్రీ కాకనగారి బసప్ప (రుణగ్రహీత), 2. శ్రీమతి కాకనగారి నాగమణి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-72, లింగాపూర్ గ్రా॥, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, తెలంగాణ - 502286. రుణ ఖాతా నెంబు. AP/HDB/SGRD/A000000247. | 17/06/2025 & రూ. 13,28,555/- | 25-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి షెడ్యూల్: సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మం॥, లింగాపూర్ గ్రా॥ వద్ద 132.22 చ॥గ॥ల విస్తీర్ణములో 780 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, అసెస్‌మెంట్ నెం. 92, ఇంటి నెం. 1-72 (ఆర్.సి.సి) కలిగిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3 అడుగుల సేరి & రామగౌడ్ ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: 3 అడుగుల సేరి & పోచమ్మ ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నీ ఇందుమూలంగా ఉపసంహరించబడుతున్నాయి". | | |
| 4 | 1. శ్రీ సత్యనారాయణ సార (రుణగ్రహీత), 2. శ్రీమతి విజయ లక్ష్మి సార (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-62, కర్కపట్ల గ్రా॥, జగదేవ్‌పూర్, గజ్వేల్, తెలంగాణ, ఇండియా - 502281. రుణ ఖాతా నెంబు. AP/HDB/BVGR/A000000084. | 19/06/2025 & రూ. 7,28,339/- | 25-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి షెడ్యూల్: గజ్వేల్ రిజిస్ట్రేషన్ ఎస్.ఆర్.ఓ. పరిధి, ఇండియా - 502281, తెలంగాణ, గజ్వేల్, జగదేవ్‌పూర్, మర్కుక్ మండలం, కర్కపట్ల గ్రా॥ వద్ద 104.16 చ॥గ॥ల విస్తీర్ణములో 270 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఇంటి నెం. 1-62 కలిగిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: సాగి వెంకటయ్య ఇల్లు, తూర్పు: కొంగరి శంకరయ్య ఇల్లు, పడమర: సిసి రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నీ ఇందుమూలంగా ఉపసంహరించబడుతున్నాయి". | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 29.10.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## ఆటిజం ప్రవేశించక ముందే..

# అడ్డుకోవాలి

**తద్వారానే పిల్లల జీవితం సుఖమయం**

**గర్భం నుండే ఇది మొదలవుతుంది**

**రెస్ ఫైన్ ఆటిజం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్**



**హైదరాబాద్, అక్టోబర్ 28 (నినాదం):** ఆటిజం గర్భం నుంచే మొదలవుతుందని, పిల్లల జీవితంలోకి ప్రవేశించక ముందే దాన్ని అడ్డుకోవాలని రెస్ ఫైన్ ఆటిజం రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం అమీర్ పేట్ లోని అజిత సరోవర్ హెూటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటిస్టిక్ సమస్య ఎదుర్కొంటున్న పిల్లలలో గట్ బ్రెయిన్ యాక్సిస్ ను పరిష్కరించే ఒక ప్రధాన చికిత్స ఫికల్ మైక్రోబయోటా ట్రాన్ ప్లాంటేషన్ తెరఫీని తమ సంస్థ దేశంలోనే మొట్టమొదటిసారిగా అందిస్తుందన్నారు. ఆటిజం బాధితులకు అక్టోబర్ 29 నుండి నవంబర్ 15 వరకు హైదరాబాదులోని మణికొండలో రెస్ ఫైన్ ఆటిజం రీసెర్చ్ ఇనిస్టిట్యూట్లో ఉచితంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆటిజం లేని తరాన్ని సాధించడానికి విషరహిత గర్భాధారణకు వీలు కల్పించే లక్ష్యంతో పేగు మెదడుకు సంబంధించి శాస్త్ర సాంకేతిక రంగంలో లోతైన పరిశోధనలు సాధించనున్నట్లు తెలిపారు. సాంప్రదాయ వైద్యంలో ఈ రుగ్మతలకు సంబంధించి విస్మరించబడిన మూల కారణాలను వెతికే దిశగా తమ పరిశోధనలు ఉంటాయన్నారు. ఈ సమస్యకు చికిత్స అందించడం ద్వారా ఆటిజం ఉన్న చిన్నారుల యొక్క జీవన ప్రమాణాలతో పాటు వారి ప్రవర్తన నడవడి లక్షణాలు మార్చగలుగుతామన్న నమ్మకం ఉందన్నారు. ఈ పరిశోధనల ఫలితంగా పేగు మైక్రో బయోమ్ మార్పిడి, విషరహితమైన వ్యాధిని నియంత్రించే ప్రోటోకాల్స్ ద్వారా చిన్నారులలోనే కాకుండా పెద్దలలో కూడా పేగు సంబంధిత సమస్యకు పరిష్కారంతోపాటు, తల్లుల గర్భధారణ సమయాలలో పర్యావరణ మార్పుల ద్వారా జననానికి ముందు ఆటిజం బాహ్యజన్యుపరంగా ప్రభావితమైన రుగ్మతలను నివారించడానికి దృష్టి సారిస్తున్నామన్నారు. గత నాలుగు నుండి ఐదు దశాబ్దాలుగా పెరుగుతున్న ఆటిజం కేసుల సంఖ్య ఆందోళన కలిగిస్తుందన్నారు. పరిశోధన ఫలితాలను ప్రజలకు అందుబాటులో ఉంచడంలో జరుగుతున్న జాప్యం పురోగతికి ఆటంకం కలిగిస్తుంది అన్నారు. వృద్ధి చెందుతున్న ఆటిజం సంభవాన్ని పరిష్కరించేందుకు గర్భస్థ దశ నుంచే దాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు తమ సంస్థ ఆటిజం నివారణ కార్యక్రమాన్ని రూపొందించింది అన్నారు. అభివృద్ధి చెందుతున్న పిండానికి విషరహిత వాతావరణాన్ని అందించడం ద్వారా ఆటిజం లేకుండా ఆరోగ్యకరమైన శిశువు ఎదుగుదలకు దోహదం చేస్తుందన్నారు. బిడ్డ పుట్టక ముందే దానిని నివారించేందుకు ఒక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెస్ ఫైన్ సిఎస్ఓ డాక్టర్ మారేపల్లి కళారమ్య, మహవీర్ హాస్పిటల్ మాక్సిఫేషియల్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర రావు, రెస్ ఫైన్ ఎథిక్స్ కమిటీ సభ్యులు డాక్టర్ మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు నిజాయితీగా పనిచేయాలి

**కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, అక్టోబర్ 28(నినాదం):** ఉద్యోగులు నిజాయితీగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హితవు చెప్పారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ శిఖాగోయల్ ఐపీఎస్ ఆదేశానుసారం హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలని, ప్రభుత్వ శాఖ ల ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ రెండు వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విజిలెన్స్ అందరి బాధ్యత, అనేది ఉద్యోగులు గుర్తించాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరేటప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి శాఖ ఉద్యోగి తన పరిధి లో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, అదే శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ప్రతి ఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. ప్రతి సంవత్సరం విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలు జరుపుకొని, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ శాఖ యొక్క ఉద్దేశాలను ప్రతి మండలంలో ప్రతి గ్రామంలోని పౌరులకు చేరే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తో విధి నిర్వహణలో నిజాయితీ తో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడేలా న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, (లోకల్ బాడీస్) అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్ డి ఓ మంగీ లాల్, విజిలెన్స్ అధికారులు రఘు రామ్, శ్రీనివాస రావు, వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ ఫర్హీన బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## SREE DATTHA INSTITUTE OF ENGINEERING AND SCIENCE, ESTD 2001

AUTONOMOUS (Approved by AICTE, Affiliated to JNTUH & Accredited with NAAC A+,NBA)
Sheriguda(V),Ibrahimpatnam(M), R.R.Dist,
Greater Hyderabad-501510 PH: 8801099946 / 8686888686

### TG-PGECET-2025 SPOT ADMISSION NOTIFICATION

Candidates allotted by the Convener of TG-PGECET-2025 were scheduled to report to the college by 14th October 2025. But the following candidates listed below have not yet been reported. The vacant seats will be filled as per the Spot guidelines. Interested candidates can come for spot admissions on 1st November 2025 with relevant documents and fees at college campus.

| S.NO | H.T.No. | RANK | NAME OF THE STUDENT | CASTE | GENDER | ALLOTMENT DETAILS |
|---|---|---|---|---|---|---|
| | | | COMPUTER SCIENCE ENGINEERING | | | |
| 1 | 9518070099 | 924 | VANKAM POOJITHA | OC | F | REG_OPEN_OU_GEN |
| 2 | 9514070201 | 1073 | MUTHA MOUNIKA | BC-B | F | REG_OPEN_OU_GEN |
| 3 | 9503070512 | 2208 | N KRISHNA KANTH | BC-D | M | REG_BCD_OU_GEN |
| 4 | 9502070446 | 2668 | DONGRE SRIKANTH | SC GROUP- 3 | M | REG_SC3_OU_GEN |
| 5 | 9601070150 | 3157 | KAVETI SRI NAGALAXMI | BC-D | F | REG_BCC_OU_FEMALE |
| 6 | 9501070896 | 4198 | SATARLA TEJESH KUMAR | SC GROUP- 2 | M | REG_SC2_OU_GEN |
| 7 | 9501070825 | 4297 | CHILAKALAPUDI LAKSHMI PRIYA | BC-B | F | REG_OPEN_OU_GEN_NCC |
| | | | STRUCTURAL ENGINEERING | | | |
| 1 | 2500084 | 272 | PERUMALLA KOUSHIK | SC GROUP- 3 | M | REG_SC3_OU_GEN |
| 2 | 9504060335 | 367 | BANAVATH KALYANI | ST | F | REG_ST_OU_FEMALE |
| 3 | 9502060059 | 1517 | KARANTOTHU SURESH | ST | M | REG_OPEN_OU_GEN_NCC |
| | | | POWER ELECTRONICS | | | |
| 1 | 9503080830 | 130 | MANTHAPURAM TARUN | BC-D | M | REG_OPEN_UNR_GEN |
| 2 | 9503080640 | 791 | DUGYALA SHRAVYA | OC | F | REG_ST_OU_GEN |
| 3 | 9503080828 | 857 | GANDAM VARDHAN | SC GROUP - 2 | M | REG_SC2_OU_GEN |
| | | | VLSI | | | |
| 1 | 9504090234 | 832 | NALAMOTHU SATHVIKA | OC | F | REG_OPEN_OU_FEMALE |
| 2 | 9503090654 | 1659 | GADDAM LAXMI TULASI | BC-D | F | REG_BCD_OU_FEMALE |



## HFS | Hiranandani Financial Services

### హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. 022-25763623. CIN No.: U65999MH2017PTC291060

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టము) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") నిబంధనల క్రింద నోటీసు
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇక ముందు "HFS"గా రిఫర్ చేయబడును)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| రుణ ఖాతా నెం. & రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు / చిరునామా | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ |
|---|---|---|
| LAN : 4375067101013590 / కస్టమర్ ఐడి: 44921 1. మధుసూధన్ గుర్రు (రుణగ్రహీత) 2. గుర్రు సోని (సహ-రుణగ్రహీత) 3. మైసయ్య గుర్రు (సహ-రుణగ్రహీత) 4. గుర్రు స్వరూప (సహ-రుణగ్రహీత) చిరునామా క్ర.సం. 1, 2, 3 & 4 కొరకు: నెం. 6-297/ 78, హస్తినాపురి కాలనీ, చర్చిపోచంపల్లి దగ్గర, నల్గొండ, తెలంగాణ- 508284. | తేది: 24.10.2025 రుణ ఖాతా నం. 4375067101013590 కు సంబంధించి తేది: 16.10.2025 నాటికి రూ. 20,00,014/- (రూపాయలు ఇరవై లక్షల పధ్నాలుగు మాత్రమే) & ఎన్‌పిఏ తేది: 02.09.2025 | పోచంపల్లి మున్సిపాలిటీ, నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లా బిబి నగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి గ్రామం మరియు మండలం వద్ద గల 200 చ.అ.ల ఎసిసి రూఫ్‌తో 2 గదులు కలిగియుండి, 178 చ.గ.లు లేదా 148.808 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము కలిగియుండి నెం. 6-297ఎ78 (పిటిఐఎన్ నెం. 1258202610) గల గృహము యావదాస్తి (హస్తినాపురి కాలనీ బ్లాక్-6) సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: పి. బాలరాజు యొక్క ఓపెన్ ప్లాట్, తూర్పు: సిసి రోడ్డు, పడమర: సిసి రోడ్డు. భూమికి కల్పబడిన లేదా భూమికి కల్పబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడిన దానిపై ప్రస్తుత మరియు భవిష్యత్‌లో ఉంటే నిర్మాణాలతో పాటు. |
| LAN : 4375062101018309 / కస్టమర్ ఐడి: 58428 1. వట్టే శ్రీనివాస్ (రుణగ్రహీత) 2. వట్టే గౌతమి (సహ-రుణగ్రహీత) 3. వట్టే లక్ష్మి (సహ-రుణగ్రహీత) చిరునామా క్ర.సం. 1, 2 & 3 కొరకు: ఇ.నెం. 3- 6- 393, కృష్ణా నగర్, ఎల్ బి నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500074. | తేది: 24.10.2025 రుణ ఖాతా నం. 4375062101018309 కు సంబంధించి తేది: 16.10.2025 నాటికి రూ. 20,00,946/- (రూపాయలు ఇరవై లక్షల తొమ్మిది వందల నలభై ఆరు మాత్రమే) & ఎన్‌పిఏ తేది: 02.10.2025 | తెలంగాణ రాష్ట్రం, జిహెచ్ఎంసి ఎల్‌బినగర్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, బహదూర్‌గుడ గ్రామం, శ్రీకృష్ణ నగర్ వద్ద గల సాయి ఫంక్షన్‌హాల్ వద్ద సర్వే నెం. 49/ఎలో ప్లాట్ నెం. 30 దక్షిణ భాగము, ఎసిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లో 300 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి, 79.17 చ.గ.లు లేదా 66.19 చ.మీ.ల విస్తీర్ణము ఇ.నెం. 3-6-393 (పిటిఐ నెం. 1030304776) గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 30 మధ్య భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 28, తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 29. భూమికి కల్పబడిన లేదా భూమికి కల్పబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడిన దానిపై ప్రస్తుత మరియు భవిష్యత్‌లో ఉంటే నిర్మాణాలతో పాటు. |
| LAN : 4375093101025790 & 4375093101018868 / కస్టమర్ ఐడి: 59926 1. రుద్ర నాగరాజు (రుణగ్రహీత) 2. రుద్ర స్వాతి (సహ-రుణగ్రహీత) 3. రామలింగం రుద్ర (సహ-రుణగ్రహీత) చిరునామా క్ర.సం. 1, 2 & 3 కొరకు: ఇ.నెం. 13- 381 శివాజీ నగర్, బంగారిగడ్డ గ్రామం చండూరు మండలం నల్గొండ, నల్గొండ, తెలంగాణ, ఇండియా- 508255. | తేది: 24.10.2025 రుణ ఖాతా నం. 4375093101025790 & 4375093101018868 కు సంబంధించి తేది: 16.10.2025 & 15.10.2025 నాటికి రూ. 40,04,832/- (రూపాయలు నలభై లక్షల నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై రెండు మాత్రమే) & ఎన్‌పిఏ తేది: 02.10.2025 | చండూర్ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో మరియు నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లాలో మరియు నల్గొండ జిల్లా పరిషత్, చండూర్ మండలం పరిషత్, చండూర్ సిటీ, మున్సిపాలిటీ పరిధిలో మరియు నల్గొండ జిల్లా, చండూర్ మున్సిపాలిటీ మరియు మండలం, హైదరాబాద్ రోడ్ వద్ద గల ప్లాన్ ప్రకారం 225.75 చ.గ.లు = 188.75 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము గల కమర్షియల్ ఏరియా బ్లాక్ నెం. 13, సర్వే నెం. 202/2లో ఖాళీ ఇంటి ప్లాట్‌పై నిర్మించబడి ఇ.నెం. 13-38/1 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఆర్‌టిసి రోడ్డు, దక్షిణం: జెడ్‌పిహెచ్ఎస్ చండూర్, తూర్పు: 10'-0" అంతర్గత దారి, పడమర: జె. అంతయ్య యొక్క షాప్. భూమికి కల్పబడిన లేదా భూమికి కల్పబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడిన దానిపై ప్రస్తుత మరియు భవిష్యత్‌లో ఉంటే నిర్మాణాలతో పాటు. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు తెలియజేయడమైనది. HFS సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు HFS హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/లేదా** సీలు వేయుటకు కూడా HFS సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత HFSకు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా HFS కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద HFSకు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా HFS యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర **(సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా)** బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

ప్రదేశం: నల్గొండ, రంగారెడ్డి, తెలంగాణ
తేది: 29.10.2025
సం/- అధీకృత అధికారి,
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్



## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,
CIN U65922TN2015PLC10093,
www.hindujahousingfinanace.com

**అనుబంధం-4 (రూల్ 8(1))** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/లకు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **భౌతికముగా** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/లకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | తేది నాటికి బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ నల్లమిల్లి లక్ష్మీ రామన్ మోహన్ 2. శ్రీమతి కంచర్ల తేజశ్రీ ఇరువరి నివాసం: ఇంటి నెం-7-89/7, ప్లాట్ నెం.15, పీర్జాదిగూడ గ్రామం, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500039. ఇరువరి నివాసం: ప్లాట్ నెం.562, వసంత్ నగర్ కాలనీ, నాయర్ కమర్షియల్ కాంప్లెక్స్, తిరుమలగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్-500072. LAN: AP/HDB/LBNG/A000000018. | 11/09/2023 & రూ.64,07,155/- (రూపాయలు అరవై నాలుగు లక్షల ఏడు వేల నూట యాభై ఐదు మాత్రమే) | 13-10-2025 నాటికి. రూ. 62,81,001/- | 07/10/2025 |
| | ఆస్తి వివరణ:- మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పీర్జాదిగూడ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.76లోని 1350 చ.అ.ల (జి+1 అప్పర్ అంతస్తులు కలిగి ఉంది) కట్టుబడి ప్రదేశముతో 122.6 చ.గ.లు లేదా 102.49 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 15 ఎస్/పి లోని ఇంటి నెం. 7-89/7 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.15 ఎన్/పి, దక్షిణం: ప్లాట్ నెం.16. తూర్పు: ప్లాట్ నెం.23. పశ్చిమం: 20'0 అడుగుల వెడల్పు రోడ్డు. | | | |
| 2 | 1. శ్రీ బొమ్మోజు రవి, ...రుణగ్రహీత 2. శ్రీమతి బొమ్మోజు రాము, ...సహ-రుణగ్రహీత నివాసం: ఇం.నెం. 6-42, అరబ్ స్ట్రీట్, నాగర్ కర్నూల్ మండలం మరియు జిల్లా, తెలంగాణ, భారతదేశం- 509209. రుణం నెం. AP/HDB/MBNR/ A000000292 & CO/CPC/CPOF/A000009657. | 18/09/2024 & రూ.8,86,363/- (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల అరవై మూడు మాత్రమే) | 06-10-2025 నాటికి. రూ. 9,90,678/- | 04-10-2025 |
| | ఆస్తి వివరణ:- తెలంగాణ రాష్ట్రం, నాగర్‌కర్నూల్ జిల్లా, నాగర్‌కర్నూల్ మండలం, ఉయ్యాలవాడ గ్రామం వద్ద ఉన్న షెడ్యూల్ ఆస్తి సర్వే నెం. 6/ఎ, 7, 6/బి, 7, 6/ఎఎ, 6/ఇ లోని మొత్తం 133.33 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలోని ఖాళీ ప్లాట్ నెం.68 యొక్క యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: 30'0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.69. తూర్పు: ప్లాట్ నెం.53. పడమర: 20'0 అడుగుల వెడల్పు రోడ్డు. | | | |
| 3 | 1. శ్రీ గోవుల రవి కుమార్ ...రుణగ్రహీత 2. శ్రీమతి వద్దే మాధవి, ...సహ-రుణగ్రహీత ఇరువరి నివాసం: ఇం.నెం. 17-1-383/ఐపి/187, ఇంద్రప్రస్థ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం- 500059. రుణం నెం. AP/KPL/KMPL/A000000037. | 21/12/2024 & రూ.45,95,781/- (రూపాయలు నలభై ఐదు లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల ఎనభై ఒకటి మాత్రమే) | 28-10-2025 నాటికి. రూ. 52,74,163/- | 22-10-2025 |
| | ఆస్తి వివరణ:- తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ మున్సిపాలిటీ మరియు మండలం, ఫరూఖ్‌నగర్ వద్ద ఉన్న షెడ్యూల్ ఆస్తి 1356.22 చ.అ.ల ఆర్‌సిసి కట్టుబడి ఏరియాతో 150.33 చ.గ.లు లేదా 125.69 చ.మీ.ల విస్తీర్ణములో ఖాళీ ప్లాట్‌లోని ప్లాట్ నెం.86 (డిస్మాంటిల్ హౌస్ నెం.18-398/2/బి/11/ఎ/1) పిటిఐఎన్ నెం.1187015555 యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: 33'0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ప్లాట్, తూర్పు: ఎండి. అస్లామా అహ్మద్ ప్లాట్, పశ్చిమం: ఇతరుల ప్లాట్ | | | |
| 4 | 1. శ్రీ జమాల్ మహమ్మద్ 2. శ్రీమతి సమీన్ బేగం ఇరువురి నివాసం: ఇంటి నెం. 13-123/2/ఎ//1, ప్లాట్ నెం.21 & 21ఎ, వెంకటేశ్వర కాలనీ, కొత్తకోట టౌన్, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381. ఇరువరి నివాసం: ఇం.నెం. 12-169, కొత్తకోట టౌన్, విద్యానగర్ కాలనీ, వనపర్తి జిల్లా-509381. LAN: AP/HDB/MBNR/A000001035. | 24/02/2025 & రూ.38,48,375/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై ఐదు మాత్రమే) | 25/10/2025 నాటికి రూ.44,30,269/- | 23/10/2025 |
| | ఆస్తి వివరణ:- షెడ్యూల్ పార్ట్-1- వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 453/ఎ1లోని 1260 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో 140 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 21/ఎ లోని ఇం.నెం. 13-123/2/ఎ/1 గల గృహం యావదాస్తి. షెడ్యూల్ పార్ట్-2- వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 453/ఎ1లోని 140 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 21 యావదాస్తి. సరిహద్దులు: షెడ్యూల్ పార్ట్-1 ఉత్తరం: ప్లాట్ నం.21 దక్షిణం: ఇతరుల భూమి తూర్పు: ప్లాట్ నం.22/ఎ పశ్చిమం: 15'0 అడుగుల వెడల్పు రోడ్డు. షెడ్యూల్ పార్ట్-2 ఉత్తరం: ప్లాట్ నం.20 దక్షిణం: ప్లాట్ నం.21/ఎ తూర్పు: ప్లాట్ నం.22 పశ్చిమం: 15'0 అడుగుల వెడల్పు రోడ్డు. | | | |
| 5 | 1. శ్రీమతి బుజ్జి మెగావత్ 2. శ్రీ విజయ్ నాయక్ మేఘావత్ 3. శ్రీ పవన్ నాయక్ మెగావత్ అందరి నివాసం: ఇం.నెం. 4-87, ధన్సింగ్ తాండా, కొత్తూర్ మండలం, రాంనగర్ జిల్లా, తెలంగాణ, భారతదేశం- 509228. LAN: AP/HDB/HYDB/A000000849 | 16/11/2024 & రూ.10,31,379/- (రూపాయలు పది లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 28-10-2025 నాటికి. రూ. 10,86,721/- | 22-10-2025 |
| | ఆస్తి వివరణ:- తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్ నగర్-షాద్‌నగర్ గ్రామం మరియు మండలం పరిధిలోని 425.00 చ.అ..ల ఆర్‌సిసి స్లాబ్ ఏరియా కలిగిన 539.28 చ.మీ.లకు సమానమైన 645.00 చ.గ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్లాట్ పై నిర్మించబడిన నివాస ఇంటి నెం. 21-82/1 యావదాస్తి. సరిహద్దులు: (అస్సెస్‌మెంట్:1187004226) ఉత్తరం : రోడ్డు దక్షిణం : ఇతరుల ఇళ్ళు తూర్పు : మణెమ్మ & అఫ్జల్ ఇల్లు, ఇతరుల బహిరంగ స్థలం పశ్చిమం: పద్మ లేన్ ఇల్లు మరియు ఇతర ఇళ్ళు బహిరంగ స్థలం | | | |

ప్రదేశం: తెలంగాణ
తేది: 29.10.2025
(అధీకృత అధికారి),
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## పంచాయతీ రికార్డులు తనిఖీచేసిన డీపీవో శ్రీలత

**మల్హర్ అక్టోబర్ 28 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రం తాడిచెర్ల లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, తాడిచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తారు, కార్యకలాపాల, రికార్డులు మరియు పారిశుధ్య నిర్వహణ సరిగ్గా చేయాలని వాటర్ ట్యాంకులు శుభ్రంగా ఉంచాలని అన్నారు అన్ని రకాల రికార్డ్స్ పరిశీలించారు.




## బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda — సిద్దిపేట బ్రాంచ్,

నెం. 8-1-44, కృష్ణ రెడ్డి చాంబర్స్, సిద్దిపేట-502103, తెలంగాణ, ఫోన్: 08457-220633, 22833,
మెయిల్: siddip@bankofbaroda.co.in, www.bankofbaroda.com

**రుణగ్రహీతకు నోటీసు**

(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)

దిగువవారికి: 1. శ్రీ మొహమ్మద్ షఫీయుద్దీన్ తండ్రి మొహమ్మద్ నసీరుద్దీన్, ఇం.నెం. 18-11-195/1ఎ, ఇందిరా నగర్, సిద్దిపేట-502103.

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట& ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట చట్టముగా పిలువబడుతుంది)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు. శ్రీ మొహమ్మద్ షఫీయుద్దీన్ యొక్క ఖాత.

విషయము: మా సిద్దిపేట బ్రాంచ్ వద్ద మీరు పొందిన రుణ సదుపాయముల గురించి.

1. వివిధ క్రెడిట్ సౌకర్యాల మంజూరు మరియు చెల్లింపు నిబంధనలను తెలియజేస్తూ తేది: 01.01.2021 నాటి మా లేఖ నెం. తెలియలేదు మరియు తేది: 22.02.2023 నాటి నెం. SIDDIP/ADV/SME/ 2023-24/04 లను మేము సూచిస్తున్నాము. పై పేర్కొన్న మంజూరు దృష్ట్యా దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన తరువాత మీరు రుణ సదుపాయాలను పొందినారు మరియు వినియోగించడం ప్రారంభించినారు. వివిధ రుణ/క్రెడిట్ సదుపాయ ఖాతాలలో ప్రస్తుత బకాయి మొత్తం మరియు సదరు రుణము కొరకు కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్టులు దిగువ విధంగా ఉన్నవి.

| సదుపాయ రకం మరియు స్వభావము | పరిమితి | వడ్డీ రేటు | రావలసిన బకాయిలు |
|---|---|---|---|
| MSME Term Loan (A/c: 4461060000643) | రూ. 11,63,000/- | ఫ్లోటింగ్ ఆప్షన్ క్రింద 2.70% పైన (BRLLR +SP) అంటే 11.95% | రూ. 7,39,080.61 (రూపాయలు ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనభై మరియు పైసలు అరవై ఒక్కటి మాత్రమే) |
| MSME Overdraft (A/c: 44610400000360) | రూ. 6,00,000/- | ఫ్లోటింగ్ ఆప్షన్ క్రింద 2.00% పైన (BRLLR +SP) అంటే 11.15% | రూ. 7,53,344.68 (రూపాయలు యాభై మూడు లక్షల మూడు వందల నలభై నాలుగు మరియు పైసలు అరవై ఎనిమిది మాత్రమే)) |

సెక్యూరిటీల సంక్షిప్త వివరణతో భద్రతా ఒప్పందం:
శ్రీ మొహమ్మద్ షఫీయుద్దీన్ కు చెంది యుండి సిద్దిపేట, ఇందిరా నగర్ వద్ద సర్వే నెం. 1906 లో 138.31 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 18-11-195/1ఎ యావదాస్తి. **ప్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: శ్రీ రాజ్ మొహమ్మద్ భాగము, దక్షిణం: సుజాత ఇల్లు, తూర్పు: శ్రీ రాజ్ మొహమ్మద్ బాగము, పడమర: రోడ్డు 19'.

2. **22.02.2023 నాటి** రుణ రషీదు లేఖలో మీరు 21.02.2023 నాటికి బ్యాంకుకు రూ. 7.95 లక్షలు (టర్మ్ రుణము - 44610600006043) బాధ్యతను అంగీకరించారు.
3. మీకు తెలిసినట్లుగా, మీరు పైన పేర్కొన్న రుణాలపై వడ్డీ చెల్లింపులో మార్చి 2024తో ముగిసిన త్రైమాసికానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడములో విఫలమైనారు. మీరు 08.01.2024 మరియు ఆ తర్వాత చెల్లింపు టర్మ్ లోన్/డిమాండ్ రుణాల వాయిదాలను కూడా మీరు చెల్లించడములో మీరు విఫలమైనారు.
4. మీరు విఫలమైన కారణముగా మీ రుణ ఖాతా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం **08.04.2024న నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.** పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్లు చేసినప్పటికీ గడువు మీరిన రుణములు మరిము దానిపై వడ్డీతో కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు.
5. పై పేరా 1లో తెలిపిన వివిధ సెక్యూరిటీల ద్వారా సక్రమంగా పొందబడిన క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి మీ రుణ భాధ్యతలను తీర్చుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద **ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా** పై పేరా 1లో తెలిపిన విధముగా బ్యాంక్‌కు రావలిసిన బకాయి మొత్తం **రూ. 14,92,425.29** మరియు ఇతర చార్జీలు **(రూపాయలు పధ్నాలుగు లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల ఇరవై ఐదు మరియు పైసలు ఇరవై తొమ్మిది మాత్రమే)** దీనిలో టర్మ్ రుణముల రూ. 7,39,080.61 (రూపాయలు ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనభై మరియు పైసలు అరవై ఒక్కటి మాత్రమే) మరియు ఇతర చార్జీలు మరియు ఓవర్ డ్రాఫ్ట్ రుణము రూ. 7,53,344.68 (రూపాయలు ఏడు లక్షల యాభై మూడు వేల మూడు వందల నలభై నాలుగు మరియు పైసలు అరవై ఎనిమిది మాత్రమే) మరియు ఇతర ఛార్జీలు మీ రుణ బాధ్యతలను విడిపించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ మేము మీకు ఈ నోటీసు జారీ చేయడమైనది. తదుపరిగా మేము ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా చెల్లింపు తేది వరకు అయ్యే వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను మేము వినియోగించుకొనగలమని గమనించగలరు.
6. పూర్తి చెల్లింపు వరకు ఒక్కొక్క రుణ సదుపాయం కొరకు పై పేరా 1లో తెలిపిన రేట్ల వంతున వడ్డీ లెక్కించబడునని గమనించగలరు.
7. సదరు చట్టములోని సబ్ సెక్షన్ 13 ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) రూపములో పై పేరా 1లో రిఫెర్ చెసిన సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేనిని బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు. సదరు చట్టములోని సెక్షన్ 13(13)లో తెలిపిన పై నిబంధనలను అనుసరించుటలో విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుందని మేము తెలియజేస్తున్నాము.
8. మేము తదుపరిగా మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం బహిరంగ వేలం/కొటేషన్లు/టెండరు కోరుట/ప్రైవేట్ ఒప్పందం కొరకు ప్రకటన ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును. పైన తెలిపిన విధముగా నోటీసు ప్రచురణ తరువాత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు మీకు లభించదని గమనించగలరు.
9. ఈ డిమాండ్ నోటీసు నిస్పక్షపాతముగా జారీ చేయడమైనది మరియు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడం, మీ నుండి మాకు రావాల్సిన రుణ బకాయిలు వసూలు కొరకు మాకు ఉన్న ఇతర హక్కులు లేదా నివారణలకు భంగం కలిగించదు మరియు వాటిని వదులుకున్నట్లుగా భావించరాదు, వాటిలో మాకు రావాల్సిన మొత్తాలకు సంబంధించి మరిన్ని డిమాండ్లు చేసే హక్కు కూడా ఉంటుందని గమనించగలరు.

తేది: 28.10.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అదికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



## బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda — సిద్దిపేట బ్రాంచ్,

ఇం.నెం. 8-1-44, కృష్ణ రెడ్డి కాంప్లెక్స్, హైదరాబాద్ రోడ్, సిద్దిపేట-502103,
ఫోన్: 07993316600, ఇ-మెయిల్: siddip@bankofbaroda.co.in,

**రుణగ్రహీతకు నోటీసు**

(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)
(తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్/కొరియర్)

దిగువవారికి: జి ఆర్ గార్మెంట్స్ ప్రొ॥ శ్రీమతి కోల ఉమాదేవి భర్త కోల సతీష్ గౌడ్ (రుణగ్రహీత), ఇం.నెం. 3-37, మిట్టపల్లి గ్రా॥, సిద్దిపేట, తెలంగాణ-502103. శ్రీ ప్రతాని శ్రీనివాస్ గౌడ్ తండ్రి ప్రతాని కిష్టయ్య (హామీదారు), ఇం.నెం. 1-6-212-6, ముషీరాబాద్, పార్సిగుట్ట, సికింద్రాబాద్, తెలంగాణ-500061.

సర్/మేడమ్, విషయము: మా సిద్దిపేట బ్రాంచ్ వద్ద మీరు పొందిన రుణ సదుపాయముల గురించి.

మీ ముందస్తు ఖాతా కోసం మేము తేది: 09.08.2018 నటి మా లేఖ నెం. BMDP/SDPT/KRS/ 349/2018-19 ని సూచిస్తున్నాము. మెస్సర్స్ జి ఆర్ గార్మెంట్స్ ప్రొప్రైటర్ శ్రీమతి కోలా ఉమాదేవి భర్త కోలా సతీష్ గౌడ్ (రుణగ్రహీత & శ్రీ ప్రతాని శ్రీనివాస్ గౌడ్ (హామీదారు) వివిధ క్రెడిట్ సౌకర్యాల మంజూరు మరియు చెల్లింపు నిబంధనలను తెలియజేస్తున్నారు. పై మంజూరు దృష్ట్యా దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన తరువాత మీరు రుణ సదుపాయాలను పొందినారు మరియు వినియోగించడం ప్రారంభించినారు. వివిధ రుణ/క్రెడిట్ సదుపాయ ఖాతాలలో ప్రస్తుత బకాయి మొత్తం మరియు సదరు రుణము కొరకు కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్టులు దిగువ విధంగా ఉన్నవి.

| సదుపాయ రకం మరియు స్వభావము | పరిమితి | వడ్డీ రేటు | 18.10.2025 నాటికి బకాయిలు (11.10.2025 వరకు వడ్డీతో సహా) | సెక్యూరిటీల సంక్షిప్త వివరణతో భద్రతా ఒప్పందం |
|---|---|---|---|---|
| MSME Term Loan (44610600003668) | రూ. 19,00,000/- | ఫ్లోటింగ్ ఆప్షన్ క్రింద 3.00% పైన (BRLLR + SP) అంటే 11.25% (వార్షిక సవరణకు లోబడి ఉంటుంది) | రూ. 4,27,934.69 + ఇతర చార్జీలు | **సిద్దిపేటలోని సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్డ్ నం. 9568/2018 ద్వారా 09.08.2018 తేదీన టైటిల్ డీడ్ డిపాజిట్ ఇన్స్ట్రుమెంట్ ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తుల ఈక్విటబుల్ తనఖా. |
| MSME Overdraft Loan (44610500001375) | రూ. 4,00,000/- | ఫ్లోటింగ్ ఆప్షన్ క్రింద 3.00% పైన (BRLLR + SP) అంటే 11.25% (వార్షిక సవరణకు లోబడి ఉంటుంది) | రూ. 4,28,047.16 + ఇతర చార్జీలు | **సిద్దిపేటలోని సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్డ్ నం. 9568/2018 ద్వారా 09.08.2018 తేదీన టైటిల్ డీడ్ డిపాజిట్ ఇన్స్ట్రుమెంట్ ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తుల ఈక్విటబుల్ తనఖా. |
| మొత్తం | | | మొత్తం: రూ. 8,55,981.85 + ఇతర చార్జీలు | |

క్రింద పేర్కొనబడిన తనఖా ఆస్తి వివరణ:
(1) సిద్దిపేట టౌన్ (మం॥/జిల్లా), శివాజీ నగర్, ఎస్.వి. రాఘవేంద్ర నిలయం, ఇంటి నెం. 18-18-22/3/పై, సర్వే నెం. 1541, ప్లాట్ నెం. 57, 58 & 5, 4వ అంతస్తు, ఫ్లాట్ నెం. 404 కలిగిన స్థిరాస్తి యావదాస్తి. ఆస్తి **సరిహద్దులు:** తూర్పు: ఖాళీ ప్రదేశం:, పడమర: ఫ్లాట్ నెం. 405, ఉత్తరం: కారిడార్ 4 అడుగులు, దక్షిణం: ఫ్లాట్ నెం. 406.

1. **09.08.2018 నాటి** MSME క్యాష్ క్రెడిట్ లోన్ కోసం రుణ ఒప్పంద పత్రంలో మీరు బ్యాంకుకు **రూ. 4,00,000/-** వరకు మీ బాధ్యతను అంగీకరించారు మరియు **09.08.2018** నాటి MSME టర్మ్ లోన్ కోసం మీరు బ్యాంకుకు **రూ. 19,00,000/-** వరకు మీ బాధ్యతను అంగీకరించారు. పైన పేర్కొన్న బకాయిల్లో 11.10.2025 వరకు ఉన్న డ్రాయింగ్‌లు మరియు వడ్డీ & డెబిట్ చేయబడిన/డెబిట్ చేయవలసిన ఇతర ఛార్జీలు ఉన్నాయి.
2. మీకు తెలిసినట్లుగా, మీరు పైన పేర్కొన్న రుణాలపై వడ్డీ చెల్లింపులో 24.07.2025తో ముగిసిన త్రైమాసికానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడములో విఫలమైనారు. 25.04.2025 మరియు ఆ తర్వాత చెల్లింపు టర్మ్ లోన్/డిమాండ్ రుణాల వాయిదాలను కూడా మీరు చెల్లించడములో మీరు విఫలమైనారు.
3. మీరు విఫలమైన కారణముగా మీ రుణ ఖాతా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం **24.07.2025న నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.** పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్లు చేసినప్పటికీ గడువు మీరిన రుణములు మరిము దానిపై వడ్డీతో కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు.
4. పై పేరా 1లో తెలిపిన వివిధ సెక్యూరిటీల ద్వారా సక్రమంగా పొందబడిన క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి మీ రుణ భాధ్యతలను తీర్చుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద **ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా** పై పేరా 1లో తెలిపిన విధముగా బ్యాంక్‌కు రావలిసిన బకాయి మొత్తం **రూ. 8,55,981.85 (రూపాయలు ఎనిమిది లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై ఒక్కటి మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే)** ప్లస్ వర్తించని వడ్డీ మరియు వర్తించే ఇతర ఛార్జీలు మీ రుణ బాధ్యతలను విడిపించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ మేము మీకు ఈ నోటీసు జారీ చేయడమైనది. తదుపరిగా మేము ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా చెల్లింపు తేది వరకు అయ్యే వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను మేము వినియోగించుకొనగలమని గమనించగలరు.
5. పూర్తి చెల్లింపు వరకు ఒక్కొక్క రుణ సదుపాయం కొరకు పై పేరా 1లో తెలిపిన రేట్ల వంతున వడ్డీ లెక్కించబడునని గమనించగలరు.
6. సదరు చట్టములోని సబ్ సెక్షన్ 13 ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) రూపములో పై పేరా 1లో రిఫెర్ చెసిన సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేనిని బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు. సదరు చట్టములోని సెక్షన్ 13(13)లో తెలిపిన పై నిబంధనలను అనుసరించుటలో విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుందని మేము తెలియజేస్తున్నాము.
7. మేము తదుపరిగా మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం బహిరంగ వేలం/కొటేషన్లు/టెండరు కోరుట/ప్రైవేట్ ఒప్పందం కొరకు ప్రకటన ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును. పైన తెలిపిన విధముగా నోటీసు ప్రచురణ తరువాత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు మీకు లభించదని గమనించగలరు.
8. ఈ డిమాండ్ నోటీసు నిస్పక్షపాతముగా జారీ చేయడమైనది మరియు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడం, మీ నుండి మాకు రావాల్సిన రుణ బకాయిలు వసూలు కొరకు మాకు ఉన్న ఇతర హక్కులు లేదా నివారణలకు భంగం కలిగించదు మరియు వాటిని వదులుకున్నట్లుగా భావించరాదు, వాటిలో మాకు రావాల్సిన మొత్తాలకు సంబంధించి మరిన్ని డిమాండ్లు చేసే హక్కు కూడా ఉంటుందని గమనించగలరు.

తేది: 28.10.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అదికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## ఆన్‌లైన్ ఓపెన్‌హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సునీల్‌దత్




**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్28 (నినాదం):**ప్రజా సంక్షేమం,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్లే నేరాల నియంత్రణ సాధ్యమవుతోం దని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకుని మంగళవారం నగరంలోని సిటీ ఆర్మడ్ పోలీస్‌హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభిం చారు. ఈసందర్భంగా పోలీసులు వినియోగించే ఫింగం ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్ పద్ధతులు సైబర్ నేరాల గుర్తింపు విధానాలు, బ్రీత్ అనలైజర్లు, పోలీస్ జాగిలాల విన్యాసాలు వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పిం చారు. మాదకద్రవ్యాలు, చోరీలు, హత్యలు వంటి నేరాల పరిశోధనలో జాగిలాల పాత్రను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. బాంబులను గుర్తించే తీరు, డాగ్ హ్యాండ్లర్స్ క్రమశిక్షణ విద్యార్థు లను ఆకట్టుకుంది. క్లూస్ టీమ్, కమ్యూనికేషన్ విభాగం, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు విద్యార్థులను ఆశ్చర్యపరి చాయి.పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమై, అమరవీరుల త్యాగాలను స్మరించారు. పోలీస్‌శాఖలో వినియోగిస్తున్న ఆధునిక సాం కేతిక పద్ధతులను విపులంగా వివరిం చారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్ టీమ్ ఇన్‌స్పెక్టర్ నరేష్,ఐటీ కోర్ టీమ్ హేమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తప్పవు

### నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 28 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలి, ఎక్కడా అవకతవకలు చోటు చేసుకోరాదు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో స్థానిక అవసరాల మేరకు ఇసుక వినియోగం పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ పి. అమరేందర్‌తో కలిసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామంలో ఉన్న రెండు ఇసుక రీచ్‌లకు సంబంధించి అధికారులు సమర్పించిన నివేదికలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. తాడూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీచ్‌లను కొనసాగించాలన్న ప్రతిపాదనలను కూడా ఆయన పరిశీలించారు. ఇసుక రవాణా మరియు నిల్వ విషయంలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ %ా%. జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత వాహనాలను సీజ్ చేసి వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుకను చట్టవిరుద్ధంగా తవ్వడం లేదా రవాణా చేయడంలో పాల్గొనే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీసు మరియు మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణ పనులకు ఇసుక కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇసుక సరఫరా సమయానికి జరగడానికి ప్రతి మండలంలో అందుబాటులో ఉన్న రీచ్‌లను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

ఇసుక రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారానే అనుమతించాలనీ, ఎన్ని టిప్పర్లు ఏ ప్రాంతానికి ఇసుకను తరలిస్తున్నాయో వివరాలు స్పష్టంగా నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా అనుమతులు ఇవ్వడం వలన పారదర్శకత పెరుగుతుందని, అక్రమ రవాణా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.ఇసుక రవాణా వ్యవస్థ నియంత్రణలో ఉండాలని, ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగా అందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని సూచించారు. ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షణ బలపరచాలని, ప్రతి టిప్పర్ కదలికపై సిస్టమ్ ద్వారా పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా సాగితే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణ, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి, జిల్లా భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి, టీజీఎండిసి మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు





**మణుగూరు అక్టోబర్ 28 (నినాదం):** ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా పేదల పెన్నిధిగా జెబ్బు లిపులిగా పేరున్న రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మణుగూరు మండలంలో అంబరాన్నంటే న సంబరాలు మారుమోగిపోయింది. మంగళవారం మణుగూరులో 1000 మందితో భారీర్యాలీ నిర్వహించి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేకులు కట్ చేసుకుని స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహిస్తూ డీజే బాక్సులతో మణుగూరు పట్టణం దద్దరిల్లిపో యింది. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీనన్న నీ అద్భుతమైన నాయకత్వం మా జీవితాలకు వెలుగును నింపిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నువ్వు అందించిన సహాయం నువ్వు చూపిన మార్గం మా జీవితాలు ప్రకాశవంతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. నీ జన్మదినం రోజు న మీకు ప్రత్యేక శుభాకాంక్షలు పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. మీరు సమాజానికి ఇచ్చిన సేవ ఒక దీపస్తంభంలాంటిది,ఈజన్మదినం మరింత ప్రకాశవంతమైనదిగా మాకు కావాలని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మీ ఆరోగ్యము,సుఖం కోసం ప్రార్థిస్తున్నాము. మీరు అందించిన సేవలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతిఒక్క పౌరుల మనసులో మెదులుతూనే ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలో మీరు చేసిన ప్రజా సేవ మా కోసం ప్రేరణ ఈ ప్రత్యేక రోజున మీకు కృతజ్ఞతగా ఎన్నో శుభాకాంక్షలు తెలుపుతున్నాము. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మీనాయకత్వం వెలుగు లాంటిది మీరు చూపుతూనే ఉండు హృదయంతో విరాజిల్లే మీ జీవితం మీ జన్మదినం మీ జీవితాంతం మరింత ప్రకాశవంతంగా చేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము. అనంతరం పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది మంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. మణుగూరు ప్రధాన వీధుల్లో డిజె సౌండ్ లతో పట్టణం మొత్తం దద్దరిల్లిపోయింది.

## విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన



**మధిర, అక్టోబర్ 28 (నినాదం):** మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో అక్టోబర్ 28న 33/11 కె.వి నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా, రైతులకు నిరంతర విద్యుత్ అందించేందుకు, పరిశ్రమలకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయిన తర్వాత పరిసర గ్రామాలకు నిరంతర స్థిరమైన విద్యుత్ సరఫరా లభించునుందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మధిర మండలం రాయపట్నం గ్రామంలో కూడా 33/11 కె.వి నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.

## పండితాపురంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేస్తున్న మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, అక్టోబర్ 28(నినాదం):** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు పొంగులేటి ముఖ్య అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగు లేటి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న అభిమానులకు ఈరోజు ఒక పండుగ రోజు అని, పుట్టినరోజులు అందరికీ వస్తాయి, సంవత్సరాలు క్యాలెండర్లు మాత్రమే మారుతుంటాయని, పుట్టినందుకు జీవితంలో ఏదైనా సేవ చేయాలని తపన పడేవాళ్లు కొంతమంది మాత్రమే ఉంటారని, అలాంటి వ్యక్తుల జాబితాలో మన పొంగులేటి శ్రీనన్న అన్నా నాకు ఆపద ఉందని పిలిస్తే ఎక్కడ ఉన్నా మనకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహాయం చేసే వ్యక్తి అని, అభివర్ణించారు. ప్రజల కోసం నిత్యం శ్రమిస్తూ, చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి వ్యక్తిని గుర్తుపట్టి పలకరించుకుంటూ క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ఎవరికి ఏమి కావాలో తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ ముందుకెళ్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు పొంగులేటి అని, నేడు మంత్రిగా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ గతంలో ఎవరు చేయలేని విధంగా భూ సంస్కరణలు చేపట్టి ప్రతి యజమానికి భూమిపై శాశ్వతమైన హక్కు కల్పించే విధంగా సంచలనమైన నిర్ణయాలు తీసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇల్లు లేని పేదలను గుర్తించి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా, ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ప్రతి సోమవారం ఇండ్ల యొక్క స్థితిని బట్టి డైరెక్ట్‌గా ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు వేయడం జరుగుతుందని, ఒక మంత్రి గానే కాకుండా ఒక మహా వ్యక్తిగా దమ్ము ధైర్యం ఉన్న కీర్తిశేషులు దివంగత నేత డాక్టర్ వైయస్సార్ తర్వాత ఇలాంటి వ్యక్తిని చూస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ జక్కంపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి సత్యం, మేకల మల్లికార్జునరావు ఎస్ కే రబ్బానీ పాషా, మేకల మహేష్ బాబుశీలం పుల్లయ్య, గుగులోత్ రవి దే రంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, చల్ల మల్లయ్య, భూక్య నాగేంద్రబాబు పాడబండ్ల ప్రసాదు, బండి లక్ష్మీనర్సు, బండి ఉపేందర్, చల్ల పెద్ద మల్లయ్య, బండి ఎల్లయ్య, జలగం శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, బానోతు లక్ష్మ చింతల వెంకటేశ్వర్లు, బొడ్డు లక్ష్మీనారాయణ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జయహో పొంగులేటి నినాదాలతో హోరెత్తిన నేలకొండపల్లి




**పాలేరు అక్టోబర్.28( నినాదం):** నేలకొండపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ముందుగా గ్రామంలో భారీ బైక్ ర్యాలీ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,శ్రీనన్న అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.పాలేరు ప్రజల పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని ఆయన తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,నాయకులు కుక్కల హనుమంతరావు,నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు,మామిడి వెంకన్న,జెర్రిపోతులసత్యనారాయణ,బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు,నంబూరి రామా రావు, మైసా శంకర్,గుండా బ్రహ్మం, జెర్రిపోతుల అంజని, యడవల్లి నాగరాజు, కట్టెకోల నాగార్జున, వాకా శ్రీనాద్,చిట్టెంచెట్టి వెంకటేష్,ఎర్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్, ఫీజ్‌రియంబర్స్‌మెంట్ ప్రభుత్వం విడుదల చేయాలి

### ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా
### రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటికొండ ప్రశాంత్ యాదవ్



**కల్వకుర్తి, అక్టోబర్ 28 (నినాదం) :** పెండింగ్ ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటికొండ ప్రశాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని చేపట్టిన ధర్నాకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటికొండ ప్రశాంత్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90% మంది విద్యార్థులు SC,ST,BC బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారు .కానీ ఈ ప్రభుత్వం సుమారు 8600 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారన్నారు.రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరూ ఈ స్కాలర్షిప్ విషయంలో స్పందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ కు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్, నగర సంయుక్త కార్యదర్శి హరి కృష్ణ, శివరాం శ్రీకాంత్, మోహన్ కార్యకర్తలు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ నన్న నన్ను క్షమించండి

### విద్యార్థిని ఆత్మహత్యాయత్నం
### సూసైడ్ నోట్ కలకలం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 28 ( నినాదం):** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ గర్ల్స్ హాస్టల్లో విద్యార్థిని సూసైడ్ నోట్‌రాసి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన కలకలం రేపింది వివరా ల్లోకి వెళితే.. కొల్లాపూర్ నియోజక వర్గం మొలచిం తలపల్లికి చెందిన స్వూర్తి (21) జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతోంది. మంగళవారం హాస్టల్లో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. సమయానికి హాస్టల్ వార్డెన్ లేకపోవడంతో తోటి స్నేహితులు చూసి హాస్టల్లో ఉండే వారికి సమాచారాన్ని ఇచ్చారు. వెంటనే విద్యార్థి నిని108 వాహనంలో జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మూడు పేజీల సొసైటీ నోట్ రాసి ఆత్మ హత్యయత్నానికి ప్రయత్నించింది ప్రథమ సమాచారం ప్రకారం ప్రేమ వివాహారమే అని తెలు స్తుంది ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నామినేషన్ వేసిన మాటేటి



**ఖమ్మం, అక్టోబర్ 28(నినాదం):**చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 -28 కు ఈనెల 16 న జరగబోయే ఎన్నికలలో కురివెళ్ల ప్రవీణ్ కుమార్ , గొడవర్తి శ్రీనివాసరావు ల ప్యానల్ నుండి సెంట్రల్ ఈసీ మెంబర్గా పోటీ చేస్తున్న మాటేటి కిరణ్ కుమార్ మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో కొప్పు నరేష్, చిన్ని కృష్ణారావు,చెరుకూరి కృష్ణమూర్తి, గుర్రం ఉమామహేశ్వరరావు, గొడవర్తి నాగేశ్వరరావు, కాంతారావు, తూము లక్ష్మీనారాయణ, బాదే రవి, పొట్ల రామనాథం, వంగవీటి హరీష్, నేరెళ్ల శేషగిరి, మేడపైన లింగయ్య వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు మాటేటి రామారావు, మాటేటి నాగేశ్వరావు,మాటేటి రాకేష్ ప్రముఖులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్‌వోసి అందజేత



**ఖమ్మం, అక్టోబర్ 28, (నినాదం):**గత కొన్ని రోజుల నుంచి తలకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న రఘునాధ పాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్‌కు చెందిన భూక్య ఉపేంద్ర ఎల్‌వోసి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన ఎల్‌వోసి రూ.2,50,000 చెక్కును వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మం జూరైన నగదు చెక్కును మంగళవారం బాధితురాలికి అందజేసిన తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ బాధితురాలు చెక్కు అందజేసిన సందర్భంగా వారి ఇరువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### టపాల గూడెం బస్తీ దావఖానను
## తనిఖీ చేసిన డిఎంహెచ్‌వో




**ఖమ్మం, అక్టోబర్ 28(నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతీ బాయి టపాలగూడెం ( మల్లెమడుగు ) బస్తీ దవాఖానను సందర్శించారు. దవాఖానలో పేషంట్ ఓ.పి. రిజిస్టర్ తో పాటు ఇమ్యూనైజేషన్ రిజిస్టర్లను పరిశీలించారు. దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. డాక్టర్, సిబ్బంది పనితీరు గురించి, అందుతున్న సేవల గురించి, ఇస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు. ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో వుండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయపాలన పాటించాలని,సిబ్బంది చురుగ్గా వుండాలని,హాస్పటల్ వాతావరణాన్ని ఆహ్లాదంగా ఉంచాలని, పేషంట్ల సేవల కోసమే మనం విధులు నిర్వర్తిస్తున్నామని, విధుల్లో నిర్లక్ష్యం పనికిరాదని, రిపోర్టను ఆన్లైన్, ఆఫ్లైన్‌లో ఆలస్యం చేయకుండా పంపించాలని, మందులను సరైన విధంగా భద్రపరచాలనితెలిపారు.అనంతరం మల్లెమడుగు ఆమ్ సెంటర్ ను సందర్శించి మెడికల్ ఆఫీసర్‌కు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## లా స్పాట్ అడ్మిషన్లకు అనుమతి ఇవ్వాలని వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం) :** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రామావత్‌లాల్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నతవిద్యాశాఖ మండలి చైర్మన్ కృష్ణారెడ్డికి తెలంగాణ యూనివర్సిటీలోని ఖాళీగా ఉన్న లా సీట్ల భర్తీకి అనుమతి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రామావత్‌లాల్‌సింగ్ మాట్లా డుతూ తెలంగాణ యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న లా అడ్మిషన్లను భర్తీ చేయడం తో నిజామాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతంలో లా చదువుకునే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. దీనికి ఉన్నత విద్యా శాఖ మండల చైర్మన్ సానుకూలంగా స్పందించి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు.

## కేజీబీవీలో పోస్టుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్

### నాగర్ కర్నూల్ జిల్లా డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 28 (నినాదం)** నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులు భర్తీకి మెరిట్ జాబితా నుండి 1:3 నిష్పత్తి బుధవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు డిఈఓ రమేష్ కుమార్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కేజీబీవీలో 6అకౌంటెంట్లు, 2 ఏఎన్ఎం, యుఆర్ఎస్ లో 1 అకౌంటెంట్ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో నిర్వహించిన పరీక్షలో మిగిలిన అభ్యర్థులతో మెరిట్, రోస్టర్ ప్రకారం ఖాళీలు భర్తీ ప్రక్రి యను జిల్లా కలెక్టర్ ఆమోదంతో నియమించను న్నట్లు తెలిపారు. ఎందుకు అనుగుణంగానే 1:3 పద్ధతిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం బుధవారం అక్టోబర్ 29న ఉదయం 10.30గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని డీఈవో రమేష్ కుమార్ సూచించారు. అభ్యర్థుల 1:3 నిష్పత్తి జాబితా వెబ్సైట్, కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రదర్శించినట్లు ఆయన పేర్కొన్నారు.

## బండారి గాంధీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి బర్త్‌డే వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్28(నినాదం):** తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గాంధీ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండల పరిధిలోని 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ బేరియం తండా గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హాజరై శీనన్న జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్, పి.కుమార్, ఆర్టీసీ రాజు, మాజీ జెడ్పీటిసి పరంజ్యోతి ఇంద్రనిల్, భరత్, ఆనంద్, జి.రామకృష్ణ, నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

### బైక్ ర్యాలీలతో హెూరెత్తిన ఉమ్మడి ఖమ్మం జిల్లా
### రక్తదాన, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ ఆర్‌ఆర్‌ఆర్





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 28(నినాదం):** వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.. తరించే నీవాళ్ల.. స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పలవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హెూరెత్తించారు. పురవీధులన్నీ శ్రీనివాసరెడ్డి కటౌట్లు, ప్లెక్సీలు, భారీ హోర్డింగ్‌లతో నిండిపో యాయి.రక్తదానశిబిరాలు, అన్నదాన కార్యక్ర మాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

**ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో....**
మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపుకార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయా కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘు రాంరెడ్డి హాజరై కేక్‌కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

**ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా....**
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం, నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదానం, తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్‌లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వ ర్యంలో అన్నదానంనిర్వహించారు.ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలోని శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్య ప్పస్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్‌లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్‌కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాద్‌బాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

**కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం**

**మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష**




**అమరావతి, అక్టోబర్ 28 (నినాదం):** మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రు లు, ఎమ్మెల్యేలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకా రాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అం డగా ఉండాలని సూచించారు. మం త్రులు, ఎమ్మె ల్యేలు, కార్యకర్తలంతా అందుబా టులో ఉండాలన్నారు. కూ టమి కార్యకర్తలు సహాయ కార్యక్ర మాల్లో పాల్గొనాలని కోరారు. అవసర మైతే కేంద్ర సాయం కూడా కోరతామ న్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్య మని పేర్కొన్నారు. రాత్రికి మచిలీ పట్నం- కళింగపట్నం మధ్య తుపా ను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొ బైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికా రులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రు లు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మంగ ళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహిం చారు. తుపాన్ కారణంగా రెండ్రో జులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అం దించాలని నేతలకు సీఎం పిలుపు నిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచిం చారు. తుపాను ప్రభావిత ప్రాంతా లకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాల న్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచ ించలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందే శాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పా రు. పంటలను మునకనుంచి కాపా డేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటు న్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భి ణులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహ రిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నా మని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవ కాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆ ర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థా యిలో మోహరించామన్నారు. సముద్రం లో వేటకు వెళ్లిన మత్స్యకా రులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడిం చారు. దాదాపు 39 నియోజకవ ర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేర్కొన్నారు.

# పత్తిరైతులకు శుభవార్త

**నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు**

**పత్తి కనీస మద్దతు ధర**

**రూ.8,100గా నిర్ణయం**

**వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు**



**అమరావతి,అక్టోబర్28(నినాదం):** రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధ వారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభు త్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశిరచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయా లని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవ రూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నా యుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్ల తో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారు లను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామ న్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

# తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చర్యలు

**సహాయాక చర్యలపై సీనియర్ అధికారి శశిభూషణ్ కుమార్**

**కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలన**





**విజయవాడ,అక్టోబర్28(నినాదం):** సాంకేతిక పరిజ్ఞానంతో తుపానును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి, శశిభూషణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తో కలసి కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించి, జిల్లావ్యా ప్తంగా చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. విపత్తు ఎదుర్కోవడానికి అవసరమైన జేసిబి, ట్రాక్టర్లు, యంత్రాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ... గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, కీలక శాఖల సిబ్బంది తుపాను ప్రతిస్పందన చర్యలలో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. అన్ని వసతులతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారని, క్షేత్రస్థాయి యంత్రాంగమంతా సమర్థ వంతంగా పనిచేస్తోందని చెప్పారు. అవసరమైన యంత్రాలు, సామాగ్రి అందుబాటులో ఉన్నా యని, ఆస్తి ప్రాణ నష్టాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. ఇది తీవ్ర తుపాను అని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఏర్పాట్లు, చర్యలపై తమ ఫీడ్ బ్యాక్ ఇవ్వొచ్చని చెప్పారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... అవేర్ వెబ్సైట్ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నా మని చెప్పారు. ఇప్పటికే తుపాను ముప్పు పొంచి ఉన్న గ్రామాల, ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని చెప్పారు. వర్షపు నీరు రోడ్లపై నిలవ కుండా కాలువల్లోని నీటిని నియంత్రిస్తున్నామని, బుడమేరుపై దృష్టి సారిస్తు న్నామని చెప్పారు. మంగళవారం నగరంలో భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో నగరవాసులు బయట తిరగవద్దని, దుకాణాలు మూసి ఉంచాలని సూచిం చారు. రైతులు పంట కోతలు కోయరాదని, మత్స్య కారులు సము ద్రంలోకి వెళ్ళవద్దని సూచించారు.

# దూసుకువస్తున్న మొంథా తుఫాన్

**కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం**

**తీరం దాటే సమయంలో భారీగా ఈదురు గాలులు**

**గంటకు 90 నుంచి వంద కి.వీరీ వేగంతో ప్రచండగాలులు**



**విశాఖపట్నం,అక్టోబర్ 28(నినాదం):** బంగాళా ఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపా నుగా బలపడిరది. ఈ మేరకు విశాఖలోని వాతావ రణ కేంద్రం వెల్లడిరచింది.గంటకు 15 కి.వీరీ వే గంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కది లిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.వీరీ, కాకినాడకు 270కి.వీరీ, విశాఖప ట్నానికి 340 కి.వీరీ దూరంలో తుపాను కేంద్రీ కృతమైనట్లు వాతా వరణ కేంద్రం పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోం దని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం -కళింగ పట్నం మధ్య కాకినాడ సవిరీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడిరచింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.వీరీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వే గంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపా ను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహా యక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90%-%110 కివీరీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విప త్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవ నున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు. తీవ్ర తుఫానుగా రూపాం తరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లో లంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడు తున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుం చి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తు న్నారు.

**మొంథా తుఫాను.. ఆ ప్రాంతాల్లో కరెంట్ కట్!**

**అమరావతి, అక్టోబర్ 28:** మొంథా తుఫాను ప్రభావంపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.ప్రాణనష్టం లేకుండా ఆస్తినష్టం ఎక్కువ జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు, సహాయక చర్యలు, పునరావాసం, నష్టం అంచనా అనే అంశాలపై అధికారులు ఫోకస్ పెట్టాలని తెలిపారు.కాల్వలు, చెరువులకు గండిపడకుండా చూడండి. నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండండి. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయండి. రిలీఫ్ క్యాంపులకు తరలించండి. తుఫాను ప్రభావం వల్ల కరెంట్ కట్ చేయాల్సి రావచ్చు. ముందుగానే ప్రజలకు క్యాండిళ్లను సరఫరా జరిగేలా చూడండి. తీరం దాటిన తర్వాత కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.. అలెర్టుగా ఉండండి. పునరావాస శిబిరాల్లో ఉండేవారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలి. అధికారులు-ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి. సమస్య ఉందనుకున్న ప్రాంతాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండాలి. క్షేత్ర స్థాయిలో ప్రజా ప్రతినిధులు ఉంటే.. ప్రజలకు భరోసా ఇచ్చినట్టు అవుతుంది. భారీ వర్షాల వల్ల పడే నీరు నిల్వ ఉండకుండా.. కాల్వలు, డ్రైన్ల ద్వారా నీటిని బయటకు పంప్ చేయాలి.విజయవాడ, ఏలూరు, భీమవరం వంటి ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపం అనేది ఉండకూడదు. తుఫాన్ ప్రభావిత జిల్లా కలెక్టర్లు ప్రతి గంటకూ తుఫాన్ బులెటిన్ రిలీజ్ చేయాలి. మీడియాకు వాస్తవ పరిస్థితిని వివరించాలి. తప్పుడు సమాచారం.. ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసే రాకుండా జాగ్రత్తలు తీసుకోండి. రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలి. రైతులకు తుపాన్ అలెర్టులు ఎప్పటికప్పుడు చేరేలా చూడాలి. పంట నష్టంపై ప్రాథమిక, పూర్తి స్థాయి అంచనాలను రూపొందించుకునే దిశగా ఫోకస్ పెట్టాలి. మొంథా తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేసుకుని జాతీయ రహదారులపై రాకపోకలను నిలపాలి. రహదారులపై రాకపోకలు నిలపాల్సిన పరిస్థితే వస్తే%ొ% సమాచారాన్ని ముందుగానే సమాచారం అందివ్వాలని అన్నారు.

# తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

**అప్రమత్తం అయిన జిల్లా అధికార యంత్రాంగం**

**వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు హెచ్చరిక**



**కాకినాడ,అక్టోబర్28(నినాదం):** మొంథా తుపా ను ప్రభావంతో ఏపీవ్యాప్తంగా తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతల ప్రజలను పునరావాస శిబిరాల కు తరలించారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా విస్తా రంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలు మండలాల్లో ఈదురు గాలులు వీస్తున్నాయి. సాయంత్రం నుంచి గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మహేశ్ కుమార్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో కెరటాల ఉధృతి మరింత పెరిగింది. ఈ ప్రభావంతో ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు ధ్వంసమైంది. తుపాను ప్రభావంతో విశాఖ జిల్లాలో రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. పలు చోట్ల చెట్లు నేలకూలాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని అధికారులు సూచించారు. ప్రజలు అవసర మైతే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి మండలం పారాది వద్ద వేగావతి నదిపై కాజ్‌వేపై నుంచి నీరు ప్రవహిస్తోంది. ఆనందపురం-అనకాపల్లి జా తీయ రహదారిపై నీటమునిగిన సర్వీసు రోడ్డు బొబ్బిలి మండలం పారాది వద్ద వేగావతి నదిపై కాజ్‌వేపై నుంచి పారుతున్న నీరు విశాఖ పట్నంలోని 13వ వార్డులో చెట్టు కూలింది. గుం టూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడు తున్నాయి. తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, కాకుమాను, ప్రత్తిపాడు, పెది నందిపాడు, తాడికొండ, తుళ్లూరు, మేడికొం డూరు మండలాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 72 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. జీఎంసీ పరిధిలోని మూడు నియోజకవర్గాలను ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు పర్యవేక్షిస్తున్నారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా వర్షా లు కురుస్తున్నాయి. జిల్లాలో అధికార, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. నిజాంపట్నం హార్బర్‌లో ఐదో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ల ద్దని అధికారులు హెచ్చరించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తు న్నాయి. నరసరావు పేట, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, గురజాల సహా పలు చోట్ల వానలు పడుతున్నాయి. తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా రాత్రి నుంచి మోస్తరు వర్షం కురు స్తోంది. తీరప్రాంత గ్రామాలు, పర్యాటక ప్రాంతాల్లో పోలీసులు పహారా కాస్తున్నారు. నెల్లూరు జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తు న్నాయి. పలుచోట్ల భారీ, కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు పడుతున్నాయి. కృష్ణపట్నం పోర్టులో ఐదో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. నెల్లూరు తీరంలో అలలు ఎగసి పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. తుపాను కారణంగా విశాఖకు వచ్చే 16 రైళ్లు రద్దయ్యాయి. ఇండిగో, ఎయిరిండియా విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. తుపాను సహాయక చర్యల కోసం తూర్పు నౌకాదళం సన్నద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావం కనిపిస్తోంది. ఇప్పటికే కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ జిల్లాల్లోనూ పలుచోట్ల చిరుజల్లులు మొదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 233 మండలాలు, 1,419 గ్రామాలు, 44 మున్సిపాలిటీలపై తుపాను ప్రభావం ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 2,194 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. 3,465 మంది గర్భిణీలు, బాలింతల సంరక్షణకు అధికారులు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపింది. 19 జిల్లాల పరిధిలోని 54 రెవెన్యూ డివిజన్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. జిల్లాల్లో కమ్యూనికేషన్ కోసం 16 శాటిలైట్ ఫోన్లు, 35 డీఎంఆర్ సెట్లు ఏర్పాటు చేశామని తెలిపింది. 11 ఎన్డీఆర్ఎఫ్ 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు పేర్కొంది.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

కార్పొరేట్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | **1. శ్రీమతి నాగవర్ధన దంద్రుబోలు ...రుణగ్రహీత, 2. శ్రీ ఏడుకొండలు దంద్రుబోలు ...సహ-రుణగ్రహీత,** ఇరువురి నివాసం: డి.నెం. 38-52, రామచంద్రా నగర్, చినగంజం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523135. **రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000243.** | 06-10-2025 | 23/10/2025 & 11-10-2025 నాటికి రూ. 7,28,126/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** బాపట్ల జిల్లా, అమ్మనబ్రోలు ఉప జిల్లా, చినగంజాం మండలం, కొత్తపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, కొత్తపాలెం గ్రామం, డి.నెం. 582లో 242 చ॥గ॥ల స్థలంతో పాటు 326.4 చ॥అ॥ల ఆర్‌సిసి డాబా ఇంటి డోర్ నెం. 1-48 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అడదాడి చెక్కయ్య స్థలం, దక్షిణం: పంచాయితీ రోడ్డు, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: దంద్రుపోలు నాగేశ్వరరావు స్థలం. | | |
| 2 | **1. శ్రీ కోటేశ్వర రావ్ నిడమనూరి ...రుణగ్రహీత, 2. శ్రీమతి శ్రీలక్ష్మి నిడమనూరి ...సహ-రుణగ్రహీత,** ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం. 303, సుజనాస్, సాయి బాలాజీ నిలయం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ - 500049, సుజనాస్ సాయిబాలాజీ నిలయం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, అర్బన్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500045. **రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000050.** | 06-10-2025 | 23/10/2025 & 09-10-2025 నాటికి రూ. 25,22,886/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఆస్తి షెడ్యూల్: ఎస్.ఆర్.ఓ. గుంటూరు పరిధి మరియు గుంటూరు కార్పొరేషన్ పరిధిలో, గుంటూరు జిల్లా, గోరంట్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న డివిజన్ నెం. 476, 477 లో ఉన్న 200 చ॥గ॥ల భూమిని కలిగి ఉన్న ఖాళీ ప్లాట్ నెం. 717 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 718, పడమర: ప్లాట్ నెం. 716, ఉత్తరం: ఇతరులకు చెందిన ఆస్తి. | | |
| 3 | **1. శ్రీ షేక్ మస్తాన్ వలి ...రుణగ్రహీత, 2. శ్రీమతి మస్తాన్ బీ షేక్ ...సహ-రుణగ్రహీత,** ఇరువురి నివాసం: 14-42, బెస్తా వారి వీధి, గుంటూరు, చిలకలూరిపేట, అర్బన్, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522616. **రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000001376.** | 06-10-2025 | 23/10/2025 & 09-10-2025 నాటికి రూ. 11,29,070/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఆస్తి షెడ్యూల్: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మం॥, పురుషోత్తమపట్నం గ్రా॥, ఆర్ఎస్ నెం. 56/1లో 84.21 చ॥గ॥లు లేదా 70.39 చ॥మీ॥ల స్థలంలో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనము 540 చ॥అ॥లు మరియు ఎసిసి షీట్ షెడ్ 1వ అంతస్తులో 270 చ॥అ॥ల నిర్మాణం కలిగిన అసెస్‌మెంట్ నెం. 1020004087, డోర్ నెం. 14-42/1,2, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి మరియు తడిబోయిన అంజయ్య ఆస్తి యొక్క కామన్ గోడ, దక్షిణం: ఈ ఆస్తి మరియు తడిబోయిన వీరయ్య ఆస్తి యొక్క కామన్ గోడ, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: ఈ ఆస్తి మరియు గొల్ల వెంకయ్య ఆస్తి యొక్క కామన్ గోడ, గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేసుకుంటున్నాము" | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది: 29.10.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీమతి భవాని పలిపాముల ...రుణగ్రహీత, 2. శ్రీ రవి పలిపాముల ....సహ-రుణగ్రహీత,** నివాసం: ఇంటి నెం. 2-133, కొప్పాక గ్రా॥, కొప్పాక పంచాయతీ, పెదవేగి మం॥, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534003. **రుణ ఖాతా నెం. AP/VWD/ELRU/A000000132.** | 10/07/2025 రూ. 8,70,000/- | 27-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రస్తుతం ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, ఎస్ఆర్ఓ వట్లూరు, కొప్పాక పెదవేగి మం॥, కొప్పాక గ్రామ పంచాయతీ, అసెస్‌మెంట్ నెం. 322, డోర్ నెం. 2-133, ఆర్ఎస్ నెం. 735-2 వద్ద 144 చ॥గ॥లు లేదా 120.40 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో కూడిన ఆర్.సి.సి. భవనము యొక్క భూమి, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిమెంట్ రోడ్డు, దక్షిణం: పిలకజుట్టు రంగారావ్ కు చెందిన స్థలం, పడమర: గద్దల చిలకమ్మ కు చెందిన స్థలం, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, విస్తీర్ణము: 144 చ॥గ॥లు. | | |
| 2 | **1. శ్రీ అనిల్ భాస్కర్ ఈద ...రుణగ్రహీత, 2. శ్రీమతి సోని మారుమూడి ....సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 3-104, గోపవరం గ్రా॥, కైకలూరు మం॥, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521333. **రుణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000171.** | 16/07/2025 రూ. 10,54,236/- | 28-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కృష్ణా జిల్లా, కైలూరు ఎస్.ఆర్.ఓ. పరిమితులు, గోపవరం గ్రామ పంచాయతీ, గోపవరం గ్రామం, ఆర్. సర్వే నెం: 240-4, (ఎల్.పి.ఎం. నెం. 380), డోర్ నెం: 3-104 మరియు అసెస్‌మెంట్ నెం: 350, 242 చ॥గ॥ల విస్తీర్ణం, ఆర్.సి.సి. స్థలంతో పాటు భవనం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: సరిహద్దులు: ఉత్తరం: గెద్దాడ చిన్న అననేయులు ఆస్తి, దక్షిణం: కాగితాల రమేష్ ఆస్తి, తూర్పు: పంచాయతీ రోడ్, పడమర: పంచాయతీ రోడ్డు. | | |
| 3 | **1. శ్రీ శ్రీనివాసరావ్ పుట్టి ...రుణగ్రహీత, 2. శ్రీమతి వెంకట శివ కుమారి పుట్టి ....సహ-రుణగ్రహీత,** నివాసం: ఇంటి నెం. 2-95-1, లక్ష్మిపురం, లక్ష్మిపురం, పెదవేగి మం॥, ఎంపియుపి స్కూల్ దగ్గర, ఏలూరు జిల్లా, రూరల్, పెదవేగి, ఆంధ్రప్రదేశ్ - 534450. **రుణ ఖాతా నెం. AP/VWD/ELRU/A000000291.** | 23-06-2025 రూ. 17,58,235/- | 28-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు ఉప జిల్లా, పెదవేగి మండలం, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ, పెదవేగి రెవెన్యూ గ్రామం, ఆర్.ఎస్. నెం. 708/8, డోర్ నెం. 1-192, అసెస్‌మెంట్ నెం. 192, 290 చ॥గ॥ల స్థలం విస్తీర్ణంలో తొలగించబడిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గుడ్ల రంగారావు మరియు గుడ్ల ఆంజనేయులు భవన స్థలం, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: జిల్లా పరిషత్ రోడ్డు, ఉత్తరం: మార్గాని వెంకటేశ్వరరావు భవన స్థలం. | | |
| 4 | **1. శ్రీ కిరణ్ తాళ్ళూరి ...రుణగ్రహీత, 2. శ్రీ రాహుల్ తాళ్ళూరి ....సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 11-167, పెదకూరపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522402. **రుణ ఖాతా నెం. AP-GNT-GNTR-A000000009 & AP/GNT/GNTR/A000000473.** | 17-06-2025 రూ. 13,94,413/- | 24-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** గుంటూరు జిల్లా, నరసరావ్‌పేట రిజిస్ట్రేషన్ జిల్లా, పెదకూరపాడు సబ్ జిల్లా, పెదకూరపాడు మం॥, పెదకూరపాడు గ్రా॥, పెదకూరపాడు గ్రామ పంచాయతీ ఏరియా, పెదకూరపాడు గ్రామ పంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నెం. 2567, కొత్త డోర్ నెం. 13-187, పాత డోర్ నెం. 11-167 వద్ద 192 చ॥గ॥లు లేదా 160.53 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి డాబా ఇంటి డోర్ నెం. 193/1బి, అన్ని ఈజ్‌మెంట్ మక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: యంపోగు ద్వారక కు చెందిన ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: ఇసుకల అశీర్వాదం కు చెందిన ఇల్లు, ఉత్తరం: కంచర్ల దాసు కు చెందిన ఇల్లు. | | |
| 5 | **1. శ్రీ దినేష్ కుమార్ మెరుగు ...రుణగ్రహీత, 2. శ్రీమతి సుజాత మెరుగు ....సహ-రుణగ్రహీత,** నివాసం: డోర్ నెం. 2/3, రామన్నపూడి, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521322. **రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000185.** | 23-06-2025 రూ. 7,57,646/- | 24-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కృష్ణా జిల్లా, గుడివాడ, రామన్నపూడి గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద ఆర్.ఎస్. నెం. 69/2 లో 299.58 చ॥గ॥లు లేదా 250.44 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఆర్‌సిసి భవనము డోర్ నెం. 1-164, అసెస్‌మెంట్ నెం. 164, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మాతంగి విమళ మరియు మెరుగు సుజాత ఆస్తి - 60.0 అడుగులు, దక్షిణం: అంగన్‌వాడీ స్కూల్ ఆస్తి - 39.0 అడుగులు, పడమర: రోడ్డు - 68.2 అడుగులు, ఉత్తరం: మెరుగు అజంతా బాబు ఆస్తి - 43.9 అడుగులు. | | |
| 6 | **1. శ్రీ బుసిరాజు కస్సి ...రుణగ్రహీత, 2. కుమారి భాగ్యలక్ష్మి బుసిరాజు ....సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 62, కాశిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522436. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000002** | 17-06-2025 రూ. 3,85,248/- | 24-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** గుంటూరు జిల్లా, పెదకూరపాడు మం॥, కాశిపాడు గ్రా॥ మరియు పంచాయతీ వద్ద 72.6 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని సరిహద్దు నెం. 17/3లో నిర్మాణంలో ఉన్న 360 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆముదాల పాములమ్మ ఆస్తి, దక్షిణం: మల్లెల శివరామయ్య ఆస్తి, పడమర: సర్కార్ బజారు, ఉత్తరం: కార్యనిర్వాహకుడి మిగిలిన ఆస్తి. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,
తేది: 29.10.2025
(అధీకృత అధికారి),
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !

ఎడిటోరియల్

ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజాగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు.గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్దం చేశారు. కానీ బీజేపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఏపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్లించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్స్ అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

# కేంద్ర ప్రభుత్వానిది దివాళాకోరు విధానం

### ఎల్ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర

### టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన



**విజయవాడ,అక్టోబర్28(నినాదం):** ఎల్ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడు కోవచ్చుని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారులకుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం తమ సంఘం కృషి చేస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో బందీగా మార్చడంలో మోడీ సఫలమయ్యారని విమర్శించారు.

ఇదిలావుంటే ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిందేనని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదానీకి మేలు చేసేందుకు ఎల్ఐసిని బలిచేస్తున్నారని అన్నారు.

# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

### పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల

### మరింతగా తగ్గుతుందన్న అంచనాలు



**హైదరాబాద్,అక్టోబర్28 (నినాదం):** దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగు తోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రాయాలు తొలగిపోయా యని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదుపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# పత్తి రైతుకు కపాస్ కష్టాలు



పత్తి అమ్మకాల కోసం కేంద్రప్రభుత్వం కొత్తగా తెచ్చిన కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా తయారైంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాలకుపైగా పత్తి సాగువుతుంది. చేతికొచ్చిన పంటను మార్కెట్లో విక్రయించుకోవాలంటే ముందుగా రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. ఇందులో రైతు పేరు, ఊరు, సర్వే నంబరు, సాగుచేసిన పంటల విస్తీర్ణం తప్పనిసరి నమోదు చేయాల్సి ఉంటుంది. తేమ 12శాతం దాటితే సీసీఐ అసలు కొనుగోలు చేయదు. తేమ శాతమే ప్రతిబంధకంగా మారుతుందనుకుంటే ఈ ఏడాది కొత్తగా కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలనే నిబంధన రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి నిబంధనలు విధించడంతో రైతులు నష్టపోయే అవకాశం ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.
ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్య ఉంది ఆసిఫాబాద్ భూపాల్ పల్లి ఆదిలాబాద్ నిర్మల్ కొత్తగూడెం ములుగు నాగర్ కర్నూల్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఫోన్ సిగ్నల్స్ సరిగా పనిచేయవు. పింఛన్లు, రేషన్ బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వ సిబ్బంది, డీలర్లు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పత్తినీ ప్రధాన పంటగా రైతులు సాగు చేసుకుంటున్నారు. అనేక మారుమూల ఏజెన్సీ లాంటి మారుమూల ప్రాంతాల్లో కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్‌బుక్ చేసుకోవడమనేది రైతులకు పరీక్షలా మారనుంది. వ్యవసాయ అధికారులు కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా యాప్‌పై సరైన అవగాహన కలగడంలేదని రైతులు పేర్కొంటున్నారు. మారుమూల ప్రాంతాల్లో అనేక మంది నిరక్షరాస్యులైన రైతుల వద్ద స్మార్ట్ ఫోన్‌లు కూడా లేకపోవడంతో స్లాట్ బుకింగ్ రైతులకు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర జిల్లాల వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై సరైన అవగాహనలేక అనేక మంది రైతులు స్లాట్ బుకింగ్ చేయలేక పత్తి విక్రయించలేని పరిస్థితి నెలకొందని కొత్తగా ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.
మార్కెట్‌కు వెళ్లే 24 గంటల ముందు రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అప్పటికప్పుడు విక్రయించే రోజున స్లాట్ బుకింగ్ చేసుకునే వీల్లేదని అధికారులు చెబుతున్నారు. దీంతో స్లాట్ బుకింగ్‌పై అవగాహనలేని రైతులు పత్తి విక్రయాలపై ఆందోళనలకు గురవుతున్నారు. సరైన సిగ్నల్స్ లేకపోవడం, స్లాట్ బుకింగ్‌పై అవగాహన లేకపోవడంతో స్లాట్ బుకింగ్‌పై అనిశ్చితి నెలకొంది. అనేక మంది రైతులకు సంబంధించిన సెల్‌ఫోన్ నంబర్లు మారిపోవడం, కొంతమంది రైతులకు ఫోన్ లేకపోవడంతో వ్యవసాయ కార్యాలయంలో రైతుల ఫోన్ నంబర్లు ఆన్‌లైన్‌లో నమోదు కావడం లేదు ప్రస్తుతం పత్తి విక్రయించేందుకు స్లాట్ బుకింగ్ తప్పనిసరిగా చేయాల్సి ఉంది. సెల్‌ఫోన్ నంబరు వ్యవసాయ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో నమోదై ఉంటేనే స్లాట్‌బుక్ అయినట్లు ఓటీపీ వస్తుంది. వ్యవసాయ కార్యాలయంలో ఫోన్ నంబరు నమోదు కాని రైతులు స్లాట్ బుకింగ్ చేయలేక అయోమయ స్థితిలో ఉన్నారు.నినందనలు సవరించాలి.

**కామిడి సతీష్ రెడ్డి,**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

## వెన్నెల మాసం

కార్తీక మాస తీర్థ స్నానాలు
కౌముది మాస జ్వాలాతోరణాలు
వెన్నెల మాస ఆకాశ దీపాలు
జీవుడి ఆర్తి గీతమే కార్తీకం
కార్తీకం హరిహరాత్మకం
అది అద్వైత ప్రతిపాదకం
దాని స్వభావం సామూహికం
రేయెండలో ఆనంద తాండవం
వెన్నెల వర్షంలో తడిసి ముద్దవడం !

ప్రకృతిలో పరమాత్మ దర్శనాలే..
కార్తీక మాస వన భోజనాలు
సామూహిక కలిమి చెలిమికి..
ప్రేమల నెలవులు తోట విందులు
బాల్య స్నేహాల అల్లరి గురుతులు
చేజారిన జీవన మాధుర్యాలు
తరిగి పోతున్న ఆత్మీయతలు..
అరుదైన కలయికల తావురేవులు
ఏరి పోగు చేసుకునే సందర్భాలు
ఆకు పచ్చని చెట్ల నీడన చేరి..
ఆప్యాయతల కలబోతలు
తీపి జ్ఞాపకాలను తడుముకునే..
తోట విందుల తియ్యటి వడ్డింపులు
వెన్నెల మాసం తేవాలి సౌభాగ్యాలు !

**మధుపాళీ**
**9949700037**

# దూసుకువస్తున్న మొంథా తుఫాన్

### కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం

### తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు

### గంటకు 90 నుంచి వంద కి.మీ వేగంతో ప్రచండగాలులు



విశాఖపట్నం,అక్టోబర్28(ఆర్ఎన్ఎ): బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది.గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.

తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తున్నారు.

# జగమంతా అంతర్జాల మయం !

### (29 అక్టోబర్ "అంతర్జాతీయ అంతర్జాల దినం" సందర్భంగా)

*నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్-ఏఐ యుగం వరకు మానవ జీవనశైలిలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ-మెయిల్, ఫేస్‌బుక్, యూట్యూబ్, గూగుల్, ట్విట్టర్, వాట్స్‌యాప్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి పదాలు చిన్న పిల్లలకు సహితం కంఠస్థం అయ్యాయి. కంప్యూటర్ వ్యవస్థను రిమోట్ కంట్రోల్ ద్వారా అనుసంధానం చేస్తూ సమాచార వితరణ సుసాధ్యం చేయడాన్ని ఇంటర్నెట్‌గా చెప్పుకుంటున్నాం. 'ఇంటర్-కనెక్టెడ్ నెట్‌వర్క్'ను 'ఇంటర్నెట్' అంటున్నాం. ప్రపంచ మానవాళి అరచేతిలో స్మార్ట్‌ఫోన్ రూపంలో వైకుంఠం వెలిసింది. గూగులమ్మ పొట్టలో విశ్వ విజ్ఞానం అంతా దాగి పోయింది. అడిగిందే తడవుగా సమాచారాన్ని మనకు వడ్డిస్తోంది. నేటి "వరల్డ్ వైడ్ వెబ్"ను 1989లో "టిమ్ బెర్నర్ - లీ"లు కనుగొన్నా. పట్నం మేధావి నుంచి పల్లె నిరక్షరాస్యుడి వరకు అందరికీ ఇంటర్నెట్ ఆత్మీయ నేస్తం అయ్యింది. 29 అక్టోబర్ 1969 రోజు తొలిసారి కాలిఫోర్నియా యూనివర్సిటీలో 'చార్లీ క్లైన్'తో కలిసి 'లియొనార్డ క్లీన్‌రాక్' 'ఎల్', 'ఓ' (లాగిన్) అనే ఆంగ్ల అక్షరాలను ఎలక్ట్రానిక్ ఇంటర్నెట్ మెసేజ్ ద్వారా విజయవంతంగా పంపించడం జరిగింది.*

**అంతర్జాతీయ అంతర్జాల దినోత్సవం:**
ఆధునీక మానవుడు అంతర్జాల లేదా ఇంటర్నేట్ సంద్రంలో మునిగి తేలుతున్నాడు. ఇంటర్నేట్ వాడకుండా ఒక గంట గడవడం లేదు. స్మార్ట్‌ఫోన్ మానవ శరీరంలో మరో ఆధునిక అంగం అయ్యింది. స్మార్ట్‌ఫోన్ రాకతో అతి సామాన్యుల ముంగిట్లో కూడా ఇంటర్నెట్ ప్రవేశించింది. మితిమీరిన వాడకంతో ఇంటర్నెట్ దురలవాటు బారిన కూడా యువత, పిల్ల లు పడడం చూస్తున్నాం. అంతర్జాల రాకతో విశ్వ విజ్ఞానం మన అరచేతిలో ఇమిడి పోయింది. విశ్వాన్ని కుగ్రామంగా మార్చిన ఘనత ఇంటర్నెట్ టెక్నాలజీదే అని నమ్ముతున్నాం. అంతర్జాలంతో అసంఖ్యాక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దాని పట్ల జాగ్రత్తగా ఉండని యెడల పలు ప్రమాదకర నష్టాలు కూడా మన అనుభవంలోకి వస్తున్నాయి. అంతర్జాలాన్ని వినియోగిస్తున్న నెటిజెన్లు అనేక ప్రయోజనాలను పొందుతున్నప్పటికీ పలు సందర్భాల్లో ప్రతికూల అనుభవాలు, సైబర్ బుల్లీయింగ్, తిట్ల దండకాలు, అక్రమ వినియోగాలు, అసభ్యకర అవమానకర మాటలను కూడా వినవలసి వస్తున్న వేళ సురక్షిత ఇంటర్నెట్ పట్ల అవగాహన కల్పించాల్సిన అగత్యం ఏర్పడింది. ఆ సృజనశీల ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏట 29 అక్టోబర్ రోజు ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ అంతర్జాల దినోత్సవం (ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే)" పాటించడం 2005 నుంచి ప్రారంభం అయ్యింది.

**జగమంతా అంతర్జాల మయం :**
నేటి 'ఇంటర్నెట్'ను ప్రారంభంలో 'ఆర్పినెట్' అని పిలిచే వారు. నేటి డిజిటల్-ఏఐ యుగంలో ఇంటర్నెట్‌ను "ఇన్ఫర్‌మేషన్ సూపర్ హైవే" అని పిలవాల్సిన స్థితి రావడం చూస్తున్నాం. ఇంటర్నెట్‌ను శోధించడాన్ని 'సర్ఫింగ్' అని, ఇంటర్నెట్ వినియోగదారులను 'నెటిజెన్' అని, వీడియో కాన్ఫరెన్స్‌ను 'వెబినార్' అని పిలుస్తున్నాం. గూగుల్ సహాయంతో ఒక ప్రశ్నకు 0.2 సెకన్లలో సమాధానాలు పొందుతున్నాం. 1971లో ఈ-మెయిల్, 1994లో యాహూ, 1995లో ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్, 1998సో



గూగుల్, 2004లో ఫేస్‌బుక్, 2006లో ట్విట్టర్ అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం గూగుల్‌ను "కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్" అని పిలుస్తున్నాం. అంతర్జాల సంద్రంలో మునిగిన నేటి డిజిటల్ మానవుడు ఎలక్ట్రానిక్ మెయిల్స్, పరిశోధనలు, డైన్‌లోడ్ ఫైల్స్, ఆన్‌లైన్ చర్చలు, ఈ-విద్య, వీడియో గేమ్స్, స్నేహాలు, ఈ-లైబ్రరీ, కృత్రిమ మేధ, ఆర్థిక - బ్యాంకింగ్ సేవలు, సమాచార వితరణ, వర్క్ ఫ్రం హూమ్, విజ్ఞాన బోధన, లాంటి అనేక ప్రయోజనాలను పొందుతున్నాడు. నేడు విశ్వవ్యాప్తంగా 5.56 బిలియన్ల అంతర్జాల వినియోగదారులు, 5.28 బిలియన్ల స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు, ఇంటర్నెట్ వాడుకునే 68 శాతం ప్రపంచ ప్రజలు ఉన్నారు. నేడు అత్యధికంగా చైనాలో 975 మిలియన్లు, భారత్‌లో 806 మిలియన్లు, యూఎస్‌లో 322 మిలియన్ల అంతర్జాల వినియోగదారులు ఉన్నారు. ప్రతి ఏట ఒక మిలియన్ ఇంటర్నెట్ వినియోగదారులు కొత్తగా చేరుతున్నారు. నేడు ఇంటర్నెట్ సగటు వినియోగం 6 గంటల 42 నిమిషాలు, సోషల్ మీడియా సగటు వినియోగం 2 గంటల 16 నిమిషాల సమయం పడుతున్నది. నిత్యం దాదాపు 350 బిలియన్ల ఈ-మెయిల్స్ పంపడం జరుగుతున్నది.

**అందరం ఏకమై సురక్షితంగా అంతర్జాలాన్ని వాడుకుందాం:**
అంతర్జాలం వాడడం తప్పనిసరి అవుతున్న దాని పట్ల కనీస పరిజ్ఞానం, తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరం అవుతున్న వేళ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించుకునే మార్గాలను అవగాహన పరచడానికి 2004 నుంచి ప్రతి ఏట 11 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "సురక్షిత అంతర్జాల దినం" లేదా "సేఫర్ ఇంటర్నెట్ డే"పాటించడం కూడా ఆనవాయితీగా మారింది. నేటి సమాజంలో విద్యాలయాలు, కుటుంబాలు, బంధు మిత్రులు, సహచర వర్గాలు, పౌర సమాజాల్లో సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించాలో ప్రజలకు, విద్యార్థులకు తెలుపవలసిన అవసరం వచ్చింది. ఆన్‌లైన్‌లో గౌరవంగా మాట్లాడడం, సత్ప్రవర్తనతో వినియోగించడం, సహానుభూతి ప్రదర్శించడం, హానికరమైన చర్యలకు దూరంగా ఉండడం లాంటివి మనం ఆచరణలో పెట్టాలి.

**ప్రధాన ఇంటర్నెట్ ఆన్‌లైన్ మోసాలు:**
ఇంటర్నెట్‌తో ఎంతో ప్రయోజనం పొందుతున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అంతర్జాల వలలో చిక్కి జీవితాలు సర్వనాశనం కూడా కావచ్చని మన అనుభవం స్పష్టం చేస్తున్నది. అంతర్జాల వలయంలో అధిక సమయం మునిగితే ఓపిక నశించడం, ఒంటరితనం, నిద్రలేమి, అనారోగ్య సమస్యలు, కంటి చూపుపై దుష్ప్రభావం, ఏకాగ్రత లోపించడం, దుర్వార్తలను ప్రేరేపించడం, అశ్లీల సైట్స్‌తో భవిష్యత్తు సర్వనాశనం, పనిలో శ్రద్ధ తగ్గడం, స్థూలకాయ సమస్యలు, సైబర్ నేరాలు లాంటివి కలుగుతున్నాయి. ప్రధాన దుర్వినియోగాల్లో సైబర్ బుల్లీయింగ్, ఫిషింగ్ స్కామ్, డాటా బ్రీచింగ్, అనధికారిక చొరబాట్లు, మాల్‌వేర్, ఆన్‌లైన్ గ్రూమింగ్, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, ఆన్‌లైన్ ప్రిడేటర్స్, సెక్స్టింగ్, రాన్‌సమ్‌వేర్, సైబర్ క్రైమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు, ఆన్‌లైన్ అప్పుల వేధింపులు, వ్యక్తిగత సమాచారాన్ని దోచేసి వేధించడం లాంటి పలు అంశాల పట్ల తగు జాగ్రత్తగా ఉండడం అనివార్యం అయ్యింది. వీటి పట్ల అవగాహనలేని యెడల పలు చిక్కులను ఎదుర్కోవలసి వస్తుందని తెలుసుకోవాలి.

తగు విధంగా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ ఇంటర్నేట్‌ను సురక్షి తంగా వాడడం నేర్చుకొని భద్రంగా అంతర్జాల వలలో ఆనంద తాండవం ఆడుదాం, విజ్ఞాన వివేకాలను పొందుదాం, ఆన్‌లైన్ మోసగాళ్లకు ముచ్చెమటలు పట్టిస్తూ వారి భరతం పడదాం. ఇంటర్నెట్‌ను విశ్వ మానవాళి ప్రయోజనాలకు వినియోగిస్తూ, అన్ని రంగాల్లో ముందడుగు వేద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# పెద్దల సభలో రైతు గొంతు ఎక్కడ?

### 'పోస్ట్ కార్డు ఉద్యమం'తో ప్రభుత్వాలకు కనువిప్పు!

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే వ్యవసాయ రంగానికి, కోట్లాది మంది రైతాంగానికి దేశ అత్యున్నత చట్ట సభలలో ప్రత్యేక ప్రాతినిధ్యం లేకపోవడంపై ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో తీవ్ర చర్చ జరు గుతోంది. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, వివిధ వృత్తి నిపుణులకు శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్ని కలలో ప్రత్యేక కోటా ద్వారా ప్రాతినిధ్యం కల్పించి నప్పుడు, దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం పెద్దల సభల్లో చోటు దక్కకపోవడం ప్రజాస్వామ్య వైరుధ్యాన్ని స్పష్టం చేస్తోంది. ఈ అంశం ఇప్పుడు "పోస్ట్ కార్డు ఉద్యమం"గా రూపుదాల్చి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక హెచ్చరికగా మారబోతోంది.

**నామినేషన్లలో 'వ్యవసాయం' వర్గం ఎందుకు లేదు?**

మన రాజ్యాంగ నిర్మాణం ప్రకారం, రాష్ట్రపతి రాజ్యసభకు, గవర్నర్లు శాసనమండలికి నామినేట్ చేసే సభ్యులలో కళలు, సాహిత్యం, సైన్స్, క్రీడలు, సామాజిక సేవ వంటి రంగాలకు చెందిన ప్రముఖులకు స్థానం కల్పిస్తున్నారు. అయితే, దేశ జనాభాలో సగానికిపైగా (భారతదేశంలో 53%, తెలంగాణాలో 46%) ఆధారపడిన అతిపెద్ద రంగమైన వ్యవసాయాన్ని లేదా రైతు వర్గాన్ని మాత్రం నామినేషన్ కోటాలో ప్రత్యక్షంగా పేర్కొ నకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. వ్యవ సాయ విధానాలు, రైతు సంక్షేమ పథకాలపై తుది నిర్ణయాలు తీసుకునే చట్ట సభల్లో, క్షేత్రస్థాయి కష్టనష్టాలు తెలిసిన రైతు ప్రతినిధులు లేకపోవడం వల్లనే రైతు బతుకు భారంగా మారుతోం దనేది సామాజిక మాధ్యమాలలో వినిపిస్తున్న ప్రధాన వాదన. "రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు" అనే నినాదం కాగితాలకే, ఎన్నికల ప్రసంగాలకే పరిమితం కావడంపై రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది.

**రైతు ప్రాతినిధ్యం ఆవశ్యకత**

ప్రస్తుతం చట్ట సభల్లో ఉన్న నాయకులలో కొందరు రైతు నేపథ్యం ఉన్నప్పటికీ, వారు గెలిచిన తరువాత పార్టీల సిద్ధాంతాలకు కట్టుబడి ఉండక తప్పదు. దీనివల్ల రైతు సమస్యలు, డిమాండ్లు, వ్యవసాయంపై లోతైన అవగాహన పెద్దల సభల్లో బలంగా వినిపించడం లేదు. అందుకే, రైతు ఉద్యమాలలో చురుకుగా పాల్గొని, వ్యవసాయ రంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న నిజమైన రైతు నాయకులను నామినేట్ చేయాల్సిన అవసరం ఉంది. రైతు ప్రతినిధులు సభల్లో ఉంటే, వ్యవసాయ రంగానికి సంబంధించిన లోతైన అంశాలపై చర్చ జరుగుతుంది. పంటల నష్టపరిహారం, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు, జలవనరుల నిర్వహణ, గిట్టుబాటు ధరల నిర్ణయం, వాతావరణ మార్పుల సవాళ్లు వంటి కీలక అంశాలపై క్షేత్రస్థాయి జ్ఞానంతో కూడిన నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. పెద్దల సభలో రైతు గళం బలంగా వినిపించినప్పుడు మాత్రమే, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు కాకుండా, సామాన్య రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేసే విధానాలు రూపొందుతాయి. ఈ నామినేషన్ల ద్వారా రైతాంగానికి సామాజిక న్యాయం కల్పించినట్లవుతుంది.

**'పోస్ట్ కార్డు ఉద్యమం' పిలుపు: నేరుగా ప్రభుత్వాలకు సవాల్**

రైతుల ప్రత్యేక ప్రాతినిధ్య డిమాండ్‌ను బలంగా వినిపించడానికి సామాజిక మాధ్యమాలలో 'పోస్ట్ కార్డు ఉద్యమం'కు పిలుపునివ్వడం జరిగింది. ఈ ఉద్యమం లక్షలాది మంది రైతులు, రైతు అభిమానుల ఆకాంక్షలకు అద్దం పడుతోంది. ఈ ఉద్యమంలో భాగంగా:
"రైతుల తరపున కూడా రైతు ప్రతినిధులను పెద్దల సభలోకి గవర్నర్ గారి చేత ఎమ్మెల్సీలను, రాష్ట్రపతి చేత రాజ్యసభ సభ్యులను నామినేట్ చేయించాలి" అనే ఏకైక సందేశాన్ని బలంగా వినిపిస్తూ, తమ సమస్యలను, డిమాండ్లను వివరిస్తూ, లేఖలు పంపేందుకు సిద్ధమవుతున్నారు. రాజ్యాంగంలోని నామినేషన్ నిబంధనలను సవరించి, 'వ్యవసాయం' అనే రంగానికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా లేదా 'సామాజిక సేవ' అనే కోటాలో 'రైతుల సేవ'కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ మార్పు తీసుకురావొచ్చని ఈ ఉద్యమం సూచిస్తోంది.

**ప్రభుత్వాలపై చారిత్రక బాధ్యత**

ప్రభుత్వాలు ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని కేవలం ఒక రాజకీయ నిరసనగా కాకుండా, దేశంలో సగానికి పైగా జనాభా ఆకాంక్షగా గుర్తించి, విధానపరమైన మార్పులు తీసుకురావ డానికి ముందుకు రావాలి. రైతులను నిజంగా "రాజు"గా చూడాలంటే, వారికి చట్టసభలలో గౌరవప్రదమైన, నిర్ణయాత్మకమైన స్థానం కల్పించాల్సిన చారిత్రక బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. పారిశ్రామికవేత్తలు, వ్యాపార దిగ్గజాలు సులభంగా పెద్దల సభల్లోకి వస్తున్నప్పుడు, శ్రమ జీవులైన అన్నదాతలకు చోటు దక్కకపోవడం ప్రజాస్వామ్య వైరుధ్యాన్ని సూచిస్తుంది. ఈ మేల్కొలుపుతోనైనా, చట్ట సభలలో రైతులకు తగిన స్థానం దక్కుతుందో లేదో వేచి చూడాలి. రైతు ప్రతినిధి లేని రాజ్యసభ / శాసనమండలి, రైతు గొంతు వినిపించని ప్రజాస్వామ్యం అనేది అసంపూర్ణంగానే మిగిలిపోతుందన్న వాస్తవాన్ని ప్రభుత్వాలు విస్మరించకూడదు.



**వెంకగారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ,**
**9848559863**

## ప్రకృతిలో మనకు లభించే సూపర్ ఫుడ్

# స్పిరులినా



ప్రకృతి మనకు ఎన్నో రకాల పోషకపదార్థాల ను అందజేసింది. వాటిల్లో చాలా వరకు పోషక పదార్థాలను మనం తరచూ తింటూనే ఉన్నాం. అయితే కొన్ని రకాల ఆహారాలను సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. ఎందుకంటే అలాంటి ఆహారాల్లో పోషకాలు అత్యధిక శాతంలో ఉంటాయి. అలా సూపర్ ఫుడ్‌గా పిలవబడే ఆహారాలు చాలా తక్కువగానే ఉన్నాయి. వాటిల్లో స్పిరులినా కూడా ఒకటి. ఇది ముదురు ఆకుపచ్చ రంగులో ఉండే ఒక సముద్రపు మొక్క. ఆల్గే జాతికి చెందినది. సముద్ర గర్భంలోనే ఈ మొక్క పెరుగుతుంది. అయితే ఈ మొక్క ఆకుల్లో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. కనుకనే స్పిరులినాను సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. స్పిరులినా మనకు బయట మందుల షాపుల్లో ట్యాబ్లెట్లు, పొడి రూపంలో లభిస్తుంది. ఈ క్రమంలోనే స్పిరులినాను వాడడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**గుండె ఆరోగ్యానికి...**

స్పిరులినాలో ఫైకోసయనిన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. స్పిరులినాను తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. స్పిరులినాను తీసుకోవడం వల్ల అలర్జీల నుంచి ఉపశమనం లభిస్తుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనా ల్లో తేలింది. దీన్ని తీసుకుంటే జ్వరం, ముక్కు కారడం, తుమ్ములు, దురద, వాపులు వంటి అలర్జీ సమస్యలు తగ్గుతాయి. స్పిరులినా డయాబెటిస్ ఉన్నవారికి కూడా మేలు చేస్తుంది. దీన్ని రోజూ తీసుకుంటే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా తేల్చారు. దీని వల్ల ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**రక్తహీనతకు...**

స్పిరులినాను తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. స్పిరులినాలో ఐరన్ అత్యధిక శాతం ఉంటుంది. కనుక దీన్ని తీసుకుంటే ఐరన్ లభించి రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తహీనత ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. స్పిరులినాను తీసుకోవడం వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఈ విధంగా స్పిరులినా వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు.

**జాగ్రత్తలు తప్పనిసరి...**

స్పిరులినాను వైద్యులు లేదా పోషకాహార నిపుణుల పర్యవేక్షణలో తీసుకోవాల్సి ఉంటుంది. దీన్ని రోజుకు 3 గ్రాములకు మించి తీసుకోకూడదు. డాక్టర్లు ముందుగా దీన్ని తక్కువ డోసులో ఇచ్చి తరువాత క్రమంగా పెంచుతారు. మార్కెట్‌లో నకిలీ స్పిరులినాను అమ్మే బ్రాండ్లు అనేకం ఉన్నాయి. కనుక బ్రాండెడ్ కంపెనీలు విక్రయించే స్పిరులినాను కొనుగోలు చేయడం ఉత్తమం. ఆర్థరైటిస్ ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతున్నవారు స్పిరులినాను తీసుకోకూడదు. ఈ విధంగా జాగ్రత్తలను పాటిస్తూ దీన్ని రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# రోజుకు ఎంత ఫైబర్ అవసరం



***మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు గాను అనేక రకాల పోషక పదార్థాలు సహాయం చేస్తాయి. వాటిల్ల ఫైబర్ కూడా ఒకటి. దీన్నే పీచు పదార్థం అని కూడా పిలుస్తారు. ఫైబర్ సాధారణంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి సాల్యుబుల్ ఫైబర్ కాగా రెండోది ఇన్ సాల్యుబుల్ ఫైబర్. ఇవి రెండూ మనకు పలు ఆహారాల్లో లభిస్తాయి. సాల్యుబుల్ ఫైబర్ నీటిలో కరుగు తుంది. ఇది పండ్లు, బీన్స్, చిరు ధాన్యాలు, గింజలు, కూరగాయల్లో అధికంగా ఉంటుంది. అలాగే ఇన్ సాల్యుబుల్ ఫైబర్ అంత త్వరగా నీటిలో కరగదు. కాస్త సమయం పడుతుంది. ఈ రకం ఫైబర్ మనకు ఎక్కువగా పండ్లు, గింజలు, కూరగాయలు, తృణ ధాన్యాల ద్వారా లభిస్తుంది. అయితే ఈ రెండు రకాల ఫైబర్‌లు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ తింటుండం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.***

**ఫైబర్ వల్ల కలిగే లాభాలు..**

ఫైబర్ వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం, పొట్టలో అసౌకర్యం తగ్గుతాయి. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇలా ఫైబర్ మనకు ఎంతో మేలు చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ వల్ల జీర్ణాశయం నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుండం వల్ల సులభంగా బరువును తగ్గించుకోవచ్చు.

**షుగర్ ఉన్నవారికి, జీర్ణ వ్యవస్థకు..**

ఫైబర్ ఉన్న ఆహారాలను రోజూ తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఫైబర్ వల్ల మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**ఫైబర్ ఎంత అవసరం, ఏమేం తినాలి..?**

సాధారణంగా ఫైబర్ నీటిలో కరుగుతుంది. కనుక ఇది మన శరీరంలో నిల్వ ఉండదు. కనుక ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ కచ్చితంగా తినాల్సి ఉంటుంది. ఇక ఫైబర్ పురుషులకు అయితే రోజుకు 30 గ్రాములు, స్త్రీలకు 25 గ్రాముల వరకు అవసరం అవుతుంది. 2 నుంచి 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు 15 గ్రాములు, 5 నుంచి 11 ఏళ్లు ఉన్నవారికి 20 గ్రాముల వరకు రోజూ ఫైబర్ కావాలి. ఫైబర్ ఎక్కువగా మనకు ఓట్స్, బార్లీ, యాపిల్ పండ్లు, సిట్రస్ జాతికి చెందిన నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ పండ్లు, అరటి, పియర్స్, బెర్రీ పండ్లు, క్యారెట్లు, మొలకలు, చియా విత్తనాలు, అవిసె గింజలు, బ్రౌన్ రైస్, కినోవా, మొక్కజొన్న, బాదంపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, పచ్చి బఠానీ, కొత్తిమీర, పాలకూర, పుదీనా, తోటకూర, జామ పండ్లు, నల్ల శనగలు వంటి అనేక ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తింటుంటే ఫైబర్‌ను పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## మెంతి ఆకు ఉసిరి తొక్కు



**కావలసిన పదార్థాలు,,,** మెంతికూర: రెండు కట్టలు, ఆవాలు: టీ స్పూను, ఇంగువ: కొద్దిగా, మినప్పప్పు: టీ స్పూను, శనగపప్పు: టీ స్పూను, ఎండు మిరపకాయలు: పది, నూనె: టేబుల్ స్పూను, ఉప్పు వేసి పెట్టిన ఉసిరి తొక్కు: నాలుగు స్పూన్లు లేదా, ఉసిరికాయలు: పది, ఉప్పు: తగినంత

**తయారు చేసే విధానం..** ముందుగా మెంతి కూరను తెంచి కడిగి ఆరబెట్టుకోవాలి. పొయ్యి మీద బాణలి పెట్టి నూనె వేసి అందులో మినప్పప్పు, శనగపప్పు, ఆవాలు, ఎండు మిరపకాయలు, ఇంగువ వేసి వేయించి ఒక ప్లేట్‌లోకి తీసి పెట్టుకోవాలి. అదే నూనెలో ఇందాక ఆరబెట్టుకున్న మెంతి ఆకుల్ని వేసి వేయించుకోవాలి. ఇప్పుడు మిక్సీ తీసుకొని వేయించి పక్కకు పెట్టుకున్న పప్పుల మిశ్రమాన్ని పొడిపట్టుకోవాలి. దాన్ని తీసి వేయించుకున్న ఆకుల్ని మిక్సీ పట్టుకోవాలి. అందులో ఈ పొడితో పాటు ఉసిరితొక్కు, సరిపడినంత ఉప్పు వేసి మళ్లీ నాలుగు తిప్పులు తిప్పాలి. ఒకవేళ ముందు చేసిన ఉసిరి తొక్కు లేకపోతే ఉసిరి కాయల్ని తరిగి మిక్సీ పట్టుకొని వాడుకోవచ్చు. పుల్లపుల్లగా ఉండే మెంతి ఆకు పచ్చడి తినాలంటే దీన్ని ట్రై చేయాల్సిందే!

## కౌజు పిట్టల గుడ్లను తినవచ్చా..?

### వీటి వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

ప్రపంచ వ్యాప్తంగా కేవలం కోళ్లకు చెందిన గుడ్లనే కాదు, పలు ఇతర పక్షులకు చెందిన గుడ్లను కూడా తింటుంటారు. అలాంటి పక్షుల్లో కౌజు పిట్టలు కూడా ఒకటి. కౌజు పిట్టల మాంసం ఎంతో రుచిగా ఉంటుంది. నాన్ వెజ్ ప్రియులు వీటి మాంసాన్ని ఇష్టంగా తింటారు. అయితే కేవలం మాంసం మాత్రమే కాదు, కౌజు పిట్టలకు చెందిన గుడ్లను కూడా మనం తినవచ్చు. వీటిని తినడం వల్ల కూడా మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. కౌజు పిట్టల గుడ్లలో పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ గుడ్లను కూడా కోడిగుడ్లలాగే తినవచ్చు. కౌజు పిట్టల గుడ్లను తింటే అనేక పోషకాలు లభించడంతోపాటు శరీరానికి శక్తి కూడా అందుతుంది. ఈ గుడ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. శరీరం దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటారు.

**పోషకాలు అధికం..**కౌజు పిట్టల గుడ్లలో ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ బి12, సెలీనియం, రైబోఫ్లేవిన్, కోలిన్ వంటి పోషకాలు అధిక మొత్తంలో ఉంటాయి. సెలీనియం, రైబోఫ్లేవిన్ వల్ల శరీరం మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. దీంతో శరీరానికి శక్తి సరిగ్గా లభిస్తుంది. విటమిన్ బి12 వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఈ గుడ్లను తినడం వల్ల ఐరన్ సైతం అధికంగా లభిస్తుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఈ గుడ్లలో అధికంగా ఉండే కోలిన్ వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారి ఉత్తేజంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. అలాగే కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలకు బలం లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**కండరాల దృఢత్వానికి..** కౌజు పిట్టల గుడ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సైతం అధికంగా ఉంటాయి. అలాగే ఈ గుడ్లలో అధికంగా ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. కౌజు పిట్టల గుడ్లలో ఓవోమ్యుకోయిడ్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఇది యాంటీ అలర్జిక్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక అలర్జీ ఉన్నవారికి ఈ గుడ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ గుడ్లలో అధికంగా ఉండే ప్రోటీన్ల వల్ల కండరాలు నిర్మాణ మవుతాయి. కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఈ గుడ్లలో విటమిన్ డి, క్యాల్షియం, ఫాస్ఫరస్ కూడా అధికంగానే లభిస్తాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

కౌజు పిట్టల గుడ్లను కూడా కోడిగుడ్లలాగే తిన వచ్చు. వీటిని వారానికి 3 నుంచి 4 వరకు తినవచ్చు. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసే వారు అయితే ఈ గుడ్లను వారానికి 6 నుంచి 12 వరకు తినవచ్చు. కౌజు పిట్టల గుడ్లపై కోడిగుడ్ల కన్నా అధిక మొత్తంలో బ్యాక్టీరియా ఉంటుంది. కనుక కౌజు పిట్టల గుడ్లను ఉడక బెట్టే ముందు లేదా ఉపయోగించే ముందు శుభ్రంగా కడిగితే మంచిది. లేదంటే ఇన్ఫెక్షన్ బారిన పడే అవకాశాలు ఉంటాయి. గర్భిణీలు లేదా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ గుడ్లను తినకూడదు. వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా మేరకు ఈ గుడ్లను తింటే ఇంకా ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చు. ఇలా ఆయా జాగ్రత్తలను పాటిస్తూ కౌజు పిట్టల గుడ్లను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



# మార్కెట్

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

### 8వ పే కమిషన్‌కు ఆమోదం..!




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రంలోని మోదీ సర్కారు శుభవార్త చెప్పింది. 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వేతన కమిషన్‌కు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి రంజనా ప్రకాశ్ దేశాయ్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. కమిషన్‌లో చైర్‌పర్సన్‌తో పాటు సభ్యుడు (పార్ట్‌టైమ్), సభ్య కార్యదర్శి ఉంటారు. ప్రస్తుతం 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగియనున్నది. ఈ క్రమంలో కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో కేంద్ర మంత్రులతో పాటు మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 8వ వేతన సంఘం 18 నెలల్లోగా సిఫారసులు సమర్పిస్తుందని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కమిషన్ సిఫార్సులు రక్షణ సేవా సిబ్బంది సహా దాదాపు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పెన్షనర్ల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న జీతం, పింఛన్‌ను ఎంత వరకు పెంచాలో ఈ వేతన సంఘం కేంద్రానికి సిఫారసు చేరస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేస్తుంది.

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేసిన

# భారత రిఫైనరీలు..!

ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు విషయంలో రష్యా తీరుపై ఆగ్రహంగా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశ చమురు సంస్థలపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత రిఫైనరీలు కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదు. తాత్కాలికంగా చమురు కొనుగోలును నిలిపివేశాయి. ఆంక్షలపై మరింత స్పష్టత కోసం వేచిచూసే వైఖరిని అనుసరిస్తున్నాయి. స్పాట్ మార్కెట్ల నుంచి కొనుగోళ్లతో ఆ లోటును భర్తీ చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని రిఫైనరీలకు చెందిన కీలక వ్యక్తులు మంగళవారం వెల్లడించినట్లు ఎకనామిక్ టైమ్స్ కథనం పేర్కొంది. రష్యా సంస్థలైన రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల నుంచి అమెరికా కంపెనీలు, వ్యక్తులు చమురు కొనకుండా అక్టోబరు 22న అగ్రరాజ్యం నిషేధం విధించింది. అమెరికాయేతర సంస్థలు కొనుగోలు చేసినా, పెనాల్టీ ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపింది. ఈ రెండు సంస్థలతో కొనసాగుతున్న లావాదేవీలను నవంబర్ 21 నాటికి ముగించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం భారత ముడి చమురు దిగుమతుల్లో మూడో వంతు రష్యా నుంచే వస్తోంది. 2025లో ఇప్పటివరకు సగటున రోజుకు 1.7 మిలియన్ బారెళ్ల (ఎంపీడీ) చమురును మనం దిగుమతి చేసుకున్నాం. ఇందులో 1.2 ఎంపీడీ ఆ రెండు సంస్థల నుంచే వచ్చింది. ఇందులో ఎక్కువ భాగాన్ని రిలయన్స్, నయారా వంటి ప్రైవేటు సంస్థలే కొనుగోలు చేశాయి. పాశ్చాత్య దేశాల నుంచి ఆంక్షలు పెరగడంతో, ముడిచమురు కొనుగోలు కోసం




మన కంపెనీలు పశ్చిమాసియా వైపు దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై రిలయన్స్ ఇండస్ట్రీస్ స్పందించిన సంగతి తెలిసిందే. రిఫైనరీ ఉత్పత్తుల దిగుమతులపై ఈయూ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపింది. అమెరికా, బ్రిటన్, ఈయూ ప్రకటించిన ఆంక్షల ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని పేర్కొంది. ఆంక్షల అమలు, నియంత్రణ చట్టాలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. అమెరికాకు సహకరిస్తామన్న సంకేతాలను అందించేందుకు భారత రిఫైనరీలు అమెరికా కంపెనీల నుంచి చమురు బుకింగ్ పెంచుకున్నట్లు వాణిజ్య, ప్రభుత్వ వర్గాల సమాచారం.

## ఫెస్టివ్ షాపింగ్.. కార్డ్ ఆఫర్లదే కీలక పాత్ర!

ఈ ఫెస్టివ్ సీజన్‌లో వినియోగదారుల కొనుగోళ్లు కొత్త రికార్డులు సృష్టించాయి. దీపావళి సందర్భంగా ఇ-కామర్స్ సంస్థలు సేల్స్, ఆఫర్లతో ఆకట్టుకున్నాయి. 42 శాతం మంది క్రెడిట్ కార్డు వినియోగదారులు రూ.50 వేలకుపైగా ఖర్చు చేయగా.. 22 శాతం మంది రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు కొనుగోళ్లు చేసినట్లు పైసాబజార్ సర్వేలో వెల్లడైంది. ఈ కొనుగోళ్లలో క్రెడిట్ కార్డు ఆఫర్లు కీలక భూమిక పోషించాయి. ఈ సర్వేలో 2,300 మంది వినియోగదారుల క్రెడిట్ కార్డు కొనుగోళ్లను విశ్లేషించారు. వారిలో 91 శాతం మంది క్రెడిట్ కార్డ్ ఆఫర్లకు అనుగుణంగా తమ షాపింగ్ చేయగా, 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఎటువంటి డిస్కౌంట్లూ లేకుండా షాపింగ్ చేసినట్లు వెల్లడించారు. 13 శాతం మంది తమ క్రెడిట్ కార్డులతో రూ.10 వేల్లోపు షాపింగ్ చేయగా.. 21 శాతం మంది రూ.10-25 వేల మధ్య కొనుగోళ్లు జరిపారు. రూ.25-50 వేల మధ్య 24 శాతం, రూ.50 వేలు నుంచి రూ.లక్ష మధ్య 22 శాతం మంది, రూ.లక్షకు మించి 20 శాతం మంది తమ క్రెడిట్ కార్డులతో ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఈ దీపావళి సీజన్‌లో హోమ్ అప్లయన్సెస్ (25%), మొబైల్స్ %ఢ% యాక్సెసరీస్ (23%), దుస్తులపై (22%) ఎక్కువగా ఖర్చు చేశారు. ఫర్నిచర్ హోమ్ డెకర్ (18%), బంగారం %ఢ% ఆభరణాలు (12%) తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ గణాంకాల ప్రకారం వినియోగదారుల కొనుగోలు ధోరణి మరింత ప్రీమియం, లైఫ్‌స్టైల్ ఆధారితంగా మారుతోందని పైసా బజార్ వెల్లడించింది. అంతేకాక వినియో గదారులు ఎక్కువగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల్లో షాపింగ్ చేసేందుకు మొగ్గుచూపారని సర్వే నివేదిక తెలిపింది. దాదాపు 83 శాతం మంది అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలోనే ఉత్తమ ఆఫర్లు లభించాయని పేర్కొన్నారు.



## మరింత దిగొచ్చిన

# బంగారం ధరలు..

## కొనుగోలుదారుల్లో ఉత్సాహం

కొండెక్కిన బంగారం ధరలు ప్రస్తుతం కొండదిగుతున్నాయి. ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన పుత్తడి తిరోగమనబాట పట్టింది. నిన్న ఒక్కరోజే తులంపై రూ.2,340 తగ్గిన ధర.. ఇవాళ కూడా స్వల్పంగా దిగొచ్చింది. మంగళవారం ఉదయం ట్రేడింగ్‌లో తులంపై రూ.820 తగ్గింది. దీంతో ఇవాళ ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,22,460కి తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.720 తగ్గి రూ.1,12,250కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,23,420గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,13,140గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. ఇవాళ ఒక్కరోజే కేజీపై రూ.5వేలు తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.65 వేలుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా ఇవే రేట్లు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో పుత్తడికి డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీ మార్కెట్లలోకి తగ్గించడంతో వీటి ధరలు తగ్గుముఖం పట్టాయని నిపుణులు చెబుతున్నారు. కాగా, పది రోజుల క్రితం తులం బంగారం ఎన్నడూ లేని విధంగా రూ.1.35 లక్షలు దాటిన విషయం తెలిసిందే. దీంతో వినియోగదారులు పుత్తడి కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు బంగారం ధరలు తగ్గుతుండటంతో కొనుగోలుదారుల్లో ఉత్సాహం నెలకొంది. అటు రేట్లు తగ్గడంపై పెట్టుబడిదారులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

## వికీపీడియాకి పోటీగా.. అందుబాటులోకి మస్క్ గ్రోకిపీడియా

అమెరికా బిలియనీర్, టెస్లాబాస్ ఎలాన్ మస్క్ మరో సంచలనానికి తెర తీశారు. ముందుగా ప్రకటించినట్లుగానే 'వికీపీడియా' కి పోటీగా గ్రోకిపీడియా పేరుతో కొత్త ఎన్‌సైక్లోపీడియాను పరిచయం చేశారు. ఏఐ (కృత్రిమ మేధ) సాంకేతికతతో పనిచేసే దీని బీటా వెర్షన్‌ను నేడు అందుబాటులోకి తెచ్చారు. ఈ విషయాన్ని మస్క్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. వికీపీడియా కంటే పది రేట్లు ఎంతో బెటర్ అంటూ వెల్లడించారు. వికిపీడియా తరహాలో అంతకంటే మెరుగైన గ్రోకిపీడియాను డెవలప్ చేస్తున్నట్లు మస్క్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. వికీపీడియా కంటే అతిభారీగా ఉంటుందన్నారు. విశ్వాన్ని అర్థం చేసుకునే లక్ష్యంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికీపీడియా కన్నా చాలా విశ్వసనీయమైన, పారదర్శకమైన, భిన్నమైన, కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో గ్రోకిపీడియాను తయారు చేస్తున్నట్లు మస్క్ తెలిపారు. ఇవాళ దాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇది ప్రారంభమైన కాసేపటికే భారీ ట్రాఫిక్ కారణంగా క్రాష్ అయ్యింది. దీంతో కాసేపటికి సేవల్ని పునరుద్ధరించారు. ఇది వికీపీడియా కంటే కొత్తగా ఏమీ లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## భారీగా ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైన అమెజాన్.. కంపెనీ

భారీగా ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైన అమెజాన్.. కంపెనీ చరిత్రలోనే..! ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ భారీగా ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. ఏకంగా 30వేల మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. తాజా తొలగింపులు కంపెనీ చరిత్రలోనే అతిపెద్దదిగా ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. అమెజాన్‌లో 3.5 లక్షల మంది కార్పొరేట్ ఉద్యోగులు ఉన్నారు. ఇది ఆ కంపెనీలోని మొత్తం ఉద్యోగుల్లో 10 శాతం. 2020 తర్వాత కంపెనీలో ఈస్థాయిలో లేఆఫ్స్ జరగడం ఇదే తొలిసారి అని టెక్ వర్గాలు చెబుతున్నాయి. 2022 చివరి నుంచి దాదాపు 27వేల మంది ఉద్యోగులను అమెజాన్ తొలగించింది. ఇప్పుడు ఏకంగా 30 వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు కంపెనీ సిద్ధమైనట్లు నివేదికలు వెల్లడించాయి. ఖర్చు తగ్గించుకోవడంలో భాగంగా ఈ తాజా లేఆఫ్‌ల నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ లేఆఫ్స్ కంపెనీలోని మానవ వనరులు, ఆపరేషన్స్, డివైజెస్, సర్వీసులు సేవల విభాగాలతో సహా మరికొన్ని ప్రభావితం కానున్నట్లు తెలుస్తోంది. ఒక్క మానవ వనరుల విభాగంలో ఈసారి 15 శాతం మంది తమ జాబ్ కోల్పోయే ప్రమాదం ఉంది.

## పార్కు స్థలాలను కబ్జా కోరులనుండి కాపాడండి



**అల్వాల్, అక్టోబర్ 28 (నినాదం) :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనివెంకటాపురం రామచంద్రపురం హౌసింగ్ కాలనీ లోగల పార్కును అన్యాక్రాంతం కాకుండా చూడాలని అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు వెంకటాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలఎదురుగాగల పార్కులో భారీ షెడ్డు నిర్మించుటకుసన్నహాలు జరుగుతున్నదని తెలుసుకొని, కాలనీవాసులు పార్కు ఎదురుగా "పార్కు సేవ్" అనే నినాదంతో నిరసన వ్యక్తం చేశారు. తదనంతరం డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. పరిస్థితులను తెలుసుకొని ఇతర నిర్మాణాలు కాకుండా చూడాలని కాలనీ వాసులు డీసీ నీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి ,మల్లేష్ గౌడ్ , రాజు ,విజయ చారి ,శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున గౌడ్, మురళి ,కార్తీక్ గౌడ్ ,రాజశేఖర్, సురేందర్ రెడ్డి సంతోష్ గౌడ్ మహేందర్ ,భాగ్య, రత్నకుమారి, బాలమణి, శారద పాల్గొన్నారు.

## నవంబర్ ఒకటిన ఛలో పరిగి



**వికారాబాద్, అక్టోబర్ 28(నినాదం):** బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నవంబర్ ఒకటిన జిల్లా పరిధిలోని పరిగి పట్టణం అంబెద్కర్ చౌక్ వద్ద నిర్వహించనున్న రిలే నిరాహారదీక్షకు బీసీలు కదిలి రావాలని బీసి సంఘాల జే ఏసీ రాష్ట్ర నాయకుడు ముకుంద నాగేశ్వర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. తెలంగాణాలో బీసీలకు జనాభా ప్రాతిపాదికన విద్య, ఉద్యోగ, ఉపాధి, చట్టసభల్లో నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ల హక్కుల సాధనకై ముందుకు రావాలని ఆయన కోరారు. రిలే నిరాహార దీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని తెలిపారు. స్వచ్ఛందంగా బీ సీ లు కదం తొక్కాలని రాజ్యాధికారం దిశగా అడుగులు కదిపే సమయం ఆసన్న మైయిందని ఆయన అన్నారు.

## స్వర్గీయ సత్యనారాయణకు ఘన నివాళి



**అల్వాల్, అక్టోబర్28 (నినాదం):** మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి స్వర్గీయ సత్యనారాయణ పార్థివదేహాన్ని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ రోజు కోకాపేట్‌లోని క్రిన్స్ విల్లాస్ వద్ద సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వర్గీయ సత్య నారాయణ పార్థివదేహంపై పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీ హరీష్ ను పరామర్శించి, తండ్రి సత్యనారాయణ మృతి పట్ల తన గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, మేకలరాముయాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, తోట నరేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, సంపత్ యాదవ్, జనార్ధన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడిపల్లి తహసీల్దార్‌గా డివిఎస్ఎస్ కృష్ణ చైతన్య



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్28,(నినాదం):** మేడిపల్లి మండల తాహసిల్దారుగా డి వి ఎస్ ఎస్ కృష్ణ చైతన్య సోమవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు. కొన్ని రోజులుగా ఖాళీగా ఉన్న మేడిపల్లి మండల తహసిల్దార్ ఖాళీని ఎట్టకేలకు భర్తీ చేశారు. మేడిపల్లి తాసిల్దారుగా ఆయన సీసీఎల్ఏ నుండి బదిలీపై రావడం జరిగింది. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మేడిపల్లి మండలం ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. తదనంతరం ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ పనులను ఇతరత్రా ఏమైనా సమస్యలను ప్రతినిత్యం అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# అవినీతి రహిత సమాజం కోసం అధికారుల సహకారం అవసరం

**అవగాహన సదస్సులో ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి**
**పోస్టర్ రిలీజ్ చేసి సిబ్బందితో**
**ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ మనుచౌదరి**
**హాజరైన అదనపు కలెక్టర్లు**
**రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్28,(నినాదం):** జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ పై ఉద్యోగులకే కాకుండా ప్రజలకు అవగాహన కల్పించి అవినీతిని నిరోధించడంలో అందరు భాగస్వాములు కావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్త, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అవగాహన వారోత్సవాల ద్వారా ఉద్యోగులలో, ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి అవినీతి, అక్రమాలను నిరోధించాలని అన్నారు. ప్రభుత్వ మార్గనిర్దేశాల మేరకు విజిలెన్స్ ద్వారా ప్రభుత్వానికి రావలసిన అన్ని రకాల ఆదాయాలకు గండి పడకుండా చూడడం, ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అనవసర ఖర్చు అవినీతి జరగకుండ,ప్రభుత్వ వనరులను సహజ వనరులను దుర్వినియోగం కాకుండా కాపాడడం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా తమ తమ శాఖలలో క్రింది స్థాయి వరకు ఎక్కడ అవినీతి జరుగకుండా తమ విధులలో పారదర్శకత, జవాబుదారీతనం తో విధులు నిర్వహించాలని సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా డివిజన్, మండల్ల మున్సిపల్ స్థాయిలో వారోత్సవాలు నిర్వహించాలని ఇందులో భాగంగా స్కూళ్లలో క్విజ్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని విభాగాలు కూడా ఈ కార్యకలాపాలను చేపట్టి ఫోటోలు పంపాలన్నారు. ప్రతి డిపార్ట్ మెంట్ నుండి ప్రజలకు ఏఏ సేవలు అందిస్తారనే అంశాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అడిగిన సమాచారాన్ని ఏలాంటి సమస్యలు లేకుండా అందించాలన్నారు. విధి నిర్వహణలో ఏలాంటి వత్తిళ్లకు గురికాకుండా నిజాయితీగా సేవలందించాలన్నారు. రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవినీతిరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వ అధికారులందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ నిధులు దారి మళ్లకుండా, అనవసరపు నిర్మాణాలు ఖర్చులు జరుగకుండా, అవినీతిని నిరోధించడమే విజిలెన్స్ ప్రధాన లక్ష్మమని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్ మెంట్ కు ప్రతి డిపార్ట్ మెంట్ సహాయ సహకారాలు అందించాలన్నారు. అన్ని శాఖలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తూ అవినీతిరహిత సమాజానికి తోడ్పడాలన్నారు. విజిలెన్స్ శాఖ వారు ప్రారంభించిన టోల్ ఫ్రీ నెం.14432 ను ప్రజలందరు వినియోగించుకొని అవినీతి సమాచారాన్ని అందించాలని కోరారు. అనంతరం కలెక్టర్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు పోస్టర్‌ను రిలీజ్ చేసి, సిబ్బందితో విజిలెన్స్ పరిపాలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, విజిలెన్స్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఆత్మగౌరవ ప్రదర్శనను విజయవంతం చేయండి

**మా ఆత్మగౌరవంపై దాడిచేస్తే**
**మేము ఎవరినైనా వ్యతిరేకిస్తాం**
**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



**అల్వాల్, అక్టోబర్ 28 (నినాదం):** సుప్రీం కోర్ట్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1వ తేదీనాడు హైదరాబాదులో జరగబోయే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ మల్కాజిగిరి నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత న్యాయమూర్తి జస్టిస్ గావాయి పై దాడి జరిగినప్పుడు సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా ఎందుకు తీసుకోలేదని పోలీసులు ఎందుకు సుమోటో కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు.దాడిని ఖండించిన రాజకీయ పక్షాలు, నాయకులు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు చేయడం లేదని, ఇలాంటి రాజకీయాని మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ పై నేషనల్ హెరాల్డ్ కేసులు అయినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ,జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు నిరసనలు చేయడం లేదు అని ప్రశ్నించారు. హైదరాబాద్ బషీర్బాగ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుంచి సెక్రటేరియట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ నరేంద్ర మోడీ దాడిని వ్యతిరేకించారని,దాడిని రాజ్యాంగంపై దాడిగా పరిగణించారని, మా ఆత్మగౌరవాన్ని, రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానిస్తే ఎవరినైనా వ్యతిరేకిస్తాం ఎంతటి ఉద్యమమైన చేస్తామని వ్యాఖ్యానించారు.

**నేర రహిత సమాజ నిర్మాణంలో..**

## పోలీసులే కీలకం

**జవహర్‌నగర్ ఎస్‌హెచ్ఓ సైదయ్య**






**జవహర్‌నగర్, అక్టోబర్ 28 (నినాదం):** నేర రహిత సమాజ నిర్మాణంలో పోలీసుల పాత్ర కీలకమని ప్రాణాలకు తెగించి సంఘ విద్రోహక శక్తులపై పోరాటం చేయడంతోనే శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని జవహర్ నగర్ ఎస్‌హెచ్ఓ సైదయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఎస్హెచ్ఓ సైదయ్య ఆధ్వర్యంలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో విద్యార్థులతో మానవహారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ సైదయ్య మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగం వృధా కాదని ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టవచ్చని అన్నారు. అనంతరం ధమ్మాయిగూడ నుంచి రాధిక వరకు భారీ మానవహారం నిర్వహించారు. జవహర్ నగర్ సర్కిల్ ట్రాఫిక్ సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో దమ్మాయిగూడలో ఆటోడ్రైవర్లను పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఎస్ఐ ఇద్రిస్ అలీ, ఎస్సైలు రాము, మౌనిక, మమత, పోలీసులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలవర పెడుతున్న డ్రోన్ల కలకలం

**పోలీసులకు**
**అంతు చిక్కని వైనం**



**వికారాబాద్, అక్టోబర్ 28(నినాదం):** జిల్లా పరిధిలోని తాండూర్, నవాబుపేట, పెద్దేముల్ తదితర మండలాల్లో గత వారం రోజులుగా రాత్రిపూట గ్రామాల గగన తలంలో గుర్తు తెలియని డ్రోన్ల సంచారం ప్రజలను కలవర పెడుతున్నాయి. వీటి కోసం పోలీసులు కూడా ఆరాదిస్తున్నారు. వారికి కూడా అంతుచిక్కని సమస్యగా మారింది. రాత్రిపూట గ్రామాల గగన స్థలంలో డ్రోన్లు ఎందుకు చక్కర్లు కొడుతున్నాయన్నది చర్చనీయాంశంగా మారింది. ఎక్కడి నుండి వస్తున్నాయి. ఎక్కడికి వెళుతున్నాయి ఎందుకు తిరుగుతున్నాయి అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు డ్రోన్ల నిగ్గు తేల్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**విచారణ చేస్తున్నాం**
**– నవాబుపేట ఎస్ఐ పుండ్లిక్**



నవాబుపేట మండలంలో గత రెండురోజులుగా గుర్తు తెలియని డ్రోన్లు చించల్ పేటలో సంచరిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే వెళ్ళి పరిశీలించాము. మేము వెళ్ళేలోపు డ్రోన్లు కనుమరుగయ్యాయి. బహుషా భూముల సర్వే, సూట్ లుగా భావిస్తున్నాం. విచారణ అనంతరం ఏమిటన్నది తెలుస్తుంది. అప్పటి వరకు వేచిచూడాలి. విచారణ కొనసాగుతోంది.

# డిపిఎస్ విద్యార్థుల ప్రతిభకు అభినందనలు

**క్రీడాకారులను ప్రశంసించిన మంత్రి శ్రీధర్ బాబు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్28,(నినాదం):** నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రానికి గౌరవాన్ని తెస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన అండర్–13 జాతీయ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన సహస్ర (7వ తరగతి), అలాగే డబుల్స్ విభాగంలో బంగారు పతకం మరియు సీబీఎస్సీ జాతీయ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ (క్లస్టర్స్)లో కాంస్య పతకం గెలుచుకున్న అన్య (7వ తరగతి) డీపీఎస్ సీఈఓ మల్క యశ్వసీ, బ్యాడ్మింటన్ కోచ్ హర్ష తో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం శాసన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు క్రీడాకారిణుల ప్రతిభను ప్రశంసిస్తూ, తెలంగాణ రాష్ట్రం నుంచి ఇలాంటి ప్రతిభావంతులు వెలుగులోకి రావడం ఎంతో ఆనందకరం అన్నారు. క్రీడా రంగంలో మరింత రాణించి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యాన్ని మంత్రి ప్రశంసించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థినుల విజయాలు పాఠశాలకు రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ బ్యాట్ అడ్వైజర్ కూడా పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు భావితరాలకు తెలపాలి

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**వికారాబాద్, అక్టోబర్ 28(నినాదం):** స్వాతంత్ర్య సమరయోధుడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు దేశంలోని ప్రతి భావిభారత పౌరుడికి తెలపాలని చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ ఆరు నుండి నవంబర్ 25 వరకు పలు పోటీ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ పోటీల్లో విజేతలకు నర్మద నది ప్రక్కన ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ సందర్శన కార్యక్రమం ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఆయా పాఠశాలల్లో కూడా క్విజ్ పోటీలు నిర్వహించి సర్దార్ పటేల్ చరిత్రను భా వితరాలకు తెలియజేసే విధంగా చూస్తానని చెప్పారు. త్వరలో పాదయాత్ర కూడా నిర్వహించడం జరుగుతుందని యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దేశ ప్రజలు దేశ భక్తిని పెంపొంధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణతో పటేల్ కు విడదీయని బంధం ఉన్నదని అన్నారు. ప్రత్యేక దేశంగా ఉన్న తెలంగాణను దేశంలో విలీనం చేసిన ఘనత ఉన్నదని అన్నారు. ఆరాచకాలకు విమోచన కల్పించిన ధీరుడని కొనియాడారు. ఆదుకోసం కృషి చేసిన వారిలో అప్పటి మేటి నాయకులు కె వి రంగారెడ్డి, బూర్గుల రామకృష్ణరావు, మర్రి చెన్నారెడ్డిలు ప్రధానమై వారాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని అధికారికంగా నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బ్యాగారి వెంకటేష్



**అల్వాల్, అక్టోబర్ 28 (నినాదం):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాద్ పట్టణంలో 25,26,27 తేదీల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కి చెందిన బ్యాగారి వెంకటేష్ యొక్కవిద్యార్థి ఉద్యమాలనుపోరాటాలను గుర్తించి తన సేవలను రాష్ట్రవ్యాప్తంగా ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. నియామకం అనంతరం బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూతనకు ఈ అవకాశం ఇచ్చిన కేంద్ర మరియు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు రానున్న రోజుల్లో విద్యార్థుల సమస్యల పై ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్తూ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు. యుఎస్ఎఫ్ ఐ మరింత బలోపేతం చేస్తూ సంఘన్ని బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## దీపాన్ని వెలిగించడం అంటే జ్ఞానంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని పంచడమే

**ఎమ్మెల్యే వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ మహదేవపురంలో శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "కోటి దీపోత్సవం" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ భోలశంకరుడికి కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీపాన్ని వెలిగించడం అంటే అజ్ఞానంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని పంచడమేనన్నారు. ఈ కార్తీక మాసంలో ప్రతీ ఒక్కరూ కనీసం ఒక్క దీపన్నైనా వెలిగించి ఆ మహాదేవుడి కృపకు పాత్రులు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నందు స్వామి, అఖిలేష్ స్వామి, బిఆర్ఎస్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నవీన్, ప్రసాద్, గౌస్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ గుడిని తొలగించడం కుదరదు : రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్, అక్టోబర్ 28(నినాదం):** జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండలం ఎన్క తల గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న మైసమ్మ గ్రామ దేవత గుడిని తొలగించడం కుదరదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కుప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పేరిట 300 వందల సంవత్సరాలనుండి పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లీ గుడిని తొలగించే యత్నం మానుకోవాలని హెచ్చరించారు. మంగళవారం ఆయన నాయకులతో కలిసి గ్రామానికి చేరుకుని మైసమ్మ గుడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర కలిగిన మైసమ్మ తల్లి గుడి ని అభివృద్ధి పేరుతో తొలగింపు కార్యక్రమానికి నిరసనగా యావత్ హిందూ సమాజం కదిలి వచ్చి అక్కడ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి గుడికి న్యాయం చేయవలసిందిగా తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు. హిందూ భక్తుల మనోభావాలను గౌరవించి న్యాయం చేయాలని అప్పటివరకు ఏలాంటి పనులు చేపట్ట రాదని అన్నారు. ఈ విషయంలో పనులు నిర్వహిస్తున్న ఇండస్ట్రీ కాంట్రాక్టర్లతో మాట్లాడి గుడికి సంబంధించిన వరకు ఏలాంటి నష్టం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవి, కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, ఆఫీస్ సెక్రటరీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ జాం నివారణకు ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేయాలి

**ఉప కమిషనర్ నరసింహకు వినతిపత్రం**
**అందజేసిన కె.యం. ప్రతాప్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్లోని మెయిన్ రోడ్ ( పాత గ్రీన్ హోటల్ భవనం) నుండి ఎల్లమ్మ గుడి, సహారా హోటల్ మీదుగా అంబేద్కర్ నగర్ వైపు వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేయాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహను మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ కలిసి వినతి పత్రం అందజేశారు. సుమారు రెండు లక్షల మంది ప్రజలు, రోజు ఇటువైపు నుండి ప్రయాణిస్తుంటారని ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితులలో రోగులను తీసుకువెళ్లే అంబులెన్స్ కూడా ఇటునుంచి రోగులను సకాలంలో ఆసుపత్రికి తీసుకువెళ్లలేని ఇబ్బందికర పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరొక రోడ్డును ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ కు సూచించారు. విమానపురి కాలనీలో, సెల్ టవర్ ఏర్పాటను నిలిపివేయాలని కమిషనర్ దృష్టికి తెచ్చారు. సెల్ టవర్‌ను ఏర్పాటు చేస్తున్న భవనానికి ఫైర్ ఎన్.ఓ.సి,అక్యూపెన్సీ లేదన్నారు. కాలనీవాసులతో చర్చించకుండా, వారి అంగీకారం తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని కె ఎం ప్రతాప్ కోరారు. ఈ కార్యక్రమంలో విమాన పురి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## యాజమాన్య హక్కులు లేకుండా

# 100 కోట్ల ఆస్తి కబ్జా?

## అక్రమ కబ్జా చిట్ట విప్పిన జీవన్ రెడ్డి!

**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం):** జగిత్యాల పట్టణ నడిబొడ్డున ఖరీదైన 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని వంశపారంపర్యం ఆస్తిగా చూపిస్తూ అనుభవిస్తున్న ఓ పెట్రోల్ పంపు యజమాని బండారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి బయటపెట్టారు. మంగళవారం. ఇందిరా భవన్ లో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో 100 కోట్ల ప్రభుత్వం స్థలం కబ్జా వివరాలు వెల్లడించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రధాన కూడలిలో 1952 సంవత్సరం పెట్రోల్ డీజిల్ దుకాణం లేకపోవడంతో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్య అనే వ్యాపారికి 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించింది. కేవలం పెట్రోల్ డీజిల్ కిరోసిన్ అవుట్లెట్ ఏర్పాటు చేయడం కోసం కేటాయించారు. పెట్రోల్ పంప్ కేవలం నాలుగు గంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారు. 1952లో మున్సిపల్ 20 గుంటల స్థలం కబ్జా పెట్టి. అప్పటినుంచి భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని మున్సిపల్ ఎన్నిసార్లు కోరిన దారం వీర మల్లయ్య జీవితకాలంలో ఎలాంటి పత్రాలు సమర్పించలేదన్నారు. వీర మల్లయ్య తదనంతరం ఆయన వారసులు కిబాలా తెరపైకి తీసుకువచ్చి 1958లో పత్రాలు తయారు చేశారన్నారు. మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారి కోర్టును అడ్డం పెట్టుకుంటూ నెట్టుకు వచ్చారన్నారు. కేవలం ఇంజక్షన్ ఆర్డర్ కోసం కోర్టులను తప్పుదారి పట్టించరని యాజమాన్య హక్కుల కోసం ఏ రోజు కోర్టును ఆశ్రయించలేదన్నారు.. దారం వీరమల్లయ్య వారసులకు కోర్టు ఎక్కడ కూడా యాజమాన్య హక్కులను నిర్ధారించలేదన్నారు. 2004లో ఓ మున్సిపల్ ఆస్తులను రక్షించడం కోసం కమిటీ వేయగా 20 గుంటల భూమి కిబాల వివాదాస్పదంగా తేలిందన్నారు. ఈ ప్రభుత్వ భూమిని కేవలం డిజిల్ కిరోసిన్ పెట్రోల్ అమ్ముకోవడం కోసమే కేటాయించారన్నారు. పెట్రోల్ పంపు కేవలం నాలుగు గుంటల్లో నిర్మించాలని మిగతా 14 గుంటలు మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని తీర్మానం చేసిందన్నారు. యాజమాన్య హక్కులు లేకుండానే ఈ స్థలంలో క్రయ విక్రయాలు జరిగినాయి అన్నారు. దారం వీర మల్లయ్య పురుషోత్తం అన్నదమ్ములు భాగాలు పంచుకున్నారన్నారు. రెవెన్యూ రికార్డులలో 1954 55 కాస్ర్త పహని లో గాని పేరు నమోదు కాలేదన్నారు కేవలం కబ్జా కాలంలో మాత్రమే పేరు ఉందన్నారు మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు యాజమాన్య హక్కుల ను గమనించడం లేదన్నారు రోడ్డు విస్తరణకు పెట్రోల్ పంప్ వద్ద జనరేటర్ గది ని తొగించాలని నోటీసిస్తే మంచాల కృష్ణ రెడ్ పిటిషన్ వేశారన్నారు. పెట్రోల్ పంపు కోసం కేటాయించిన భూమి మినహా 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ చేసిన తీర్మానం 140 ని రద్దు చేయాలని రిట్ వేశారన్నారు.. మున్సిపల్ 140 తీర్మానం రద్దు చెల్లదని యాజమాన్యం హక్కుల కోసం సివిల్ కోర్టుకు వెళ్లాలని కోర్టు ఆదేశించిందన్నారు. 1952లో భూమి కేటాయిస్తే 1958లో అమలు చేసినట్టు గా ఉందని కోర్టు తెలిపింది. కిబాల దారం వీరమల్లయ్యకు జీవితకాలం సమర్పించకపోవడం కిబలపై అనుమానాలు ఉన్నాయని జీవన్ రెడ్డి అన్నారు. దారం పురుషోత్తం ఒక సందర్భంలో యాజమాన్య హక్కులు లేవని కేవలం కబ్జాలో ఉన్నామని కోర్టుకు తెలిపారన్నారు. దారం వీర మల్లయ్య కేవలం కబ్జాదారు కాలంలోనే ఉన్నారని యాజమాన్య హక్కులు ఉంటే 8వ కాలంలో నమోదై ఉండేవారన్నారు. కోర్టుకు సమర్పించిన పత్రాలలో కూడా కేవలం కబ్జాదారి కాలంలోనే ఉన్నట్లు రుజువైందన్నారు.. మున్సిపాలిటీ ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి స్థలాన్ని కేటాయించరాదని అలాంటి అనుమతి ఏమీ లేదన్నారు. మున్సిపల్ కౌన్సిల్ చేసిన తీర్మానం ఇప్పటికీ అమల్లోనే ఉందన్నారు. యాజమాన్య హక్కుల కోసం సివిల్ కోర్టును ఆశ్రయించాలని కోర్టు సూచించిన 16 సంవత్సరాలుగా కోర్టును ఎందుకు ఆశ్రయించలేదని ప్రశ్నించారు. యాజమాన్య హక్కు ధృవీకరించుకోకపోతే స్థలంపై ఎలాంటి హక్కు ఉండదన్నారు. ఎలాంటి యాజమాన్య హక్కులు లేకుండా సుమారు 100 కోట్ల ఆస్తిని అక్రమంగా అనుభవిస్తున్నారు.. హైకోర్టు అనుమతులు కూడా దారం వీర మల్లయ్య వారసులకు వ్యతిరేకంగా ఉన్నాయి అన్నారు. మున్సిపాలిటీ వెంటనే కోర్టును ఆశ్రయించాలన్నారు. . జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలిలో సర్వేనెంబర్ 138 లో ఎలాంటి హక్కులు లేకుండా 20 గుంటల స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా అనుభవిస్తున్న వారిపై చర్యలు తీసుకొని వెంటనే స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లెటర్ రాస్తున్నట్టు మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు ప్రభుత్వ ఆస్తులు రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. పూర్తి ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రభుత్వ ఆస్తులు కాపాడడంలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు.





## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

**వేములవాడ, అక్టోబర్ 28(నినాదం):** వేములవాడ మండలంలోని మల్లారం గ్రామంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గ్రామస్తులు, రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలోని మూలవాగు నుండి ఇసుక తరలించడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి వ్యవసాయ సాగుతో పాటు అవసరాలకు నీటి కొరత ఏర్పడుతుందని ఆరోపించారు. గత రెండు రోజుల క్రితం తహసీల్దార్ కు ఇట్టి విషయంపై వినతిపత్రం ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో ట్రాక్టర్లను అడ్డుకుని వెనక్కి తిరిగి పంపించినట్లు తెలిపారు.

## ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం):** విద్యార్థులకు అన్ని విధాలుగా క్రీడలలో పాల్గొనడానికి వనరులను కల్పించాలని తగిన ప్రోత్సాహం అందించాలని తద్వారా వారి విజయ అవకాశాలు మెరుగుపడతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు ఎస్జీఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినంద సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని క్రీడా రంగాలలో నైపుణ్యం వచ్చే విధంగా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడంతోపాటు సరైన శిక్షణ అన్ని వేళల్లోవిజేతలుగా ఉంటారని వారు చెప్పారు. క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నామని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నారని వారు తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో



నిర్వహించినటువంటి ఎస్జీఫ్ జోనల్ స్థాయి అండర్ 14 చెస్ పోటీలలో శివన్, అండర్ 17 విభాగంలో పి.విశ్వంత్ వి. అభిరామ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన పాపయ్యపల్లి గ్రామస్తులు

### గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వినతి

### సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి

**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని పాపయ్య పల్లె గ్రామస్తులు మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మంగళవారం కరీంనగర్ లో కలిసి తమ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 700 మంది జనాభా కలిగిన పాపయ్యపల్లి గ్రామంలో త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని గతంలో బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ఉండేదని ప్రస్తుతం అది పనిచేయకపోవడంతో గ్రామస్తులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే బాలవికాస ప్రతినిధులతో మాట్లాడి వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేసి గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని దానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. మా సమస్య ను మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగానే సానుకూలంగా స్పందించిన ఆయనకు వాటర్ ప్లాంట్ చైర్మన్ సంజీవరావు రాములు రాకేష్ రాజు అశోక్ మధు కృతజ్ఞతలు తెలిపారు.




## రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

### గుండె ఆపరేషన్ కోసం రక్తదానం చేసి ఆదుకున్న న్యాయవాది

### బీజేపీ నేత, రక్తదాత బేతి మహేందర్ రెడ్డి పిలుపు

**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం):** ప్రమాదకర పరిస్థితిల్లో అత్యంత అరుదైన ఓ నెగటివ్ రక్తాన్ని గత 31 ఏళ్లుగా దానం చేస్తున్నానని, ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 67 సార్లు రక్తదానంతో పాటు ప్లేట్ లెట్స్, ప్లాస్మా దానం చేయడం జరిగిందని బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ఆగయ్య (70) అనే వ్యక్తి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ దవాఖానలో తీవ్రమైన గుండె నొప్పితో భాదపడుతూ చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అత్యవసరం కాగా నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేషెంట్ బంధువులు బేతి మహేందర్ రెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదించగా వెంటనే వెళ్లి ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదానం చేయడం ద్వారా నేటివరకు 67 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారము వుతామని, అలాగే రక్తదానం చేయడం ద్వారా మనకు కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్య%శ%గా ఉంటామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి కోరారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు, 40వ డివిజన్ వాస్తవ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం):** స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సేవలు అందించడం అభినంద నీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి విద్యా శిక్షణ కేంద్రానికి నూతన బస్సు ప్రారంభోత్సవం జరిగింది. 26 లక్షల రూపాయలతో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఈ బస్సు ను అందజేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బస్సును ప్రారంభించి మానసిక విద్యార్థులకు కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలను, వృత్తి విద్యా కేంద్రాన్ని స్థాపించి ట్రస్ట్ సభ్యులు నిర్విరామంగా దశాబ్దాల పాటు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగుల మానసిక వికాసానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలను కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మానసిక వికలాంగుల పాఠశాలలో 130 మంది విద్యార్థులు చదువుతున్నారని, 40 మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 136 మందికి కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ డీజీఎం సిహెచ్ వెంకట రెడ్డి, బోర్డు డైరెక్టర్ తిరుమల, ట్రస్ట్ వ్యవస్థాపకులు



బి.వెంకటయ్య, ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ, ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. గర్భిణీలకు 4 ఏ.ఎన్.సి వైద్య పరీక్షల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారికి కచ్చితంగా నాలుగు ఏ. ఎన్. సి పరీక్షలు అయ్యేలా చూడా లని తెలిపారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యత పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఉన్నారు. ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అలింకో సహకారంతో నిర్వహించిన దివ్యాంగులకు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. శిబిరానికి హాజరైన వారి వివరాలు, వైద్య పరీక్షల వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో

# యూత్ కాంగ్రెస్ నేతలు

### ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం...

### యూత్ కాంగ్రెస్ నేతలు గుండేటి మహేష్ చిన్నాల శ్రీకాంత్

**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించడానికి జమ్మికుంటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ గుండేటి మహేష్ బృందం తరలి వెళ్లారు. వారికి యూసఫ్ గూడా లోని 171 బూత్ నెంబర్ లో గడప గడప కు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తధ్యమని 171 వ బూత్ లో మేము ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తామని స్వచ్ఛందంగా హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నవీన్ యాదవ్ మీద స్థానిక ప్రజలకు సానుభూతి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇక్కడ ప్రజలు స్వాగతిస్తున్నారని



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మేము చేస్తున్న ప్రచారంలో వారి నుండి మంచి రెస్పాన్స్ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా తొలగించాకే కోటిలింగాలు జరపాలి

### ఇంచార్జి కలెక్టర్‌కు బీజేపీ నేతల వినతి

**వేములవాడ, అక్టోబర్ 28(నినాదం):** వేములవాడ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా కోటి లింగాలను మార్చే ప్రయత్నం చేస్తున్నారని, ఆలయంలో ఉన్న దర్గా తొలగించాకే కోటిలింగాల జరపాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. బిజెపి నేతలతో కలిసి మంగళవారం వీటిడిఎ వైస్ చైర్మన్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఇతర మతస్తుల నిర్మాణాలు జరపకుండా కోటిలింగాలను జరపాలని ప్రయత్నం చేస్తున్నారని,



దీనివలన హిందువుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. ముందుగా దర్గాను తొలగించిన తర్వాత ఏ కార్యక్రమమైన చేపట్టాలని బిజెపి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, సంతోష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజు రెడ్డి, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావు, కోడె రమేష్, మిర్యాలకర్ బాలాజీ, వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, బురుగుపల్లి పరమేష్, సౌల క్రాంతి, బిజెపి సీనియర్ నాయకులు గజబింకర్ చందు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు సిసిఐ కొనుగోలు కేంద్రాలలో విక్రయాలు

**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం):** కరీంనగర్ జిల్లాలోని ఆరు సిసిఐ జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు ప్రారంభమైనట్లు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎండి షాబుద్దీన్ తెలిపారు.



ఎలా బోతారం లో శక్తి మురుగన్ ఇండస్ట్రీ, జమ్మికుంటలో వైభవ్ కాటన్ ఇండస్ట్రీ, నరసింహ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీ, సరిత కాటన్ ఇండస్ట్రీ, సీతారామ కాటన్ ఇండస్ట్రీ, వెలిచాలలో కావేరి జిన్నింగ్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ లలో సీసీ అధికారులు పత్తిని కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్ మాట్లాడుతూ కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని సిసిఐ కి విక్రయించాలని అదేవిధంగా పత్తి రైతులు పూర్తిగా ఎండిన పత్తిని తీసుకొని వచ్చి మద్దతు ధరలు పొందాలని ఆయన సూచించారు.

## జీవశాస్త్రాలలో నూతన ఆవిష్కరణలు నిరంతరం జరగాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్

**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం):** ప్రభుత్వ డిగ్రీ, పి.జి. కళాశాల జమ్మికుంటలో జంతుశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో జీవశాస్త్రాలలో నూతన ఆవిష్కరణలపై జాతీయ సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సి పాల్ డా. ఓదెలు కుమార్ అధ్యక్షత వహించి విద్యార్థులు ఎప్పుడికప్పుడు జీవశాస్త్ర రంగంలోని మార్పులను నేర్చుకోవాలని సూచించారు. జంతుశాస్త్ర విభాగాధిపతి డా.కె. గణేష్ మాట్లాడుతూ జీవశాస్త్రములో కృత్రిమ మేధస్సు (ఏఐ), కొత్త మాలిక్యుల్ డిజైన్ చేయడం, మందుల ప్రభావాన్ని అంచనావేయడం సుస్థిరమైన ఉత్పత్తి విధానాల గురించి వివరించారు. సదస్సులో పాల్గొనిన స్పీకర్స్ డా.బి. విజయపాల్ రెడ్డి మరియు డా.వి. అనిల్ కుమార్ గార్లు బాక్టీరియాలు, ఈస్ట్ సెల్స్ ద్వారా మనకు కావలసిన పదార్థాలు ఎలా తయారు చేయబడుతాయో, AI ఆధారితత ఔషధ పరిశోధన ప్లాట్ ఫాం, జీనోమిక్ విశ్లేషణ పద్ధతుల గురించి తెలియజేసారు. అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.కె.రాజేంద్రం మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు విద్యార్థిని విద్యార్థులకు దోహదపడు తాయని సదస్సు నిర్వాహకులను అభినందించారు. సదస్సులో దాదాపు 100 మంది విద్యార్థులు, వివిధ రకాల విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. సదస్సు ముగింపులో జంతుశాస్త్ర అధ్యాపకులు ఎన్. మమత, రమేష్, వృక్షశాస్త్ర అధ్యాపకులు ప్రశాంత్, సాయికుమార్, అరుణ్ పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.






## హుజురాబాద్‌లో పోలీసుల సైకిల్ ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన ఏసిపి మాధవి

### అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం

**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం):** హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ మాధవి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రాజపల్లి వరకు వెళ్లి తిరిగి స్టేషన్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. వ్యాయామం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈనెల 30న మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని, పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేయడం ద్వారా పోలీసు అమరవీరులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ కరుణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐ రామకృష్ణ, సిఐ లక్ష్మీనారాయణ, ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, తిరుపతి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు విడుదల వారీగా ధాన్యాన్ని తీసుకురావాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి, అక్టోబర్ 28(నినాదం):** రైతులు విడతలవారీగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఆకాల వర్షాలు సవాల్ గా మారాయని , ఒకేసారి రైతులు కొనుగోలు కేంద్రాలకు మిల్లులకు ధాన్యం తీసుకురావడం వల్ల ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని, అలా కాకుండా విడతల వారీగా ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలతో పాటు, మిల్లులలో ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని చెప్పారు. ఇందుకుగాను వ్యవసాయ శాఖ వరి పంట కోతల ఆధారంగా ఒక షెడ్యూల్ ను రూపొందించాలని ఆదేశించారు. ఒకేసారి వరి కోతలు జరగకుండా ఇదివరకే డివిజన్ల వారిగా హార్వెస్టర్లతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని, మిర్యాలగూడ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఒక్కసారి మిల్లుల వద్ద ట్రాక్టర్లు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు ఎలాంటి సమస్యలు సృష్టించవద్దని కోరారు. ప్రత్యేకించి సన్నధాన్యం కొనుగోలు విషయంలో తేమ, ఇతర అంశాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మిల్లులో ధాన్యం వాహనాలు వచ్చేందుకు, వెళ్లేందుకు ప్రత్యేకదారులను ఏర్పాటు చేయాలని కోరారు . పత్తి కొనుగోలుకు సంబంధించి రైతుల స్లాట్ బుక్ చేసుకుని ఏదైనా కారణం చేత పత్తిని అమ్మనట్లయితే స్లాట్ ను రద్దు చేసుకోవచ్చని, రైతుకంటే మూడు స్లాట్లు బుక్ అయి ఉంటాయని, ఈ విషయంపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు





.8 నుండి 12% తేమ ఉంటే వెంటనే పత్తి కొనుగోలు కేంద్రానికి వెళ్లే విధంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ,తేమను పరిశీలించుకునేందుకు ప్రతి క్లస్టర్ కు ఒక మిషన్ ఇవ్వడం జరిగిందని, రైతులు వారికి సంబంధించిన క్లస్టర్ లో పత్తి తేమ శాతాన్ని పరిశీలించిన తర్వాత ఎంత తేమ ఉందో తెలుసుకొని కొనుగోలు కేంద్రానికి వెళ్లాలని ఆమె సూచించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు, జిల్లా యంత్రాంగానికి, మిల్లర్లకు ఇబ్బందులు కలగకుండా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని, అయితే ఒకేసారి ధాన్యం రాకుండా విడతలవారీగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరం అయితే టోకెన్లు జారీ చేయడం లేదా ముందే ధాన్యం వచ్చే వివరాలను షెడ్యూల్ రూపొందించి తమకు ఇవ్వాలని, దాని ప్రకారం తాము సహకారం అందిస్తామని తెలిపారు.ధాన్యం సేకరణ ముగిసే వరకు ధాన్యం సేకరణలో భాగస్వాములు ఉన్న అన్ని శాఖల అధికారులు వారి వారి కార్య స్థానాలలో అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. అలాగే అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లలో విధులకు ఆదేశించిన సిబ్బంది అందరూ ఉండాలని కోరారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఆరు లక్షల 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, ఇప్పటివరకు లక్ష అరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, మిర్యాలగూడ ప్రాంతంలో మిల్లులకు సన్నధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పటి సాకుతో మిల్లర్లు రైతులకు నష్టం కలగకుండా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు సృష్టించవద్దని కోరారు.

రైస్ మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, భద్రాద్రి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో ప్రతిరోజు 4000 నుండి 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు అవకాశం ఉందని, నవంబర్ 10నుండి 15 మధ్య ఎక్కువగా ధాన్యం వచ్చే అవకాశం ఉందని రైతులు నాణ్యత ప్రమాణాలతోనే ధాన్యాన్ని తెస్తే బాగుంటుందని సూచించారు. దేవరకొండ ఏఎస్పీ మౌనిక, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి ,ఆర్డీవోలు రమణారెడ్డి ,శ్రీదేవి, డీఎస్పీ శివరాం రెడ్డి ,రాజశేఖర్ శర్మ, డి సి ఓ పత్యా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం



**నల్లబెల్లి, అక్టోబర్ 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మదర్ తెరిసా మండలి సమాఖ్య కార్యాలయంలో నర్సంపేట డివిజన్ ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సేల్స్ మేనేజర్ కళ్యాణ్ కుమార్, సుధాకర్, మన ప్రియతమ బ్రాంచ్ మేనేజర్ గోపి కిషోర్ ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో ఎల్ఐసి వ్యాపార అభివృద్ధి, ఏజెంట్ల శ్రేయస్సు, కస్టమర్ సేవా ప్రమాణాలపై విస్తృత చర్చలు జరిగాయి. సేల్స్ మేనేజర్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ, ఎల్ఐసి ఏజెంట్లు ప్రజల్లో విశ్వాసం, భరోసా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని అన్నారు. సుధాకర్ ప్రస్తుత మార్కెట్ ధోరణులు, కొత్త పాలసీల వివరాలను ఏజెంట్లకు వివరిస్తూ, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బ్రాంచ్ మేనేజర్ గోపి కిషోర్ మాట్లాడుతూ,ఏజెంట్లు సంస్థకు మూలస్తంభాలు. ప్రతి ఏజెంట్ కస్టమర్ సేవలో నిబద్ధతతో ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కు చెందిన పలువురు ఏజెంట్లు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశం ముగింపు సందర్భంగా విశిష్ట అతిథులను సన్మానించగా, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## తాడిచెర్లలో కాంగ్రెస్ నూతన యూత్ గ్రామ కమిటీ ఎన్నిక



**మల్హర్ అక్టోబర్ 28(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఐటీ, వాణిజ్యం అండ్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలమేరకు మరియు డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, సూచన మేరకు మలహార్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ తాడిచెర్ల నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. తాడిచెర్ల యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుఇందారపు రాకేష్ ,ఉపాధ్యక్షులు రావుల రాకేష్,ప్రధాన కార్యదర్శిబొంతల అశోక్, కార్యదర్శి తాండ్ర వంశీ,కోశాధికారి బొబ్బిలి రాము, అధికార ప్రతినిధి ఇందారపు రంజిత్,ప్రచార కమిటీ కన్వీనర్ గుగ్గిళ్ళ రాజ్ కుమార్, లనుఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు గ్రామ శాఖ అధ్యక్షులు కేసరపు చంద్రయ్య , పాక్స్ వైస్ చైర్మన్ మల్క ప్రకాష్ రావు, డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,అశోక్ రావు, జిల్లా జనరల్ సెక్రటరీ మండల రాహుల్, మరియు శివ,మాజీ ఉప సర్పంచ్ ఇందారపుచంద్రయ్య, ఇందారపు, ప్రభాకర్, పుప్పాలరాజు,బొబ్బిలిరాజు,ఉదయ్ ,రావుల ఆంజనేయులు,ఆకుల శ్రీనివాస్, తిర్రి సమ్మయ్య, కుంటా సది, పైడాకుల సమ్మయ్య,పల్లెర్ల మధు, మేనం శ్రీనివాస్,దుర్గ ప్రసాద్, ఇందారపు మొగిలి, ఇందారపు సారయ్య,బూడిది సారయ్య మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓకు ఘన సన్మానం



**మహాముత్తారం, అక్టోబర్ 28(నినాదం):** మహాముత్తారం ఎంపీడీఓగా నూతనంగా నియమితులైన నిశాంత్‌ను అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల, ప్రైమరీ హెల్త్ సెంటర్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆయన సందర్శించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎంపీడీఓను శాలువాతో సన్మానించారు. అలాగే ఎంపీడీఓను ఐకేపీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీఓ కుమారస్వామి, గ్రామకార్యదర్శి శ్రీకాంత్, ఇంచార్జి ఏపీఎం వనిత, సీసీలు శ్రీనివాసరెడ్డి, రాంబాబు, ఎమ్మెస్ సిబ్బంది సలేందర్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి రోగులను గుర్తించి చికిత్స అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.చల్లా మధుసూదన్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సంక్రమిత వ్యాధి అయిన క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చల్లా మధూసుధన్ సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జిల్లాలోని అన్ని సబ్ సెంటర్ పరిధిలోని ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లకు జాతి ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. ఈ రివ్యూ లో ముఖ్యంగా నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ ( అసంక్రమిక వ్యాధుల) స్క్రీనింగ్, ఫాలో అప్ తక్కువ చేసిన వారికి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. సంక్రమిక వ్యాధి అయిన క్షయ ఆయా పరిధిలో టార్గెట్ ప్రకారం క్వాలిటీ శాంపుల్ కలెక్ట్ చేసి సకాలంలో రోగులను గుర్తించి చికిత్స చేయాలని ఆదేశించారు. అలాగే మాతా శిశుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గర్భిణీ స్త్రీని 12 వారాల లోపు గుర్తించి నమోదు చేసి షెడ్యూల్ ప్రకారం పరీక్షలు చేయించాలని ఆదేశించారు. జిల్లాలోని పలిమెల, మహాముత్తార%శీ% మండలంలోని ట్రైబల్ పాపులేషన్ ఎక్కువ ఉన్నందున ఈ మండలాలలో ఆది కర్మయోగి అనే కార్యక్రమానికి అందరూ ఎంఎల్‌హెచ్ పి డాక్టర్లు సహకరించి వైద్య ఆరోగ్యశాఖ తరఫున రోగులకు చికిత్స చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎం డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఉమాదేవి డాక్టర్ ప్రమోద్ కుమార్ డాక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):** వనపర్తి జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జిల్లా స్థాయి బాలల పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బందితో పాటు పోలీస్ అధికారులు, విద్యా, వైద్యం, సంక్షేమ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతినెల ప్రతి మండలం, గ్రామంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాలు పకడ్బందీగా నిర్వహించాలని, అందులో పూజారులను, కుల పెద్దలను, ప్రజలను పిలిపించి బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను వివరంగా చెప్పాలని చెప్పారు. ఒకవేళ బాల్య వివాహాలు చేస్తే కేసు పెట్టి తీసుకునే తదుపరి చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పోలీస్, ఉపాధ్యాయులు, రెవెన్యూ తదితర సిబ్బంది బాల్య వివాహాలు అరికట్టడానికి కలిసికట్టుగా పనిచేస్తే ఫలితాలు ఉంటాయని తెలిపారు.ముఖ్యంగా బడి మానేసిన అమ్మాయిలను గుర్తించాలని, వారితో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు తప్పకుండా మాట్లాడి తిరిగి విద్యాలయాల్లో




చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ బాల్య వివాహానికి సహకరించే ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, వారిని బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు.మధ్యలో చదువు మానేసిన ప్రతి అమ్మాయిని గుర్తించి వారిని కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 36 బాల్య వివాహాలు జరుగకుండా ఆపి బాధ్యులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, డీఆర్డీఓ పిడి ఉమా దేవి, డిసిపిఒ రాంబాబు, జిల్లా అధికారులు, సిఐ లు, సిడిపిఒ లు, సూపర్వైజర్లు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, మహిళా సంఘాల అధ్యక్షులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ

**కోదాడ, అక్టోబర్ 28(నినాదం):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 22 వ రోజు శుక్రవారం 650 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా నల్లగొండ వాస్తవ్యులు చకిలం సత్యం సాయి రామారావు సీతా దంపతులు వ్యవహరించారు. అత్యంత నిష్టతో అయ్యప్ప మాలదారులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురు స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య ,కొండపల్లి కిషన్ రావు,కొండపల్లి వేణుగోపాల్ రావు, గాదం శ్రీను,తోకల మహేష్, ఐ, వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు పాల్గొన్నారు.



## ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**నూతనకల్ అక్టోబర్ 28(నినాదం):** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేపట్టాలని మంగళవారం మండల కేంద్రంలో ఆర్డీవో వేణు మాధవరావు కొనుగోలు కేంద్రానికి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాను దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని..తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటది వెంట తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైతే అదనంగా కాంటాలు సమకూర్చి తూకం వేసేలా చూడాలని ఆదేశించారు.తదనంతరం ఇందిరమ్మ నమూనా ఇల్లుని పరిశీలించారు.ఈనాటి కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు,ఏపీఎం వెంకట్ రెడ్డి,ఆర్ఐ అసద్ అలీ మహమ్మద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం రాశులు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 28 (నినాదం) :** వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ధాన్యం కుప్పల వైపు వర్షపు నీరు రాకుండా కాలువలు తీసి నీటిని మళ్లించాలని అన్నారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు.మంగళ వారం ఆమె కట్టంగూరు మండలం, ఐటిపాముల, కట్టంగూరు, రెడ్డి కాలనీలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతం సరిగా ఉంటే తాలు, తరుగు వంటివి లేకుండా ఉంటే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఎక్కడైనా హమాలీల కొరత ఉంటే ఎక్కువ మందిని ఏర్పాటు చేసి వెంటనే ధాన్యం మిల్లులకు వెళ్లేలా చూడాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. మొంతా తుఫాన్ దృష్ట్యా రైతులు వర్షాలు తగ్గేవరకు



కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా మిల్లర్లు, లేదా లారీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరార రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నయ్క్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, తదితరులు ఉన్నారు.

## కుక్కల దాడిలో మేకపిల్లలు మృతి

**కోదాడ, అక్టోబర్ 28(నినాదం):** కుక్కలు విచక్షణ రహితంగా దాడి చేయడంతో 6 మేక పిల్లలు మృతి చెందాయి. కోదాడ రూరల్ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన పిట్టల పుల్లయ్య మేకలను పెంచుతూ పెంచుతూ జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం రాత్రి సమయంలో కుక్కలు విచక్షణ రహితంగా దాడి చేయడంతో ఆరు మేకపిల్లలు మృతి చెందాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తక్షణమే కుక్కలను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని,మృతి చెందిన మేక పిల్లలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



## పల్లెల్లో పిల్లలు ఎక్కువ పంతులు తక్కువ



**మిర్యాలగూడ అక్టోబర్ 28(నినాదం):** పల్లెల్లో పిల్లలు ఎక్కువ పంతుళ్లు తక్కువ.పట్నాలల్లో పిల్లలు తక్కువ పంతుళ్లు ఎక్కువ అక్రమ డిప్యుటీషన్లు రద్దు చేసి, అవసరమైన చోట అవసరమైన వారిని సర్దాలని తెలంగాణ మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు. సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ పత్రికలకు ఇచ్చిన ప్రకటనలోనిజాయితీగా పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అక్రమ ఆరోపణలు చేసి తప్పుడు కేసులు పెట్టి వేదించకండన్నారు.మండల విద్యాధి కారులు వెంటనే స్పందించాలి.వ్యవస్థను నడిపే వాళ్ళు బాధ్యత రాహిత్యంగా ఉంటే ఎలాఉంటదో మన నల్లగొండ జిల్లా విద్యా శాఖను చూడవచ్చున్నారు.అర్హత లేని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి అక్రమాలకు అన్యాయాలకు పాల్పడటం వలన జిల్లా బడు లల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటి కైనా అధికారులు మేలుకుని వెంటనే ఎక్కువ తక్కువలు సరి చేయాల్సిందిగా హెచ్చరిస్తున్నానన్నారు.

## డయాలసిస్ విభాగాన్ని మార్చేందుకు చర్యలు చేపట్టాలి





### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న దయాలసిస్ విభాగాన్ని ఎం సీ హెచ్ వెనక నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలోకి తరలించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రం శివారులో (నర్సింగాయపల్లి) ఉన్న మెటర్నటీ చైల్డ్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీటి నిల్వను పరిశీలించిన కలెక్టర్ నిల్వ లేకుండా చేసేందుకు డ్రైనేజ్ కాలువలను నిర్మించి నీరు బయటకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనం వెనుక వైపున ఇంకుడు గుంతలను తవ్వించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం సి హెచ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెజర్ ఆక్సిజన్ ప్లాంట్ విభాగాన్ని పరిశీలించి వేగంగా వాడుకలోకి తీసుకురావాలని సూచించారు. ఎం.సీ.హెచ్ తోపాటు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో త్వరితగతిన ఆక్సిజన్ వెంటిలేటర్ సదుపాయాన్ని వాడుకలోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీజీఎంఎస్ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న దయాలసిస్ విభాగం మొదటి అంతస్తులో ఉన్నందున రోగులు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి నవంబర్ 1 నాటికి జీజీహెచ్ లో ఉన్న దయాలసిస్ విభాగాన్ని నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలోకి తరలించేందుకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. టీ హబ్ లో రిపేరుకు గురైన బయో కెమిస్ట్రీ యంత్రాన్ని వేగంగా మరమ్మతులు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ కు ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, సూపర్డెంట్ రంగారావు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు సాయినాథ్ రెడ్డి, పరిమళ,టి జి ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండ డివిజన్ అబ్జర్వర్‌గా సలీం

**మిర్యాలగూడ అక్టోబర్ 28 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ కేంద్రాలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఏఐసీసీ మైనార్టీ విభాగం చైర్మన్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ అబ్జర్వర్లను నియమించారు. నల్గొండ జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సలీం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో బోరబండ డివిజన్ వార్డు నెంబర్ 103 అబ్జర్వర్ నియమించారు. ఈ సందర్భంగా సలీం విలేకరులతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృత ప్రచారం ఈనెల 29 నుంచి చేపట్టనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను బోరుబండ డివిజన్ పరిధిలోని 103 వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ విజయం కోసం నాయకులు కార్యకర్తలు, అభిమానులు తమ వంతు సహకరించి కృషి చేయాలని కోరారు.



## ఎస్సై పనితీరును అభినందించి రివార్డు అందజేసిన ఎస్పీ నరసింహ

**కోదాడ, అక్టోబర్ 28(నినాదం):** విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ కు జిల్లా ఎస్పీ నరసింహ రివార్డ్ అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎస్పీ చేతుల మీదుగా ఎస్ఐ ఈ రివార్డును అందుకున్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పని విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ గత నెలలో కేసుల దర్యాప్తు ఇన్వెస్టిగేషన్లో పూర్తిస్థాయిలో పనిచేసినందుకు ఎస్సైకి రివార్డు దక్కింది. రివార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని మండల ప్రజలకు మరింత సేవను అందించేందుకు దోహదపడతాయని ఎస్ఐ తెలిపారు.



## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎం.పి.డి.ఓలు



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 28(నినాదం):** గ్రూప్ -1 నియామకాల లో భాగంగా పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన 3 ఎంపిడిఓలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్ కు చెందిన కంకణాకల శ్రీజా రెడ్డి,609 ర్యాంకు సాధించిన జగిత్యాలకు చెందిన వేముల సుమలత,446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక లను పెద్దపల్లి జిల్లా కేడర్ కు కేటాయించారు.కంకణాల శ్రీజరెడ్డి ని మంథని ఎం.పీ.డీ.వో గా, వేముల సుమ లతను అంతర్గాం ఎం.పీ.డీ.వో గా,సాదినేని ప్రియాంక ను కమాన్ పూర్ ఎం.పి.డి.ఓ గా కలెక్టర్ కేటాయించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.సీ.ఈ.వో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



**సుల్తానాబాద్, అక్టోబర్ 28(నినాదం):**
వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశా రు. మంగళవారం గవర్నర్ అధికారిక పర్యటనలో భాగంగా వాసవి క్లబ్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ల ను సుల్తానాబాద్ లో సందర్శించారు. వారికి స్వా గతం పలికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భం గా క్లబ్ ఆదాయ, వ్యయంలను పరిశీలించి, స్క్రా ప్ బుక్ , ఫోటో ఆల్బమ్ చూశారు . అనంతరం గవర్నర్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానా బాద్ వారు శాస్త్రీనగర్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు బుక్కులు ,పెన్నులు, పెన్సిల్, రబ్బర్లు పంపిణీ చే శారు. అలాగే అంగన్వాడీ లోని చిన్న పిల్లకు పల కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్,ఏ.లింగమూర్తి,యాం సాని రమాదేవి,బి.వాణి,కె.సత్య నారాయణ పి ఎ స్ టి లు పి.సౌమ్య పి.అలేఖ్య,న్. సంధ్య ,ఏ. హరీ ష్, వంశీ, కె రమేష్ ,పి రమేష్,పి. వాణి, వాణి పా ల్గొన్నారు.




## మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

**ధర్మారం అక్టోబర్ 28 (నినాదం):**
మండలంలోని బంజరపల్లి గ్రామానికి చెందిన సొన్నాఈల వెంకటరాజం ( 67) తాగుడుకు బానిసై ఆత్మ చేసేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత కొన్ని రోజుల నుండి తాగుడుకు బానిసై మంచానికే పరిమితమై జీవితంపై విరక్తి చెంది తంసప్ లో పురుగుల మందు కలుపుకొని తాగిఆత్మహత్య చేసుకోగా, అతనిని కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి చేర్చి వైద్య సహాయం అందించగా సోమవారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందాడని, మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపాడు.


## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి



**సుల్తానాబాద్, అక్టోబర్ 28 (నినాదం):**
ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెం టనే ప్రారంభించాలని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్య క్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని బిజెపి కార్యాల యంలో పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అ ధ్యక్షతన బిజెపిసమావేశం నిర్వహించారు. ఈ స మావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యా దవ్, మాటూరి వెంకట స్వామి , కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్, గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు బూసరపు సంపత్,ఎల్లంకి రాజన్న,చిట్టవేణి సద య్య, శేఖర్ మాస్టర్, వలస సాయి కిరణ్, మెంద శంకరయ్య,బత్తులచందు, రాఘవరెడ్డి,హరీష్, మ హేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెఎల్‌పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 28.(నినాదం):**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారిని గెలిపించాలని కోరారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అలవికానీ బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కి 2 సంవత్సరాలు గడుస్తున్నా, హామీల అమలులో వైఫల్యం చెందారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి, అరాచకాలు, కుంభకోణాలు పెరిగిపోయాయనీ, మంత్రులకు ముఖ్యమంత్రి గారికి కమీషన్లు, అవినీతి మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమం పట్ల లేదని ఎద్దేవా చేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతూ, మోదీ గారి నాయకత్వంలో ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఏర్పడిందని అన్నారు . బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారిని గెలిపిస్తే బీజేపీ తరపున మరో ప్రజా గొంతుకగా మాకు బలం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పంట పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

### 2 రోజుల పాటు జిల్లాలో పంట కోతలు చేయవద్దు

### ధాన్యం,పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 28 (నినాదం):**
నాణ్యమైన పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఏ ప్రాంతంలో ఎప్పుడు వరి కోతల జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వరి కోతలు చేయవద్దని రైతులకు సూచించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ట్యాగ్ చేసుకోవాలని అన్నారు.100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు,టార్పాలిన్ కవర్లు,తేమ యంత్రాలు,ప్యాడీ క్లీనర్లు,ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టాలని, హమాలీల కొరతా రాకుండా చూసుకోవాలని అన్నారు.రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు జనరేట్ చేయాలని అన్నారు.ధాన్యం తేమ శాతం రాగానే 24 గంటలలో మిల్లులకు తరలించాలని,48 గంటలో రైతులకు డబ్బులు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు.నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించాలని, జిల్లాలో ఎక్కడ రైస్ మిల్లు వద్ద కటింగ్స్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపెల్లి జిల్లాకు చెందిన ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే రైస్ మిల్లుల వద్ద ఇతర జిల్లాల ధాన్యం కేటాయింపు జరగాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 సిసిఐ కేంద్రాలను ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు.పత్తి రైతులు తేమ శాతం రాగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసి మద్దతు ధరకు పత్తి పంట విక్రయించాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో ఓదెల, శ్రీరాంపూర్ మండలాలో 596 ఎకరాల పరిధిలో మొక్కజోన్న పంట సాగు అవుతుందని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, 14 శాతం తేమ రాగానే మొక్కజోన్న పంట మద్దతు ధర కొనుగోలు చేయాలని అన్నారు.నవంబర్ 7 లోపు కౌలు రైతులు,భూ సేకరణ చేసిన రైతులు పంట విక్రయం కోసం అవసరమైన సర్టిఫికెట్ లను వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 7 తర్వాత ఎటువంటి సర్టిఫికెట్ జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్ 28:**
నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీ వార్డు నెంబర్ 1 లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, గృహ నిర్మాణ శాఖ పి. డి. వేణుగోపాల్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కొరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు కేటాయించి గూడు కల్పిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి ప్రారంభించడానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ఉచితంగా ఇసుకను అందిస్తుందని, నిర్దేశిత విస్తీర్ణంలో నిర్మించుకున్న ఇండ్లకు బిల్లులు విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతిరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై క్షేత్రస్థాయిలో సందర్శించి లబ్ధిదారులకు అవసరమైన సూచనలు అందించాలని, నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం ఆర్థికంగా వెనుకబడిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మండల సమాఖ్య ద్వారా రుణ మంజూరు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మధుకర్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఐ కె పి సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యతను పెంచుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవాలి






### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28(నినాదం):**
నైపుణ్యతను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సుప్రభాతం పాఠశాలలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం క్రింద నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ -ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా నైపుణ్యత శిక్షణ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈజీఎంఎం, సాహితీ సంస్థ వారు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణలో కంప్యూటర్, ఆంగ్ల భాషపై అవగాహన, ఇతర నైపుణ్యతలపై ఇచ్చే శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని, జీవితంలో స్థిరపడాలన్నారు. దేశంలో ప్రైవేటు రంగంలో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. అంతరం అభ్యర్థులకు నైపుణ్యతా శిక్షణ కిట్లను అందజేశారు. సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ పూర్తిస్థాయి స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను కాగజ్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేయడానికి సహకరించిన రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఏర్పాటైన స్కిల్ ట్రైనింగ్ సెంటర్ వల్ల గ్రామీణ, పట్టణ నిరుద్యోగులు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు నైపుణ్య శిక్షణ పొందుతారని, వారికి ఉద్యోగ ప్లేస్మెంట్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరాం, తహసిల్దార్ మధుకర్, ఈజీఎంఎం ఈడి ఎంఎ కృష్ణన్, పాఠశాల చైర్మన్ గణపురం మురళీధర్, రిటైర్డ్ హెచ్ఎం తోట వినోద్, సాహితీ సంస్థ ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28(నినాదం):**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, డి సి ఎం ఎస్ చైర్మన్ కుమురం మాంతయ్య, కాగజ్ నగర్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సుద్దాల దేవయ్య, కుడ్మేత విశ్వనాథ్ లతో జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, ప్రాథమిక సహకార, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో రైతుల కొరకు త్రాగునీరు, నీడ కనీస మౌలిక వసతులు, టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తు ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. పత్తి కొనుగోలులో ఈసారి కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నందున ప్రతి రైతుకు అవగాహన కల్పించాలన్నారు. రైతుల వివరాలను యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణం లో కొనుగోలు ప్రక్రియ జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం యూరియా కొరత ఉన్నప్పటికీ వ్యవసాయ అధికారులు సమన్వయంతో వ్యవహరించి రైతులకు యూరియా సకాలంలో అందించడం అభినందనీయమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో వరి ధాన్యం, పత్తి కొనుగోలులో క్రియాశీలకంగా వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పనిచేయాలని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల, దహేగాంలో వరి కొనుగోలు కేంద్రాలు అదనంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28(నినాదం):**
ప్రభుత్వం విద్య రంగాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న పెయింటింగ్, తరగతి గదుల మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. శుద్ధమైన తాగునీటిని అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం విద్యార్థులను సబ్జెక్టులలో పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులను వదిలితే చర్యలు తప్పవు

### -మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్



**మంథని టౌన్ అక్టోబర్ 28 (నినాదం) :**
మంథని పట్టణంలో పశువులు రోడ్లపై తిరిగితే ఆయా యజమానులపై కఠిన చర్యలు తప్పవని మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్..మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ నెల నుంచి మంథని పట్టణంలో రోడ్లపై పశువులు తిరగకుండా యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువుల యజమానులు పట్టణ వీధుల్లో ఇష్టానుసారంగా పశువులను విచ్చలవిడిగా రోడ్లపై వదిలి వేయడం వలన పారిశుధ్య నిర్వహణకు అలాగే ప్రజలకు, వాహన దారులకు తీవ్రఅవరోధాలు ఎదురవు తున్నందున పశువుల యజమానులు తమకు సంబంధించిన పశువులను రోడ్లపైకి సంచరించకుండా చూడాలని ఆయన తెలిపారు. పట్టణ శుభ్రత ,రహదారి భద్రత, ప్రజల సౌకర్యం కోసం పశువులను నిర్లక్ష్యంగా వదలకుండా ప్రతి యజమాని బాధ్యత వహించాలన్నారు. పశువులను రోడ్లపై వదలడం వలన జరిగే ప్రమాదాలు, అసౌకర్యాలను నివారించ డానికి చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. నిర్బంధం లేకుండా పశువులు రోడ్లపై తిరిగితే వాటిని గోశాలలకు తరలిస్తామని అలాగే పశువులను రోడ్లపైకి వదిలితే యజమానికి రూ:10,000 జరిమానా విధించబడుతుందని ఆయన తెలిపారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపీడీవోలు



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):**
గ్రూప్ 1 పరీక్షలో అర్హత సాధించి, ఇటీవలి జిల్లాలోని నాలుగు మండలాలకు కేటాయించబడిన నలుగురు ఎంపీడీవోలు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను సోమవారం రాత్రి, వారి కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో విధులు, బాధ్యతలు గురించి వివరించారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పథకాలన్నీ అర్హులైన పేదలందరికీ అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కష్టపడి పని చేస్తూ, విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని, ఉద్యోగ జీవితంలో భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి సోయా పంట కొనుగోలు ప్రారంభం



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 28. (నినాదం):**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో బుధవారం నుండి సోయా కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం తెలిపారు. రైతుల పండించిన సోయా పంటను తొందరగా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు తీసుకువెళ్లారని తెలిపారు. వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సోయాబీన్ పంటకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.5,328 చొప్పున మద్దతు ధరను ప్రకటించిందని అన్నారు.

## చీమల పేటలో పురాతన కాలంనాటి నాణేలు లభ్యం

### ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ సుబ్బారెడ్డి

### ఇంటి స్థలం చదును చేస్తుండగా 111.50 గ్రాముల 10 నాణాలు లభ్యం



**సుల్తానాబాద్, అక్టోబర్ 28 (నినాదం):**
చీమల పేట గ్రామంలో పురాతన కాలంనాటి నా ణేలు లభ్యం అయినట్టు పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి తెలిపారు. మంగ ళవారం పెద్దపల్లి జిల్లా జూలపల్లి పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఏసీపీ గజ్జి కృష్ణ మా ట్లాడుతూ, జూలపల్లి మండలం చీమల పేట గ్రా మానికి చెందిన తొంటి రాజు తన ఇంటి స్థలాన్ని బ్లేడు ట్రాక్టర్తో చదునుచేస్తుండగా పురాతన కాలంనాటి111.50 గ్రాముల 10 వెండి నాణాలు లభించాయని అన్నారు. పురాతన కాలం నాటి నాణలు అమ్మిన, కొన్న చట్ట ప్రకారం నేరమని, ఎవరికైనా దొరికిన వెంటనే సంబంధిత అధికా రులకు లేదా పోలీసులకు సమాచారం అందిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణతో పాటు సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి కవితలు
# బిజినెస్ పార్ట్‌నర్లు
### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28 (నినాదం):** సీఎం రేవంత్ రెడ్డి, కల్వకుంట్ల కవిత ఇద్దరూ ఒకటేనని, వారిద్దరు బిజినెస్ పార్టనర్లు అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. నగరంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుకుంటే కల్వకుంట్ల కుటుంబం సహించదని అన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలను అణగదొక్కిందని అన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ విడుదలను కేసీఆర్ నిలిపేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా బకాయిలు విడుదల చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినప్పటికీ ఎందుకు ఆమోదించడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొన్నారు.





## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం
### పట్టించుకోని అధికారులు

**కోదాడ, అక్టోబర్ 28 (నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని 1వ వార్డులో విద్యుత్ స్తంభం ప్రమాదభరితంగా ఒరిగినప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదనీ ఆ వార్డు లోని రెడ్డపంగు సాయికుమార్ ఆరోపించారు. విద్యుత్ స్తంభం ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం భయంగా గడుపుతున్నామన్నారు. స్తంభాన్ని తొలగించాలని పలుమార్లు సంబంధిత అధికారికి తెలియజేసినా వారు పట్టించుకోవడం లేదన్నారు. ఇదే స్తంభానికి ఆనుకొని ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు కొమ్మలు ఆనుకొని గాలి దుమ్ము సమయంలో నిప్పురవ్వలు పడుతున్నాయన్నారు. చెట్ల కొమ్మలు తొలగించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇలా ఉంటే ప్రమాదాలు సంభవించవా అంటూ ఆయన ప్రశ్నించారు. తక్షణమే ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని తొలగించాలని ఆయన కోరారు.

# పాడి పరిశ్రమ పెంపొందించేలా ప్రత్యేక చర్యలు







### ప్రతి పశువుకు టీకాలు వేసేలా పకడ్బందీ ఏర్పాట్లు
### వ్యవసాయ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం
### రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమను పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలోని గుడ్ లైఫ్ పాఠశాల మైదానంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువులకు గాలికుంటి వ్యాధి టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభించడంతో పాటు గణపురం రిజర్వాయర్ లో 14 లక్షల 50 వేల సైజు గలిగిన 21 లక్షల 21 వేల రూపాయలు విలువైన చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, మత్స్య సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ లతో కలిసి ఆయన చెరువులో చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంపు, పశువుల సంతానోత్పత్తికి గాలికుంటు వ్యాధి విఘాతం కలుగకుండా వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 26 లక్షల పశువులకు 26 లక్షల 55 వేల టీకాలు వేయడం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 25 వేల టీకాలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ నెల 15 నుండి ప్రారంభమైన గాలి కుంటు వ్యాధి వచ్చేనెల వరకు జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పాడి పరిశ్రమ, వ్యవసాయం పట్ల నిర్లక్ష్యం కారణంగా నష్టాలు జరిగాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు, పశుపోషకుల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. రైతు ధైర్యం, కృషి రాష్ట్ర ఆర్థిక సుస్థిరతకు పునాది అని మంత్రి పేర్కొన్నారు. రైతు బాగుపడాలని, బడుగు బలహీనులు సుభిక్షంగా జీవించాలని ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు ప్రకటించారు. స్టేడియం నిర్మాణం, పాడి పరిశ్రమలు, క్రీడల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. తన పరిధిలో ఉన్న ఐదు శాఖల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని తెలిపారు. మొబైల్ వాహనాలు ద్వారా చేపల విక్రయానికి 80 వాహనాలు మంజూరు చేసామని తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. నేటి ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. భూపాలపల్లి అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల ఆశీర్వాదాలతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పశువులకు పశువులకు టీకాలు వేయించటం ద్వారా పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి, వ్యాధుల ప్రభావం తగ్గుతుందన్నారు. గాలికుంటు వంటి వ్యాధులు పశువుల పాలు, ఉత్పత్తితో పాటు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. ప్రతీ ఒక్క రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ కుమార్ స్వామి, చిట్యాల భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి కిష్టన్న సింగిల్ విండో చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఒక న్యాయం అగ్రకులాలకు ఒక న్యాయమా?

### సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడిని ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదు
### రియాజ్ పై స్పందించిన మానవ హక్కుల సంఘం గవాయిపై ఎందుకు స్పందించడం లేదు
### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం):** దళితులపై జరుగుతున్న అన్యాయాలపై మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి ఘటనపై ఇప్పటివరకు కేసు నమోదు కాకపోవడం, అరెస్టులు జరగకపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణంలోని ప్రైవేటు హోటల్లో విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ "దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ పై దాడి జరగడం హేయమైన చర్యగా భావిస్తున్నాం ఈ విధమైన దాడి జరగడం దేశవ్యాప్తంగా చూసింది . కానీ ఇప్పటివరకు దాడి చేసిన వారిపై చర్యలు ఎందుకు లేవు? పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదు? డీజీపీ, మానవ హక్కుల కమిషన్ ఎందుకు స్పందించలేదు అని ప్రశ్నించారు.

"ఇదే ఘటన ఎవరో ఇతర వర్గానికి చెందినవారిపై జరిగి ఉంటే ఇప్పటికి పోలీసులు, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేవి. కానీ దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయి అయినందుకానీ ప్రశ్నించారు దాడి జరిగి కూడా నిశ్శబ్దంగా ఉండటం రాజ్యాంగ ఉల్లంఘన. ఈ దేశంలో చట్టం అందరికీ సమానంగా వర్తించాలి."

మందకృష్ణ మాదిగ సుప్రీం కోర్టు ఈ అంశంపై స్వయంగా (సుమోటోగా) కేసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో నిజామాబాద్‌లో జరిగిన రియాజ్ హత్య ఘటనలో మానవ హక్కుల కమిషన్ స్పందించిందని, కానీ ఈ ఘటనపై మాత్రం నిశ్శబ్దంగా ఉందని విమర్శించారు. రియాజ్ చనిపోయినప్పుడు కమిషన్ స్పందించింది, మరి చీఫ్ జస్టిస్‌పై దాడి జరిగినప్పుడు ఎందుకు స్పందించడం లేదు ఇది ఎలాంటి న్యాయం?" అని ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ ఈ నేపథ్యంలో నవంబర్ 1న హైదరాబాదులో ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి పూర్తి మద్దతుగా అన్ని కులాలు అన్ని సంఘాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశం లో బెజ్జంకి అనిల్, బోయిని కొమురయ్య, ఎంఆర్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంగేజ్‌మెంట్‌పై రష్మిక ఆసక్తికర సమాధానం




### మీకేమి అనిపిస్తుందో అదే నిజం..
### ఎప్పుడు చెప్పలో అప్పడే చెబుతానంటూ రిప్లై

విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు.

రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.

## రామాయణ పారితోషికం
# క్యాన్సర్ బాలలకు విరాళం
### పెద్ద మనసు చాటుకున్న వివేక్ ఒబెరాయ్



బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ తన గొప్పమనసుతో మరోసారి వార్తల్లో నిలిచారు. అగ్ర దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో కథానాయకుడిగా నటిస్తుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటించబోతుంది. రావణుడిగా యష్ నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విభీషణుడి పాత్రలో నటించబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పాత్రకు సంబంధించిన పారితోషికంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు వివేక్. 'రామాయణం' సినిమాకు తాను అందుకునే పూర్తి పారితోషికాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వివేక్ ప్రకటించారు. తన జీవితంలో ఏది చేసినా పూర్తి ప్రేమతోనే చేస్తానని చెప్పిన వివేక్ తన పారితోషికాన్ని క్యాన్సర్‌తో పోరాడుతున్న పిల్లల సహాయార్థం విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రాకు నేను స్పష్టంగా చెప్పాను ఈ సినిమాకు 'నాకు ఒక పైసా కూడా వద్దు'. నేను బలంగా నమ్మే ఒక మంచి కారణం కోసం ముఖ్యంగా క్యాన్సర్ పిల్లల వైద్యం కోసం ఈ మొత్తాన్ని వినియోగించాలనుకుంటున్నాను అని వివేక్ ఒబెరాయ్ వెల్లడించారు.

# అడవి శేష్ డెకాయిట్ ఉగాదికి రిలీజ్

NINADAM CINEMA



అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' . తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# ఉప్పెన లెవల్లో డ్యూడ్ విజయం



మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ కొత్త దర్శకులకు దన్నుగా నిలుస్తారనే విషయం మరోసారి రుజువైంది. అప్పట్లో వైష్ణవ్ తేజ్ , కృతిశెట్టిని హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'ఉప్పెన' సినిమాను నిర్మించింది. ఆ మూవీతో బుచ్చిబాబు సానా దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కొత్త వాళ్లతో తీసిన 'ఉప్పెన' సినిమా ఘన విజయాన్ని సాధించింది. ఏకంగా వంద కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. సింగిల్ లాంగ్వేజ్ లోనే ఆ సినిమా ఆ రికార్డ్ ను సాధించడం విశేషం. ఓ కొత్త హీరో, హీరోయిన్ల సినిమా ఆ స్థాయి వసూళ్ళను గతంలో ఎప్పుడూ చేయలేదు. అయితే దానిని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థే ఇప్పుడు అదే రికార్డ్ ను రిపీట్ చేసింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'డ్యూడ్' మూవీని నిర్మించింది. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమాతో కీర్తీశ్వరన్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. గతంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించి 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు 'డ్యూడ్' సైతం చక్కని విజయాన్ని అందుకుని అతనికి హ్యాట్రిక్ ను అందించింది. ఈ సినిమా ఇంతవరకూ వంద కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సైతం హర్షం వ్యక్తం చేసింది. 'ఉప్పెన' తర్వాత నూతన దర్శకుడితో తాము తీసిన 'డ్యూడ్' సైతం వందకోట్ల గ్రాస్ వసూలు చేయడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ కొత్త దర్శకులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తామని తెలిపింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787